# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 3 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 103

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.పంచమి ఉ.10.13, రేవతి తె.2.38, వర్జ్యం మ.3.26 నుంచి 4.55 వరకు
రాహుకాలం ఉ.9.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.02 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు



అండర్ 19 టీ20 ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా.. 82 పరుగులకే కుప్పకూలింది.

## ప్రపంచ కప్ మహిళా విజేత

# మనమే

### వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన భారత్

- 9 వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత జట్టు
- 11.2 ఓవర్లలోనే 83 పరుగుల టార్గెట్ రీచ్ అయిన బ్యాటర్లు
- బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపిన భారత జట్టు
- సౌతాఫ్రికాను 82 పరుగులకే ఆలౌట్ చేసిన బౌలర్లు
- తెలుగమ్మాయి ఆల్‌రౌండ్ షో

*అండర్-19 ఉమెన్స్ వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలిచింది. వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్ కప్ గెలిచింది భారత్. కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఫైనల్‌లో 9 వికెట్ల తేడాతో భారత జట్టు విజయం సాధించింది.*

6లో

### త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ

*తెలంగాణ ప్లేయర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ ( 3/15, 33 బంతుల్లో44 నాటౌట్ , 8 ఫోర్లు) కనబర్చడంతో ఐసీసీ అండర్-19 మహిళా ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలిచింది. వరుసగా రెండోసారి ఈ టోర్నీని భారత్ కైవసం చేసుకోవడం విశేషం. 2023లో సౌతాఫ్రికా వేదికగా జరిగిన టోర్నీలో గెలిచి, ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ గా తన టైటిల్ ను నిలబెట్టుకుంది.*




## బీసీ యుద్ధభేరి

# సక్సెస్

### తెలంగాణ ఆఖరి ఓసీ సీఎం రేవంతే!

*ఉత్తర తెలంగాణ ఉద్యమ క్షేత్రం వరంగల్ కేంద్రంగా నిర్వహించిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభ సక్సెస్ అయింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారాన్ని సాధించేందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఖడ్గం పట్టుకున్నారని ప్రకటించారు.*

- అగ్రకుల రాజకీయ ఆధిపత్యాన్ని నరికేందుకు ఖడ్గం పట్టుకున్నా
- బీసీ ఓట్లు మాకు వద్దు బీసీ ఓట్లు వద్దని ధైర్యం మీకు ఉందా?
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలి
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- పార్లమెంట్‌లో 50% బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలు
- బీసీలను చైతన్య పరుస్తాం రాజ్యాధికారాన్ని సాధిస్తాం
- బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ చిరంజీవులు



7లో

# మోస్ట్ ఫ్రెండ్లీ బడ్జెట్

### ఆప్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు : మోడీ

- దేశ రాజధానిలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు షురూ
- నేడు ఇందిరమ్మ పాలన ఉంటే జీతంలో సగం పన్నులకేనని ప్రధాని విమర్శలు
- కేజ్రీవాల్ ది అంతా తప్పుడు ప్రచారం
- మురికివాడలను కూల్చేయబోం, పథకాలను నిలిపివేయబోమని హామీ
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ ధీమా

*దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదేనని మధ్యతరగతి ప్రజలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి.. రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం ఎప్పుడూ లభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ప్రచార సభలో తాజా బడ్జెట్‌ను ప్రస్తావిస్తూ ప్రధాని మోడీ ఈ మేరకు ప్రసంగించారు. ఆప్‌ను దిల్లీకి ఆపదగా పేర్కొంటూ.. ఆప్-ద ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని విమర్శించారు. నెహ్రూ కాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంటే.. అందులో పావువంతు పన్నుకే వెళ్లేది.*



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఢిల్లీని చూస్తుంటే 1995

## హైదరాబాద్ గుర్తొస్తోంది

- వాతావరణ కాలుష్యంతో పాటు పొలిటికల్ కాలుష్యం పెరిగింది
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఏపీ సీఎం చంద్రబాబు



6లో


### మేళాకు 20 రోజుల్లోనే 33 కోట్ల మంది భక్తులు



6లో

- వసంత పంచమి వేళ మరింత పెరిగిన రద్దీ!
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలకు పోటెత్తుతున్నభక్తులు
- అమెరికా జనాభాతో సమానంగా యాత్రికులు రాక
- ఫిబ్రవరి 5న ప్రధాని మోడీ రాక కోసం ఏర్పాట్లు

## అంతా ఇంతే!




మీరు కూడా హాజరైతే ప్రత్యేకంగా ఉంటుందేమో సార్

హిందూపురం మున్సిపాలిటీపై

## టిడిపి జెండా?




2లో

- తమ అభ్యర్థులను గెలిపించుకునే యత్నంలో వైసిపి
- ఇటీవల టీడీపీలో చేరిపోయిన 12 మంది వైసిపి కౌన్సిలర్లు
- 18 మందికి పడిపోయిన వైసిపి బలం
- అనూహ్యంగా టీడీపీ బలం 20కి పెరగటం విశేషం : ఎమ్మెల్యే బాలకృష్ణ

## సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయ్

- 15లోపే షెడ్యూల్‌కు చాన్స్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఈ నెల 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన "ఎన్నికలు రాబోతున్నాయి. జాగ్రత్తగా ఉండాలి" అంటూ కార్యకర్తలకు సూచించారు. వైరా మండలంలో కార్యకర్తలతో పొంగులేటి మాట్లాడారు.



7లో

### వచ్చే మూడేళ్లల్లో 200 వందేభారత్ రైళ్లు

- 17,500 జనరల్ కోచ్‌లు ఉత్పత్తికి పచ్చజెండా
- 100 అమృత్భారత్, 50 నమోభారత్ రైళ్లుకు
- ప్రకటించిన కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్



2లో

ఢిల్లీ పీఠం కమల

## పరమయ్యేనా?

- ఇంతకీ కేంద్ర బడ్జెట్ ఎంతవరకు సహకరించేను
- బీహార్ తరహాలో ఢిల్లీకి కేటాయింపులు దక్కిందెంత?
- బడ్జెట్‌కి వచ్చేసరికి మీనమేషాలు లెక్కించారా?
- అయితే 12 లక్షల ఆదాయపు పన్ను మినహాయింపుతో లబ్ది
- పెద్ద ఎత్తున ఆదాయం కలిగిన వారంతా ఢిల్లీలోనే మకాం



7లో



# ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ముగిసిన బిజెపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం
- అధ్యక్షత వహించిన నియోజకవర్గ కోఆర్డినేటర్ మోమిన్ షబానా
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

ఏపీ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి యందే ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి నాయకులు ఉన్నారు. ఆదివారం నాడు ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మోమిన్ షబానా ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు అభిరుచి మధు గారు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులతో పాటు నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి పాటుపడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంతో కలిసి మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు..అంతకుమునువు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అభిరుచి మధు నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# జగన్ ఆయువు పట్టుపై చంద్రబాబు గురి

- దెబ్బతీసేందుకు భారీ స్కెచ్ వేసిన టిడిపి అధినేత
- అనూహ్యంగా తెలుగుదేశం మహానాడు నిర్వహణకు నిర్ణయం
- వైసీపీకి కలిసివచ్చే అంశాలను నిర్వీర్యం చేసే ఉద్దేశం
- వైఎస్ కుటుంబ ప్రాభవానికి చెక్ పెట్టే ప్రయత్నం

కడప : కడప అంటేనే ముందుగా గుర్తొచ్చేది వైఎస్ కుటుంబం. ఆ కుటుంబానికి చెక్కుచెదరని అభిమానం కడప జిల్లాలో సొంతం. అటువంటి జిల్లాలో ఈసారి పట్టు సాధించింది తెలుగుదేశం పార్టీ కూటమి. పది అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఏడు స్థానాల్లో విజయం సాధించింది. టిడిపి ఆవిర్భావం నుంచి గతం ఎన్నడు ఇటువంటి విజయాన్ని ఆ పార్టీ చూడలేదు కడప జిల్లాలో. అందుకే ఈ పట్టును నిలువుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసం ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. వాస్తవానికి ఎన్నికల్లో వైసిపి ఓడిపోయింది. కానీ 40% ఓటు బ్యాంకు ఆ పార్టీ సాధించింది. అంటే ఇప్పటికీ వైసిపి అంటే అభిమానించే శ్రేణులు ఉన్నాయి. అందుకే ఎలాగైనా వైసీపీ ఓటింగ్ శాతం తగ్గించాలని.. జగన్ ఆత్మస్థైర్యం పై దెబ్బ తీయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఆ పార్టీ కీలక నేతలు తమంతట తాము పార్టీని విడిచి పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపిని వాడుకుంటున్నారు ఈ విషయంలో. అదే సమయంలో వైసీపీకి కలిసివచ్చే అంశాలను నిర్వీర్యం చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే కడప జిల్లాలో మహానాడు ఏర్పాటుకు సిద్ధపడ్డారు.తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద కార్యక్రమం మహానాడు. పార్టీ ఆవిర్భావం నుంచి ఏటా మహానాడు వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మూడు రోజుల జరిగే ఈ కార్యక్రమంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన అంశాలపై చర్చిస్తారు. తీర్మానాలు చేసి ఆమోదిస్తారు. ఒక విధంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీకి ఊపిరి పోసేది మహానాడు. 2019 ఎన్నికల్లో టిడిపి దారుణంగా ఓడిపోయింది. కానీ ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు పార్టీ పరిస్థితిని మార్చేసింది. అప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందా అన్న అనుమానం ఉండేది. కానీ దానిని పటా పంచలు చేసింది ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేసిన మహానాడు. అంతటి మహానాడు ను కడప జిల్లాలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావించడం వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు తెలుస్తోంది.శ్రీకడప జిల్లా అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్ కుటుంబం. అయితే ఈ ఎన్నికల్లో మాత్రం ఆ కుటుంబ చరిత్ర మసకబారింది అని చెప్పవచ్చు. రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో తలెత్తిన విభేదాలు, వివేకానంద రెడ్డి హత్య అంశం కుదిపేసింది. ఈ ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ ఓడిపోవడం అనేది ఒక రికార్డ్. అందుకే వైసిపి పుంజుకోకుండా ఉండాలంటే చంద్రబాబు తన బుర్రకు మరింత పదును పెడుతున్నారు. అందులో భాగంగా కడప జిల్లాలో మే 27, 28, 29 తేదీల్లో మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రం యావత్ పసుపు శ్రేణులు కడప జిల్లాకు చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు.

**వైసిపి పని అయిపోయిందన్న సంకేతాలు**




వైసిపి పని అయిపోయిందని చెప్పడమే చంద్రబాబు లక్ష్యంగా తెలుస్తోంది. 2029 ఎన్నికల్లో జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తారని వైసీపీ శ్రేణులు ఆశాభావంతో ఉన్నాయి. అటు వైసిపి నేతల ప్రకటనలు కూడా అలానే ఉన్నాయి. అయితే ఇప్పుడిప్పుడే వైసీపీ కీలక నేతలపై పట్టు బిగిస్తోంది కూటమి. బిజెపి ద్వారా వారిని కట్టడి చేసే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా. ఆయన ఏకంగా రాజకీయాలకు దూరమవుతున్నట్లు ప్రకటించారు. ఇంకా చాలామంది వైసిపి కీలక నేతలు బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు కూటమి కేసులతో ఉక్కు పాదం మోపుతోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సైతం తన ప్రతాపాన్ని చూపుతోంది.

# పార్లమెంట్‌లో ప్రధానిని ప్రశ్నిస్తా!

- లేదంటే రాజీనామా చేస్తా'
- ప్రెస్ ముందు గుక్కపెట్టి ఏడ్చిన ఎంపీ అవధేష్ ప్రసాద్!



న్యూఢిల్లీ : సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అయోధ్య(ఫైజాబాద్) ఎంపీ అవధేష్ ప్రసాద్ మీడియా ముందు కన్నీటిపర్యంతమయ్యారు. ఇటీవల కనిపించకుండా పోయిన అయోధ్యకు చెందిన ఓ యువతి మృతదేహం అత్యంత దారుణ స్థితిలో దొరకిన నేపథ్యంలో ఎంపీ ఆవేదనకు లోనయ్యారు. యువతి కనపడకుండాపోయి రెండు మూడు రోజులు అవుతున్నా ఆమెను కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ఆ యువతి దారుణంగా హత్యాచారానికి గురయినట్లు పేర్కొంటూ విలపించారు. ఈ విషయంపై దిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని, యువతిని కాపాడలేనందున పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. పక్కనే ఉన్న పార్టీ నేతలు ఆయనను సముదాయించారు. మృతురాలి కుటుంబసభ్యులకు న్యాయం చేయడానికి పోరాటం చేయాలని సూచించారు.

**అసలు ఏం జరిగింది?**

అయోధ్య ప్రాంతానికి చెందిన ఓ యువతి(22) గురువారం రాత్రి కనిపించకుండాపోయింది. దీనితో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. వివస్త్రగా ఉన్న యువతి మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులు తమ గ్రామానికి కొంత దూరంలో ఉన్న కాలువలో గుర్తించారు. కాళ్లు, చేతులు తాళ్లతో కట్టివేసి ఉన్నాయని, తమ బిడ్డను అమానుషంగా హత్య చేశారని వారు పేర్కొన్నారు. శరీరంలోని వివిధ భాగాలపై లోతైన గాయాలున్నట్లు గుర్తించామని తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారని అన్నారు. పోలీసులు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోకపోవడం వల్లే తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆ గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.

# హిందూపురంలో మున్సిపాలిటీపై టిడిపి జెండా?



- తమ అభ్యర్థులను గెలిపించుకునే యత్నంలో వైసిపి
- ఇటీవల టీడీపీలో చేరిపోయిన 12 మంది వైసిపి కౌన్సిలర్లు
- 18 మందికి పడిపోయిన వైసిపి బలం
- అనూహ్యంగా టీడీపీ బలం 20కి పెరగటం విశేషం
- రంగంలోకి దిగిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం: హిందూపురం మున్సిపల్ ఎన్నికలు ఉత్కంఠకు గురి చేస్తున్నాయి. ఫిబ్రవరి 3న మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఛైర్మన్ పదవి దక్కించుకునేందుకు పార్టీల ఎత్తుగడలతో రాజకీయ వేడి వాతావరణం నెలకొంది. వైసీపీ, టీడీపీ పార్టీలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పోటాపోటీగా ప్రయత్నిస్తున్నాయి. దాంతో.. ఇరుపక్షాల తరఫున కౌన్సిలర్ల క్యాంప్ రాజకీయాలు మొదలైయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఏకంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రంగంలోకి దిగారు. దాంతో.. ఏపీలో ఈ వ్యవహారం ఉత్కంఠగా మారింది. మొత్తం 38 వార్డులున్న హిందూపూర్ మున్సిపాలిటీని చేజిక్కించుకునేదుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న టీడీపీ.. తన వర్గాన్ని పెంచుకునేందుకు శ్రమిస్తోంది. అటు వైసిపి నాయకులు వారి వర్గం కౌన్సిలర్లు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లలో 30 మంది సభ్యులున్న వైసీపీ.. ఛైర్మన్ సీటు కైవసం చేసుకుంటుంది అనుకున్నారు. కానీ.. ఇటీవల కాలంలో 12 కౌన్సిలర్లు టీడీపీలో చేరిపోయారు. మరో కౌన్సిలర్ కూడా ఇటీవల టీడీపీకి మద్దతు ప్రకటించారు. దీంతో.. టీడీపీ బలం 20కి పెరగగా.. వైసీపీ 18 మంది సభ్యులతో మెజార్టీకి అడుగు దూరంలో నిలిచిపోయింది. దీంతో.. చివరి క్షణం వరకు ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఎవరు, ఏ పార్టీకి జై కొడతారో అనే టెన్షన్ రాజకీయ వర్గాల్లో నెలకొంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్ని హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో, ఈ ఎన్నికలో సత్తా చాటాలని టీడీపీ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. మహిళా మంత్రి సవితకు మున్సిపాలిటీని గెలిపించుకునే బాధ్యతను అప్పగించారు. దాంతో.. తన అధీనంలోకి 21 మంది టీడీపీ కౌన్సిలర్లను ఉంచిన మంత్రి, ఫిబ్రవరి 3న మున్సిపల్ కార్యాలయానికి నేరుగా తరలించే యత్నం చేస్తున్నారు. ఈ పరిణామాలు మరింత ఉత్కంఠ సృష్టిస్తున్నాయి.

మరోవైపు.. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన ఐదుగురు కౌన్సిలర్లను తిరిగి వైసీపీలో చేరేలా వైసీపీ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒకవేళ అదే జరిగితే ఎన్నిక ఫలితాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. దాంతో.. ఉన్న అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దని నిర్ణయించుకున్న వైసీపీ.. బలంగా ప్రయత్నాలు చేస్తోంది. హిందూపురంలో తమ పార్టీ విజయం సాధించేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఫిబ్రవరి 3న మున్సిపల్ చైర్మన్ ఎన్నికలను చేతులెత్తే పద్ధతిలో జరగనుండగా.. ఈ ఎన్నికల ప్రక్రియ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. టీడీపీ తరవున డీఈ రమేష్, వైసీపీ తరవున బలరామిరెడ్డి పోటీపడుతున్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక దృష్ట్యా.. ఇప్పటికే, హిందూపురం చేరుకున్న టీడీపీ నేత నందమూరి బాలకృష్ణ, ఈ ఎన్నికలలో టీడీపీ విజయానికి పూర్తి మద్దతునిచ్చారు. హిందూపురం మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని బాలకృష్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వచ్చే మూడేళ్లల్లో 200 వందేభారత్ రైళ్లు

- 17,500 జనరల్ కోచ్‌లు ఉత్పత్తికి పచ్చజెండా
- 100 అమృత్భారత్, 50 నమోభారత్ రైళ్లుకు
- ప్రకటించిన కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ : రానున్న రెండు మూడేళ్లలో దేశంలో 200 కొత్త వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. వాటితో పాటు ఈసారి ప్రధానంగా 17,500 జనరల్ బోగీలు, 100 అమృత్భారత్ రైళ్లు, 50 నమోభారత్ రైళ్ల ఉత్పత్తికి కేంద్రం పచ్చజెండా ఊపినట్లు పేర్కొన్నారు. కొత్తగా తీసుకురానున్న అమృత్ భారత్ రైళ్లతో తక్కువ దూరం ఉన్న నగరాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుందని ఆయన చెప్పారు. 'రానున్న నాలుగైదేళ్లలో రూ.4.6 లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులు అమలుచేస్తామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వీటిలో కొత్త లైన్లు వేయడం, డబ్లింగ్, నాలుగు లైన్లు చేయడం, కొత్త నిర్మాణాలు, స్టేషన్ల అభివృద్ధి, పైవంతెనలు, అండర్పాస్లు ఇలా చాలా ఉన్నాయి. మార్చి నెలాఖరులోపు 1,400 జనరల్ బోగీలు తయారవుతాయి. వెయ్యి పైవంతెనల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. సరకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరిగింది మార్చి 31 నాటికి 1600 కోట్ల టన్నుల సామర్థ్యాన్ని చేరుకుని, ప్రపంచంలో చైనా తర్వాత రెండోస్థానంలో ఉంటాం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికల్లా నూరుశాతం విద్యుదీకరణ సాధిస్తాం. రైల్వేల భద్రతకు వెచ్చించే మొత్తాన్ని రూ.1.08 లక్షల కోట్ల నుంచి రూ. 1.16 లక్షల కోట్లకు పెంచాం. పీపీపీ పెట్టుబడులను కూడా కలిపితే రైల్వేలకు మొత్తం కేటాయింపు రూ.2.64 లక్షల కోట్లు అవుతుంది' అని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రైల్వే శాఖకు ఈసారి బడ్జెట్లో రూ.2.65 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో రూ.2.52 లక్షల కోట్ల సాధారణ ఆదాయాలు, రూ.200 కోట్ల నిర్భయ ఫండ్, అంతర్గత వనరుల నుంచి రూ.3వేల కోట్లు, బడ్జెటేతర వనరుల నుంచి రూ.10వేల కోట్లు ఉంటాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులు, సరకు రవాణా తదితర మార్గాల్లో రూ.3.02 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.

**గతం బడ్జెట్ అంచనాల్లో**

2024-25 సవరించిన అంచనాల్లో రైల్వే భద్రతకు రూ.1,14,062 కోట్లు కేటాయించగా, 2025-26 బడ్జెట్ అంచనాల్లో రూ.1,16,514 కోట్లు ఇచ్చారు. ఏడాదికి 4వేల కిలోమీటర్ల కొత్త లైన్లు వేస్తున్నారు. గడిచిన పదేళ్లలో 31,180 కి.మీ. కొత్త ట్రాక్లు వేశారు. అయితే సిగ్నలింగ్, టెలికంకు ఇచ్చిన కేటాయింపు రూ.6,800 కోట్లేనని, కానీ వచ్చే ఐదేళ్లలో 44వేల రూట్ కిలోమీటర్లకు 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు చేయాలనుకుంటున్నందున ఈ మొత్తం సరిపోదని ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ మాజీ డీజీ శైలేంద్రకుమార్ గోయల్ వ్యాఖ్యానించారు.

# మదనపల్లె ఫైల్స్ దహనం ఘటనలో ఏ4 అమెరికా పరార్?

మదనపల్లి: మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అరాచకాలు, అక్రమాలు కోకొల్లలుగా బయటికొస్తున్నా ఆయన పాపాల్లో పాలు పంచుకున్న పీఏ ముని తుకారాంను పోలీసులకు చిక్కడం లేదు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ దస్త్రాల దహనం కేసులో నాలుగో నిందితుడుగా ఉన్న తుకారాంను ఇంతవరకూ అరెస్ట్ చేయలేదు. పర్యాటక వీసాపై అమెరికా వెళ్లిన తుకారాంను స్వదేశానికి రప్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఏ4 గా తుకారాం:పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఆయనకు అనధికార పీఏగా పనిచేశారు తుకారాం. నిజానికి ఆయనో విశ్రాంత ఉపాధ్యాయుడు. పదవీ విరమణ అనంతరం పెద్దిరెడ్డి వద్ద ప్రైవేటు కార్యదర్శిగా చేరారు. పెద్దిరెడ్డి అక్రమ వ్యవహారాలు చక్కబెట్టడంలో కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సంచలనం రేపిన మదనపల్లె సబ్కలెక్టర్ కార్యాలయ దస్త్రాల దహనం కేసులోనూ తుకారాం 4గాఉన్నారు. కేసు తీవ్రత దృష్ట్యా తనను అరెస్టు చేస్తారని భయపడిన తుకారాం ముందస్తు బెయిల్ కోసం గతేడాది డిసెంబరు 10న హైకోర్టు గడప తొక్కారు. ఈలోపే సందర్శక, పర్యాటక వీసాపై దేశం వదిలి పారిపోయారు. మదనపల్లె దస్త్రాల దహనం కేసులో 1గా ఉన్న సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజను అరెస్ట్ చేసిన సమయంలో తుకారాం అమెరికాలోని మిస్సోరికి పారిపోయారని అధికారులు కోర్టుకు తెలిపారు. గతేడాది జులై 28న తిరుపతిలోని మంగళం రోడ్డులో ఉన్న తుకారాం ఇంట్లో సీఐడీ అధికారులు, పోలీసులు తనిఖీలు చేసి పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.

# మహిళల అండర్ 19 క్రికెట్ జట్టుకు మంత్రి సారథి అభినందనలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళల అండర్ 19 క్రికెట్ ప్రపంచ కప్ పోటీల్లో విజయం సాధించిన భారత జట్టుకు మంత్రి సారథి హృదయ పూర్వక అభినందనలు. దక్షిణాఫ్రికా జట్టు పై మహిళా జట్టు అద్భుతమైన ఆటను ప్రదర్శించి 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. మహిళల జట్టు ఇటీవల వరుస విజయాలు సాధించడం వారి పోరాట పటిమకు నిదర్శనం. జట్టులో తెలుగమ్మాయి త్రిష చక్కటి అవకాశాన్ని అందిపుచ్చుకుని రాణించడం మనందరికీ గర్వకారణం. ఈ క్రికెట్ జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.

# ఢిల్లీని చూస్తుంటే 1995 హైదరాబాద్ గుర్తొస్తోంది



డిల్లీ: 1995లో హైదరాబాద్ ఎలా ఉండేదో.. ఇప్పుడు దిల్లీ అలా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండి ఉంటే వాషింగ్టన్, న్యూయార్కు తలదన్నేది. వాతావరణ కాలుష్యంతో పాటు దిల్లీలో పొలిటికల్ కాలుష్యం కూడా పెరిగిపోయింది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భాజపా అభ్యర్థులకు మద్దతుగా చంద్రబాబు దిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దిల్లీలో తెలుగు వారు ఎక్కువగా ఉండే షాదర్ర ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.2025లో దావోస్లో ప్రపంచం మొత్తం చర్చించిన ప్రధాన అంశాలు ఏఐ, గ్రీన్ ఎనర్జీ. 1995లో ఐటీ గురించి మాట్లాడాను.. ఇప్పుడు ఏఐపై దృష్టి సారించాను. ప్రధాని మోదీ ఏఐను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) నిపుణుడు తయారు కావాలి. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్. దిల్లీలో ఉండే తెలుగు వాళ్లు ఇంటింటికీ వెళ్లి.. దిల్లీలో భాజపా గెలుపు దేశ ప్రగతికి మలుపు అని చెప్పాలి. సరైన సమయంలో సరైన నాయకుడు దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతోంది. 2047కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. దేశ రాజధాని దిల్లీ సమస్యల వలయంలో చిక్కుకుంది. ఇక్కడి ప్రజలు సరైన గాలి పీల్చాలంటే.. మోదీ ఆక్సిజన్ ఇవ్వాలి అని చంద్రబాబు అన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భాజపా నేత విష్ణువర్ధన్రెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# అరసవల్లిలో ఘనం రథసప్తమి వేడుకలు



అరసవల్లి: శ్రీకాకుళంలోని అరసవల్లి సూర్యదేవాలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉదయం సామూహిక సూర్యనమస్కారాలతో ప్రారంభమైన ఈ వేడుకలకు కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు హాజరయ్యారు. సుమారు 4వేల మంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా సూర్యదేవాలయం వద్ద రద్దీ నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమీపంలోని డచ్ భవనం వద్ద హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు చేశారు. నిర్దేశిత రుసుంపై 8 నిమిషాలపాటు హెలికాప్టర్లో తిరిగే అవకాశం కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ సేవలను అందుబాటులో ఉంచారు. హెలికాప్టర్ రైడ్ కోసం పెద్ద ఎత్తున యువత తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. హెలికాప్టర్ రైడ్, ఇతర ఏర్పాట్లను రామ్మోహన్నాయుడు పరిశీలించారు. సాయంత్రం లేజర్ షోతో పాటు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్‌లోకి సంజయ్ రౌత్..?



ముంబయి: శివసేన (యూబీటీ) సీనియర్ నేత సంజయ్ రౌత్ త్వరలో పార్టీని వీడనున్నారని మహారాష్ట్ర మంత్రి, భాజపా నేత నితీశ్ రాణే వ్యాఖ్యానించారు. ఆయన కాంగ్రెస్లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఈ మేరకు ఆ పార్టీతో చర్చలు జరువుతున్నారని ఆరోపించారు. సంజయ్ రౌత్ రాజ్యసభ పదవి కాలం ముగిసే సమయం ఆసన్నమైంది. ఈ సారి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నుంచి నేతలు విజయం సాధించడం కష్టమే. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ 20 స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగింది. ఇక పార్టీ భవిష్యత్తు గురించి అర్థం చేసుకున్న సంజయ్ రౌత్ కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అందుకోసం దిల్లీలోని ఓ నాయకుడితో సంప్రదింపులు జరువుతున్నారు అని మంత్రి నితీశ్ రాణే )ఆరోపించారు. రౌత్ ఇంకా ఎంతకాలం పార్టీలో కొనసాగుతారు..?కాంగ్రెస్లో చేరేందుకు దిల్లీలో చర్చలు జరువుతున్న నేత గురించి ఉద్ధవ్ పార్టీ సామ్నాలో రాయాలి. సంజయ్ రౌత్ కూడా తన ఉద్దేశాన్ని అధికారికంగా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్నాథ్ శిందే మధ్య విభేదాలు ఉన్నాయని.. ఇది రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఇటీవల సామ్నాలో సంజయ్ పేర్కొన్నారు.

# ముద్రగడ ఇంటిపై దాడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కాపు నేత ముద్రగడ పద్మనాభ రెడ్డి ఇంటి మీద ఓ జనసేన కార్యకర్త దాడికి పాల్పడిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. మద్యం మత్తులో ఉన్న ఆ వ్యక్తి ట్రాక్టరు నడుపుకుంటూ ముద్రగడ ఇంటి గేటును ఢీకొట్టి ట్రాక్టర్ తోసుకుంటూ ఇంటి ఆవరణలోకి వెళ్లాడు. ఇంటి ఆవరణలో ర్యాంపు మీద పార్క్ చేసిన ఉన్న ముద్రగడ కారును ట్రాక్టర్తో వెనుక నుంచి ఢీ కొట్టి ధ్వంసానికి పాల్పడ్డాడు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఆదివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ తతంగాన్ని గమనిచించిన చుట్టు పక్కల వాళ్లు, ముద్రగడ ఇంట్లోని పని వాళ్లు వచ్చే సరికి ట్రాక్టర్ను అక్కడే వదిలేసి జై జనసేన అంటూ నినాదాలు చేసుకుంటూ వెళ్లి పోయాడు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పోలీసులు గుర్తించారు. జగపతి నగరంకు చెందిన గంగాధర్ పోలీసులు గుర్తించారు. ఇతను జనసేనకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అనంతరం నిందితుడు గంగాధరను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వైపు ముద్రగడ ఇంటిపై జరిగిన ఈ దాడి ఘటన కాకినాడ జిల్లాలో సంచలనగా మారింది. ఒక్క సారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు ఈ ఘటనతో ఉలక్కిపడ్డారు. ఘటన గురించి తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముద్రగడ అభిమానులు పెద్ద ఎత్తున కిర్లంపూడికి చేరుకుంటున్నారు. కాకినాడ వైఎస్ఆర్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు ఆయన్ను పరామర్శించారు.

సూర్య
విజయవాడ
సోమవారం
3 ఫిబ్రవరి 2025





# గుడ్ న్యూస్

● మూసీ నిర్వాసితులకు ఆర్థిక సాయం
● నిధులు విడుదల చేసిన పురపాలక శాఖ
● రూ. 37 కోట్ల 50 లక్షలు విడుదల

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మూసీ నిర్వాసితులకు ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మూసీ నిర్వాసితుల కోసం 37 కోట్ల 50 లక్షలు విడుదల చేసింది. మూసీ నుంచి ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి ఖర్చుల కోసం రూ. 25 వేలు ఇస్తుంది. 15 వేల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున నగదు అందజేస్తోంది. మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు నిధులు జారీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నిర్వాసితులు ఇండ్లు ఖాళీ చేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టుకు ఊపందుకోనుంది. ప్రనులను ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చేందుకు సర్కారు సిద్ధమైన విషయం తెలిసిందే. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 16వేల ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇచ్చేలా గతంలో జీవో జారీచేసినట్లు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ వెల్లడించారు. 'కొన్నినెలలుగా 3 జిల్లాల పరిధిలోని మూసీ నదిపై సర్వే జరిగింది. రెవెన్యూ అధికారులు నదిగర్భంలో, బఫర్‌జోన్‌లో 10,200 నిర్మాణాలను గుర్తించారు. వాటిలో ఎవరెవరు ఉన్నారో గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించాం. బాధితులకు పునరావాసం ఎక్కడ కల్పిస్తున్నామనే వివరాలు కూడా ఇస్తాం. మొదట నదీ గర్భంలో ఉన్న 1,600 నిర్మాణాల్లోని బాధితులకు ఇళ్ల కేటాయింపు జరుగుతుంది. పునరావాసం కల్పించాక ఆక్రమణలను తొలగిస్తాం. అర్హులైన ప్రతి ఒక్క బాధితుడికి చట్ట ప్రకారం నష్టపరిహారం, పునరావాసం అందాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలను పక్కాగా అమలు చేస్తాం' అని ఆయన వివరించారు.

# బీసీ యుద్ధభేరి సక్సెస్

● తండోపతండాలుగా తరలివచ్చిన బీసీలు ● మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన బీసీ యుద్ధభేరి సభ ● తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ఓసి సీఎం రేవంత్ రెడ్డే ● అగ్రకుల రాజకీయ ఆధిపత్యాన్ని నరికేందుకు ఖడ్గం పట్టుకున్నా ● ఓసీ ఓట్లు మాకు వద్దు బీసీ ఓట్లు వద్దనే ధైర్యం మీకు ఉందా? ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● బీసీల అనైక్యతతోనే రాజ్యాలను ఏలుతున్నారు ● పార్లమెంట్‌లో 50% బీసీ బిల్లు పెట్టి ఆమోదించారు : రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ● దేశంలో 75 ఏళ్లుగా బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది ● ఈడబ్ల్యుఎస్ పేరుతో బీసీలకు తీరని అన్యాయం ● బీసీలను చైతన్య పరుస్తాం రాజ్యాధికారాన్ని సాధిస్తాం : బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ చిరంజీవులు ● రిజర్వేషన్లు లేకపోతే ఈ మాత్రమే రాజ్యాధికారం ఉండేది కాదేమో ● బీసీల రాజ్యాధికారానికి సహకరిస్తాం : మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సహులు ● బీసీ యుద్ధభేరి సభలో వ్యాఖ్యాతగా ఉత్సాహాన్ని నింపిన సీనియర్ జర్నలిస్ట్ సిద్ధగోని సుదర్శన్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉత్తర తెలంగాణ ఉద్యమ క్షేత్రం వరంగల్ కేంద్రంగా నిర్వహించిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభ సక్సెస్ అయింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభకు లక్షలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారాన్ని సాధిం చేందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఖడ్గం పట్టుకు న్నారని ప్రకటించారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినా రాజ్యాధికారం లో బీసీల వాటా దక్కలే దన్నారు. పౌరుషానికి పురిటి గడ్డగా పేరు అదిన వరంగల్ క్షేత్రం గా జరుగుతున్న బీసీల యుద్ధభేరి సభలో ఉత్సాహంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియే అన్నారు. ఇంతకాలం బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా దోచుకుని లక్షలాది కోట్ల రూపాయలు సంపాదించుకున్న ఘనత అగ్రకులాలదే అన్నారు. రాష్ట్రంలో అధికారం అగ్రకులాల సొత్తు కాదని, కేవలం పరిపాలన ఇస్తే రాజకీయంగా పదవులు అందుకుని బీసీల శక్తులు లూటీ చేశారని ఆరోపించారు. పిడికెడు మందు లేనోళ్లు 60 మంది ఎమ్మెల్యేలుగా ఉండి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తాము తెలంగాణ జాతిపితగా తెలుసుకోవాలని ప్రకటించారు.

బీఫాంలోకి బీసీలకు మధ్యన జరుగుతున్న యుద్ధం అని ప్రకటించారు. రాష్ట్రంలో రెడ్డిల, వెలమల సోపతి కటీఫ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డిలు, వెలమలతో దిగదింపులే నని ప్రకటించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయేం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకుని అగ్ర కులాల అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. ఇక బీసీల ఉద్యమం



ఇది ఆరంభం మాత్రమేనని అంతం కాదని ప్రకటించారు. రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయినా దేశంలో బీసీలను అన్ని రకాలుగా రాజకీయ పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. బీసీ కులస్తుల తమ పిల్లల్ని పెద్ద చదువులు చదివించాలని చదువుల ద్వారా జ్ఞానాన్ని ప్రసాదించవచ్చని అన్నారు. గతంతో పోలిస్తే దేశంలో బీసీలంతా చైతన్యమయ్యారని బీసీలను రాజ్యాధికారం దిశగా తీసుకువెళ్లేందుకు బీసీ మేధావులు కృషి చేయాలని సూచించారు. ఇన్ని రోజుల వరకు బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వలన అగ్రకులాలు అన్ని రకాలుగా దోచుకున్నారు అన్నారు. 1978 లో బీసీ కులాలకు న్యాయం జరగాలని పోరాటానికి శ్రీకారం చిట్టానని తద్వారానే తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో హాస్టల్స్ ఏర్పాటు చేయడానికి అప్పటి ప్రభుత్వాలతో పోరాటం చేశామన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో సైతం 50 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీల కోసం బీసీ బందు పేరిట ఒక కుటుంబానికి 20 లక్షలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల కోసం అందరమేకమై తెగించే తెగించేంతవరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయినప్పటికీ బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీసీలకు 350 కోట్లు బడ్జెట్ కేటాయించి కేవలం 19 కోట్లు మాత్రమే అమలు చేయడం అగ్రకుల ఆధిపత్య దూరానికి నిదర్శనంగా ఉందన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కేవలం 10 రోజుల్లోనే బిల్లు పెట్టి అమలు చేసి బీసీల నోట్లు మట్టిపడుతున్నారని ఆరోపించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రాజ్యసభ సభ్యులు విల్సన్ అడ్డుకున్నారని ఆయనను ఈ సందర్భంగా అభినందించారు. మండల కమిషన్ను అమలు చేసిన బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ ఈ సమావేశానికి రావడం అభినందనీయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బీసీ నేతలు ఆయా పార్టీలను బీసీలకు జరుగుతున్న రాజకీయ అవకాశాల గురించి ప్రశ్నించాలని సూచించారు. బీసీలను జాగృతం చేసేందుకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చైతన్యపరిచేందుకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నిజాయితీగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో సైతం బీసీలందరూ ఏకమై పోరాటానికి పూనుకుంటేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఇది అగ్రకుల పరిపాలకుల గుర్తు ఎరగాలని ఈ సందర్భంగా చిరంజీవులు గుర్తు చేశారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ లేకపోతే రాజకీయ పదవులు అన్ని అగ్రకులాల నేతలే తన్నుకు పోయే వారని బీసీల కోసం జరుగుతున్న న్యాయమైన పోరాటానికి తాము పూర్తిగా మద్దతిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో సైతం కీలకంగా పనిచేసిన బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాటం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

తెలంగాణ ఉద్యమంలో అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సైతం బీసీల పోరాటం ఎంతో కీలకమని తన కుమారుడు సైతం ఆత్మ బలిదానం చేసుకున్నారని అయితే బీసీలకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఒరిగిందేమీ లేదని బీసీల రాజ్యాధికారం సాధించేంతవరకు అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్ సిద్ధగోని సుదర్శన్ మాట్లాడుతూ బీసీల అందరిని ఏకం చేసేందుకు తాము జర్నలిస్టులుగా ముందు వరుసలో ఉంటామన్నారు. మిల్సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ యుద్ధభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన బీసీ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ ఆర్ పిఎస్ అధ్యక్షుడు, సైకిల్ యాత్ర సారథి చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ జనాభాలో 65 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు రాజ్యాధికారాన్ని సాధించేంతవరకు తాను



చేస్తున్న పోరాటాన్ని విశ్రమించేది లేదని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు,సైకిల్ యాత్ర రథసారథి చాపర్తి కుమార్ గాడ్గే స్పష్టం చేశారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన బిసి యుద్ధభేరి మహాసభలో ఆయన మాట్లాడారు. బీసీ రాజ్యాధికారం కోసం గతంలో 450 కిలోమీటర్ల పాదయాత్ర చెశానని అనంతరం కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 17 రోజులపాటు ఆమరణ దీక్ష చేశానని, గత 13 రోజులుగా రచ్చబండ కాడ రచ్చ చేద్దాం బీసీ రాజ్యాధికారాన్ని సాధిద్దాం అన్న నినాదంతో జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థానమైన జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుండి బత్తిని మొగిలయ్య గౌడ్ అమరత్వం పొందిన ఖిలా వరంగల్ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టానని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బసవరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సుందర్ రాజ్, సూరజ్ మండల్, తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ రజిని కుమార్, మేనం శ్యామ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వాకులాభరణం కృష్ణమోహన్, బీసీ సంఘం నాయకులు బత్తుల సుద్దేశ్వర పటేల్, పర్వత సతీష్, మధుబాబు నాయి, వట్టే జానయ్య, చామకూర రాజు (జర్నలిస్ట్) తదితరులు పాల్గొన్నారు.


## యువ బ్యాటర్ గొంగడి త్రిషకు హరీష్ భినందనలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అండర్ - 19 టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన టీమిండియా జట్టుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం భారతదేశానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గెలుపు ప్రతిభ, కృషి, దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ గొంగడి త్రిష.. ఈ టోర్నీలో 300 కంటే ఎక్కువ పరుగులు చేయడమే కాకుండా 10 వికెట్లు తీసి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందన్నారు. ఆమెకు ప్రత్యేక అభినందనలు. గొంగడి త్రిష భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

## తెలంగాణలో విభజన హామీలు ఏవి?

● మూసీ ప్రక్షాళన కోసం నిధులు కోరాం
● ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం పక్షపాతం
● కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతారావు



తెలంగాణ బ్యూరోప్రతినిది: కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ నేత వి. హనుమంతు రావు స్పందించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపులు ఎన్డీఏ పాలిత రాష్ట్రాలకే ఎక్కువగా జరిగాయన్నారు. "తెలంగాణలో విభజన హామీలు ఏవీ పూర్తి చేయలేదు. మూసీ ప్రక్షాళన కోసం నిధులు కోరినా కేటాయింపులు జరపలేదు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం పక్షపాతాన్ని ప్రదర్శిస్తోంది. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులిచ్చిన కేంద్రం, తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు కూడా నిధులు ఇవ్వలేదు. ఇందిరమ్మ పేరు పెడితే ఇళ్లకు కూడా నిధులు ఇవ్వబోమని ఓ నేత అంటున్నారు. ఇది ఈనాటి పథకం కాదు. ఎప్పటి నుంచో కొనసాగుతూ వస్తున్న పథకం. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి. గెలిచిన తర్వాత అందరినీ సమానంగా చూడాలి. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఇతర పార్టీల పాలిత రాష్ట్రాలపై ఇలాంటి వివక్ష చూపలేదు." అని పేర్కొన్నారు. "సబ్ కా సాత్ సబ్ కా వికాస్" అంటూ మోడీ ఇచ్చే స్లోగన్‌కు, ఆచరణకు సంబంధం లేదని హనుమంతు రావు అన్నారు. "తెలంగాణ నుంచి కేంద్రంలో ఇద్దరు మంత్రులున్నా రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. దేశంలో కులాలవారిగా జనగణన తక్షణమే చేపట్టాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సీట్లు పెంచాలి. బడ్జెట్ పెంచాలి.కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా ధర్నాలు, నిరసనలు చేయాలి." అని డిమాండ్ చేశారు.

## పాతబస్తీ, జీడిమెట్లలో అగ్ని ప్రమాదం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో వరుస అగ్ని ప్రమాదాలు నగరవాసు ను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తి, జీడిమెట్ల లో అగ్నిప్రమా దాలు జరిగాయి. పాతబస్తి, కిషన్ బాగ్ ఎక్స్ రోడ్ సమీపంలోని ఆదివారం తెల్లవారుజామున ఓ భవనంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, కిషన్ బాగ్ కార్పరేటర్ సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనంలో ఉన్న వారిని పోలీసులు క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం వల్ల భవనం పై అంతస్తులోనూ దట్టమైన పొగ అలుముకుంది. బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే దగ్గరుండి సహాయక చర్యలు సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా పాతబస్తీలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం మాదన్నపేట చౌరస్తాలో ఓ తుక్కు గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలను అదుపు చేయడానికి.. అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఆరుగంటల పాటు శ్రమించారు. ఇక రానున్నది వేసవికాలం కావడంతో అగ్నిప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

**జీడిమెట్లలో అగ్ని ప్రమాదం.. వ్యక్తి మృతి...**

మరోవైపు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాసరి సంజీవయ్య కాలనీలోని ఓ ఇంటిలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. జలగం సాయి సత్య శ్రీనివాస్ (32) ఇంటిలో మంటలు చెలరేగడంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడిక్కడే మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రికి చెందిన సత్య శ్రీనివాస్, పటాన్‌చెరు, రుద్రారంలోని ఓ కెమికల్ కంపెనీలో పని చేస్తున్నాడు. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేక ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలకు అగ్నికి ఆహుతయ్యాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రక్షాళన పేరుతో దోపిడి

● హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు
● పదేళ్ల పాలనతో రాష్ట్రాన్ని దేశానికే అన్నపూర్ణగా నిలబెట్టిన మాజీ సీఎం కేసీఆర్ ● కాంగ్రెస్ ఏడాది పాలనలోనే ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారు
● ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్: ఏడాది పాలనలోనే ఆకలిచావులు, ఆత్మహత్యల రాష్ట్రంగా తెలంగాణను కాంగ్రెస్ మార్చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పదేళ్ల పాలనతో తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెడితే దాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిలోనే అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారని ఎక్స్ వేదికగా కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని కేటీఆర్ ఆగ్రహించారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని కాంగ్రెస్ దెబ్బకు వారు విలవిల్లాడుతున్నారని ఆరోపించారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తెచ్చిన అప్పులు చెల్లించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ఉసురు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి రైతుల్లో కేసీఆర్ ఆత్మవిశ్వాసం నింపారని, వ్యవసాయ రంగానికి ఆయన వెన్నెముకగా నిలిచారని కీర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సాగునీళ్లు అందక, కరెంట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఆరుగాలం పండించిన పంటలు ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, రైతుభరోసా, రుణమాఫీ అందక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇది ప్రజాపాలన కాదని, ప్రజలను వేధించే పాలనంటూ చురకలు అంటించారు. జాగో తెలంగాణ జాగో అంటూ రైతులు, ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు చేసుకున్న వార్తా పత్రికల క్లిప్పింగులను ట్వీట్‌కు జోడిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

# ఎమ్మెల్యేల రహస్య భేటీ దుమారం

● తీవ్రంగా ఖండిస్తున్న ఎమ్మెల్యేలు
● ఇంతకీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ జరిగిందా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్యభేటీ దుమారం రేపుతోంది. ఓ మంత్రికి వ్యతిరేకంగా కొందరు ఎమ్మెల్యేలు సీక్రెట్ గా సమావేశమయ్యారనే వార్త రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ భేటీకి ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే నేతృత్వం వహించారని, పది మంది వరకు హాజరైన ఎమ్మెల్యేలు మంత్రి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే తాము అలాంటి సమావేశాలు ఏమీ జరపలేదని ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఖండిస్తున్నారు. ఇంతకీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ జరిగిందా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో రియాక్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల భేటీ సమాచారం సంచలనం రేపింది. ఈ విషయంపై కాంగ్రెస్ తోపాటు ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ స్పందించాయి.

కాంగ్రెస్‌లో అసమ్మతి మొదలైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం తమ ఎమ్మెల్యేల సమావేశమేమీ జరగలేదని చెబుతోంది. ఈ నేపథ్యంలో సమావేశానికి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు సైతం స్పందిస్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను, మీడియా ప్రచారాన్ని ఖండిస్తున్నారు. సమావేశానికి నేతృత్వం వహించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా రహస్య భేటీ వార్తలపై రియాక్ట్ అయ్యారు. మీడియా అంటే తనకు ఎంతో గౌరవం ఉందని, కానీ వక్రీకరించి వార్తలు రాయడం సబబు కాదని వ్యాఖ్యానించారు. తాము ఎలాంటి రహస్య సమావేశాలు నిర్వహించలేదని వివరణ ఇచ్చారు. ఒకవేళ సమావేశం జరిగినట్లు ఏ ఆధారం చూపినా తనపై చర్యలు తీసుకోవచ్చని సవాల్ విసిరారు. తాము రహస్యంగా కలిశామని వార్తలు ప్రచారం చేయడం సరైన చర్యకాదన్నారు. ప్రతిపక్షం బీఆర్ఎస్ ఒక ఫేక్ ప్రచారాన్ని తెరపైకి తెస్తే, మీడియా, కొందరు యూట్యూబర్లు అదే అంశాన్ని హైలెట్ చేయడం భావ్యం కాదన్నారు. ఇక ఇదే అంశంపై మరో ఎమ్మెల్యే నాయిని రాజేంద్రరెడ్డి కూడా స్పందించారు. తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై కుట్ర జరుగుతోందని చెప్పడానికి ఈ ప్రచారమే నిదర్శనమన్నారు. కుట్ర వెనుక ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదని నాయిని హెచ్చరించారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివరణ ఇస్తామని నాయిని రాజేంద్రరెడ్డి వివరించారు. సమావేశం జరగలేదంటూనే ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వడంపై రాజకీయ పరిశీలకులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిప్పులేనిదే పొగురాదు కదా అంటున్నారు. మరోవైపు ఈ అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ ఆరా తీస్తోంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి వ్యక్తిగతంగా మాట్లాడినట్లు చెబుతున్నారు. రహస్య భేటీ జరిగిందా? లేదా? ఎందుకు పది మంది ఎమ్మెల్యేలు ఒకేచోట చేరాల్సివచ్చిందన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఎమ్మెల్యేలను సతాయిస్తున్న మంత్రి ఎవరన్న చర్చ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.

## రాష్ట్రంపై కేంద్రం వివక్ష

● రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం తెలంగాణ రాష్ట్రంపై బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష చూపిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం నాడు సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వేం నరేందర్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలియజే సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం నుండి నిధులు తీసుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవ హరిస్తే భవిష్యత్తులో బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ఉనికి ఏమాత్రం ఉండ దన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పిలుపుమేరకు, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లు నిరసన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో క్రీడల ఉల్లాసం

● దేహదారుఢ్యానికి క్రీడలు తోడ్పడతాయి
● క్రీడల్లో పరిజ్ఞానం ఉన్నవారు రోగాలకు దూరంగా ఉంటారు
● చిరు ప్రయాణం నుండి క్రీడలతో వారి జీవితాలు మెరుగుపడతాయి ● తెలంగాణ రాష్ట్రంలో డిజిపి క్రీడలను ప్రొఫెసర్ ప్రోత్సహిస్తున్నారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో క్రీడల ఉల్లాసం వెల్లి విరుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం చాలాకాలం తర్వాత పోలీస్ శాఖ లో రాష్ట్రస్థాయి మూడవ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను దాదాపు ఐదు రోజులు పాటు కరీంనగర్ లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర స్థాయిలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ఇది మూడోసారి కాగా మొదటగా 2015 సంవత్సరంలో అదిలాబాద్ జిల్లాలోనూ, 2017లో వరంగల్ జిల్లాలోని నిర్వహించారు. దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత పోలీస్ శాఖలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. వీటిలో ఎంపికైన వారికి ప్రత్యేకంగా మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి జాతీయస్థాయిలో అత్యధిక మెడల్స్ సంపాదించాలని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ యోచిస్తున్నారు.గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినందున ప్రత్యేక శ్రద్ధతో డాక్టర్ జితేందర్ ఈ పోటీలను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్ల క్రీడాకారులు పోటీలలో పాల్గొని పోలీస్ శాఖలో నూతన ఉత్తేజాన్ని కలిగించారు. ఇప్పటికే క్రీడలలో మెడల్స్ గెలుస్తున్న పుటికీ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉన్న ప్రతిభావంతులను వెలికి తీసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా జాతీయ స్థాయిలో మరింతగా రాణించగలుగుతారని డిజిపి అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి, స్పెషల్ పోలీసు బెటాలియన్ లో డీఎస్పీలుగా ఉన్న క్రికెటర్ సిరాజ్, మహిళా బాక్సర్ నికత్ జరీన్ ల పర్యవేక్షణలో కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిజిపి ప్రయత్నిస్తున్నారు. చురుకుదనం, నిజాయితీ, సంఘీభావం వంటి లక్ష్యాలతో కూడిన ప్రత్యేక లోగోను తెలంగాణ పోలీస్ శాఖ సిద్ధం చేసి దాదాపు 28 విభాగాలలో క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలని పోలీస్ అధికారులు నిర్ణయించారు. సైక్లింగ్, అథ్లెటిక్స్ ,యోగా, క్రాస్ కంట్రీ ,స్విమ్మింగ్ ,రెజ్లింగ్ బాస్కెట్ బాల్, ,బాడీ బిల్డింగ్, వాటర్ స్పోర్ట్స్, జూడో , టైక్వాండో, కబడ్డీ వాలీబాల్ ,టేబుల్ టెన్నిస్, ఆర్మ్ రెజ్లింగ్, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్ ,పవర్ లిఫ్టింగ్ ,బాక్సింగ్, కరాటే , హాకీ ,బ్యాడ్మింటన్, కోకో ఫుట్ బాల్,జిమ్నాస్టిక్స్, ఆర్చరీ, లాన్ టెన్నిస్, టగ్ ఆఫ్ వార్ వంటి విభాగాలలో జాతీయస్థాయిలో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి పోలీస్ సిబ్బందిని అధికారులను సంసిద్ధం చేసేందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. పురుషులకు భాగంలోని బాస్కెట్బాల్ లో హైదరాబాద్ కమిషనరేట్ విన్నర్ గాను కాళేశ్వరం జోన్ రన్నర్ గాను, హాకీలు హైదరాబాద్ కమిషనరేట్ విన్నర్ గాను వరంగల్ కమిషనరేట్ రన్నర్ గాను, కబడ్డీ పోటీలు హైదరాబాద్ కమీషనరేట్ విన్నర్ గాను రాచకొండ కమిషనరేట్ రన్నర్ గాను మహిళల వాలీబాల్ పోటీలు హైదరాబాద్ విన్నర్ గాను యాద్రాద్రి రన్నర్ గాను పురుషుల వాలీబాల్ పోటీలో సైబరాబాద్ కమిషనరేట్ విన్నర్గాను రాచకొండ కమిషనరేట్ రన్నర్ గాను బహుమతులు గెలుచుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉల్లాసంగా ఉన్న క్రీడాకారులు జాతీయస్థాయిలో తమ సత్తా చాటుకునేందుకు ప్రత్యక్ష శిక్షణ త్వరలో పొందనున్నారు. పోలీస్ శాఖలో రాష్ట్రస్థాయి పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా నూతన ఉత్తేజాన్ని కలిగించాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 3 ఫిబ్రవరి 2025
suryaeditpage@gmail.com

## సంసారి సాలెమ్మ



ఓ కొడ్కా..!
నా జీవి ఎండిపోతంది
గంజి మిగిలిపోతంది
నేనిప్పుడు మందిల లేను
మనుసు మనుసుల లేదు
నా ఎదన పెట్టుకొని పెంచిన కొడ్కా మిమ్ముల!
పెద్దకొడ్కా..! మల్లేసూ..!
మల్లి రాను బిడ్డా
నీ పెల్లం పిల్లల్తోని లవు సక్కంగ ఉండు కొడ్కా
పానం గాయి గాయి అయితంటే
మనుసుల మనుసుపెట్టి మాట్లాడినవా?
ఎర్రకారం తప్ప,
ఏనాడన్న
తున్కల కూర పెట్టినవా?
నువ్వు, నీ కొడ్కులు, నీ పెల్లం
మూసుకొని నడింట్ల తిన్నరు గానీ!
సిన్న కొడ్కా..! సిరికాంతూ..!
సిన్నబోకు బిడ్డా
లవు సిన్న మనుసు నీది
దూపయితుంది కొడ్కా అంటే –
నోట్ల గుటికెడు నీళ్లు పోసుదు ఇడ్సి
ఇంటి ముంగట బోరింగ్ల
నీళ్లు పట్కచ్చొని తాగ్మన్నవ్!
ఆకలయితుంది బిడ్యా అంటే –
నీ పింఛన్ పైసలింకా రాలేదే
ముసలిదానా అని తిట్టినవ్
ఆడిబిడ్యల్లేని నా బత్కు
ఎన్నెల్ల అమాసయింది!

–బాలాజీ పోతుల
8179283830

## నవ దంపతులారా!



తోడునీడగా బ్రతకండి
వెన్నుదన్నుగా నిలవండి
ముందువెనుకలు చూడండి
మంచిబాటను పట్టండి
అన్యోన్యంగా ఉండండి
ప్రేమాభిమానాలు పంచుకోండి
సరసాలు ఆడుకోండి
విహారాలు చేయండి
ఉత్సాహంగా గడపండి
ఉల్లాసంగా జీవించండి
అందాలను చూడండి
ఆనందాలను పొందండి
సంతానమును కనండి
సద్బుద్ధులను నేర్పండి
పిల్లలను పోషించండి
ప్రతిభావంతులను చేయండి
ఆదర్శప్రాయులు అవండి
అందరిమన్ననలు అందుకోండి
పేరుప్రఖ్యాతులు సంపాదించండి
ఆదర్శదంపతులు అనిపించుకోండి

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
9177915285

## చలిమంట లేచింది . . .



సూర్యుడు రాకముందే చలిమంట లేచింది
లేచిన ఆబాల గోపాలం చలిమంట ముందే !
"చలి" మంటకు భయపడి
దూరం దూరంగా ఎక్కడో కొండా కోనల్లో
కొత్త జంటలకు చలిమంటతో పనే లేదు
ఒకరి కౌగిట్లో ఒకరు వెచ్చగా
చలిమంట ఇతివృత్తంగా
కవి కవిత రాస్తున్నాడు!
భావం తెలిసి చలిమంట ఇంకా
ఉత్సాహంగా మండుతోంది !
సూర్యుడూ చలిమంట కోసం వస్తున్నాడు
లేకపోతే ఐసై పోతాడుగా!

కందాళై రాఘవాచార్య
8790593638

## అమ్మ అయ్యే స్త్రీ..



ప్రసవవేదన ఒక దీక్ష
ప్రతి ' స్త్రీ ' ప్రాణికీ పరీక్ష
ప్రకృతిపరంగా అదొక వివక్ష
ప్రసూతి కాకూడదు శిక్ష.
జీవించాలని..
శరీర అవయవాలన్ని
శ్రమిస్తునాయి జీవించాలని
సృష్టికర్తను ప్రార్థించి
సెలవులు వద్దంటున్నాయి.
నగరాలు...
నలుదిక్కులా వ్యాపించే వాణిజ్య భవనాలు
నిరుద్యోగులకు ఉపాధినిచ్చే కేంద్రాలు
నిత్యం నిగనిగలాడే విద్యుత్ తోరణాలు
నాగరికతకు నగిషీలు చెక్కే నగరాలు.
వార్తాపత్రికలు...
పాఠకుల పరిజ్ఞానాన్న పెంచే వార్తాపత్రికలు
ప్రజాస్వామ్య పరిరక్షణకు దిక్సూచీలు
ప్రజా ప్రతినిధులకు పంపుతాయి ప్రశ్నాపత్రాలు
ప్రజల సమస్యలకు చూపుతాయి పరిష్కారాలు.

ఎ.సి.నాథ్.
:9290434551

## ఓ నవ పారిజాతమా..!!



ఓ నవ పారిజాతమా
ఓ నవ పరిమళ భరితమా
నీ కాళ్ళ కింకిణిలు
ఘల్లు ఘల్లని మ్రోగుతుంటే
నా హృదయం ద్రవించింది
మరుయోచన చేయకుండగనే
ప్రవాహినివై వేగముగా రామరి
నీ నడుమెలికల భంగిమలకు
మయూరి సైతం పులకించినది
నీ నున్నటి పాదపద్మాల సోకంగనే
ధరిణి మాత పరవశమొందినది
నీ అంద చందాల
సౌందర్య లావణ్యాతిశయం గాంచి
ప్రకృతికే మతి చలించిపోయినది
ఓహో తరుణీ
దివ్య కాంతి తేజోమయి
నీ శిగ ముడిన మల్లెలు
విరిసిన వెన్నెల శౌభగులు
ఏ కోణమున నిను తిలకించినను
నీ మేను హంగులో పొంగు
చెరగక చెదరక కనిపించుచున్నది
లేత మొగ్గకైనను లేదు కదా
నీ బుగ్గల సుకుమార సున్నితత్వం
నీ అధరాల రంగు
ఉదయించే రవి బింబపు అంశువులు
ఆ నిండు పౌర్ణమి జాబిలే
నీ నుదుటిపై బొట్టుగా వుంటే
ఆ దివి పురమునేలు సురపతి సభలో
సుగంధ పరిమళ అప్సర కన్యవో
అపర అందాల చక్కని బొమ్మవో
నింగిని వీడి నేలకు జారిన
కాంతి పుంజముల మేటి తారకవో
ఈ జగమనే కొమ్మకు పూచిన
చక్కని పరిమళాల పుష్పానివో
నిక్కమైన సుమనోహర రసరమ్యవో
కోటి ప్రమిదల కాంతిపుంజానివో
నీ మోము తేజస్సుకు
మనసు పరవశించిపోయినదే
ఓ ప్రేమ మంజరీ
ఓ పారిజాతా కుసుమసుందరీ

– నరెద్దుల రాజారెడ్డి
9666016636

# జగత్ సృష్టి అంతా భగవత్ సృష్టే అని నారదుడికి చెప్పిన బ్రహ్మ





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

మహాకవి బమ్మెర పోతనామాత్య ప్రణీతమైన శ్రీమహాభాగవతం ద్వితీయ–తృతీయ, పంచమ స్కందాలలో ప్రపంచోత్పత్తి గురించి, అంతుచిక్కని సృష్టి రహస్యం గురించి చాలా విపులంగా రాయడం జరిగింది.

శ్రీమన్నారాయణుడు ఒకప్పుడు చతుర్ముఖ బ్రహ్మకు లోక సృష్టి మీద బుద్ధి కలిగించాలని సంకల్పించాడు. దానికొరకు భగవానుడు సరస్వతిని నియోగించాడు. ఆ వాగ్దేవి తనకు తానుగా బ్రహ్మను హృదయనాథుడిగా వరించింది. వేదరూపిణిగా ఆయన ముఖమండలం నుండి బయటకు వచ్చి, ఆ బ్రహ్మను తిరుగులేని సృజనాక్రియా పారంగతుడిని చేసింది. భగవంతుడు తాను స్వయంగా అంతటా వ్యాపించి ఉన్నవాడే అయినప్పటికీ, పంచభూతాల పరస్పర సంయోగంతో శరీరాలు అనే పురాలను పుట్టించాడు. పంచభూతాలలో పదకొండు ఇంద్రియాల తేజాన్ని ప్రసరింపచేసి వాటి మహాత్మ్యంతో పదహారు కళారూపాలతో వెలుగొందుతాడు.

నారదుడు తన తండ్రి బ్రహ్మను జగత్ సృష్టి గురించి అడిగాడు ఒకసారి. 'ఈ జగాన్ని ఇలా సృష్టించాలనే తెలివి మొదట నీకు ఎవరు కలిగించారు? ఏ ఆధారంతో లోక సృష్టిని మొదలు పెట్టావు? అలా ఆరంభించడానికి కారణం ఏమిటి? దాని అవసరం ఏమిటి? దాని అసలు స్వరూపం ఎలా ఉంటుంది? ఎడతెరిపి లేని సాలెగూటి లాంటి సృష్టి క్రమాన్ని ఎలా అల్లుకుంటూ వస్తున్నావు? ఈ సృష్టి అంతటికీ నువ్వే అధిపతివి అని అనుకుంటున్నాను. అది నిజమేనా? నువ్వే సర్వాదికారివా? నీకంటే ఘనుడు, నిన్ను మించిన మహానుభావుడు మరెవరైనా ఉన్నారా? నువ్వు ఏ దేవదేవుడిని గురించి తపస్సు చేశావు? నీకు పరమ విభుడు ఎవరైనా ఉన్నారా? ఉంటే, అతడే ఈ బ్రహ్మాండం పుట్టడానికి కారణమా? ఆయన విలాసం వల్లే ఈ విశ్వం వర్ధిల్లుతూ,లయిస్తూ ఉంటుందా? ఈ సృష్టి విధానం ఆసాంతం నాకు వివరించు' అని ప్రశ్నించాడు నారదుడు బ్రహ్మను.

జవాబుగా బ్రహ్మ దేవుడు ఇలా అన్నాడు: 'ఈ చరాచర జగత్తు మొత్తాన్నీ నాకు నేనుగా సృష్టించే తెలివి నాకు ఏమాత్రం లేదు. అందుకే మొదట చాలా తడబడ్డాను. ఈ సమస్తాన్ని సమన్వయ పరచుకుని, సృష్టికి నేను యథేచ్ఛగా శ్రీకారం చుట్టగల అవగాహనను నాకు ఆ పరమాత్మ ప్రసాదించాడు. సూర్యుడు, చంద్రుడు, అగ్ని, నక్షత్రాలు, గ్రహాలూ, చిన్న చుక్కల్లాగా ఈ లోకం అంతా పరమాత్మ కాంతిని అనుసరించి వెలుగుతుంది. ఈ సృష్టి అంతా భగవత్ సృష్టే. భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం అనే పంచభూతాల పుట్టుకకు కారణం ఆ వాసుదేవుడే! పద్నాలుగు లోకాలు ఆ శ్రీహరి నియమించినవే! సురలంతా ఆ దివ్య స్వరూపుడి శరీరం నుండి పుట్టినవారే! వేదాలు, యుగాలు, తపస్సులు, యోగాలు, విజ్ఞానం ఇవన్నీ నారాయణుడికి చెందినవే! సర్వాంతర్యామి, సర్వాత్ముడు, అన్నిటికీ సాక్షీభూతుడు ఆ పరమేశ్వరుడే! అతడి అనుగ్రహంతో మాత్రమే నేను సృష్టిస్తూ ఉంటాను'.

ఇంకా ఇలా చెప్పాడు బ్రహ్మ: 'ఆ పరమ దైవం మాయకు పాలకుడు. తన మాయ వల్ల, దైవ స్థానం వల్ల లభించిన కాలం, జీవుడు–అదృష్టం (కర్మ)–స్వభావం అనే మూడు అంశాలతో, వివిధ రకాలుగా సృష్టి చేయాలని సంకల్పించి ఆ పనికి పూనుకున్నాడు. ఆయన ఆశ్రయించిన తత్త్వం "మహత్తు". దానితో కాలాన్ని, గుణాలనూ మేళవించాడు. స్వభావానికి రూపం ఇచ్చి, దానిని సృష్టిగా మలచాడు. జీవుడి పుణ్య–పాప రూపమైన కర్మ (అదృష్టం) నుండి "జన్మ" ను కలిగించాడు. ఆ మహత్తత్త్వం రజోగుణం, సత్వగుణాలతో విస్తరించి, ఒక రూపం పొందింది. దానివల్ల తమోగుణం ప్రధానంగా కల "అహంకారం" ఏర్పడింది. ఇది పంచ మహాభూతాలు, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలతో కూడుకున్నది. అహంకారం, ద్రవ్యశక్తి కల "తామసం", క్రియాశక్తి కల "రాజసం", జ్ఞానశక్తి కల "సాత్త్వికం" అనే మూడు రూపాలుగా మార్పుచెందింది. ఈ మూడిట్లో పంచభూతాల సృష్టికి మూలం "తామస అహం". దీని వికృతి "ఆకాశం" గా ఏర్పడింది. దీని గుణం "శబ్దం". ఈశబ్దం చాలా సూక్ష్మరూపం కలిగి ఉంది'.

బ్రహ్మ కొనసాగిస్తూ ఇలా అన్నాడు: 'ఆకాశం నుండి "వాయువు" ఏర్పడుతుంది. ఆకాశంతో పొందిక వల్ల "శబ్దం", "స్పర్శ" అనే రెండు గుణాలు కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ప్రాణ రూపంలో ఉంటుంది. ఈ వాయువులో ఇంద్రియాల ఆరోగ్యం, మానసిక శక్తి, దేహపుష్టి ఉంటాయి. ఇవి ఓజస్సు, జీవశక్తి, బలం అనేవాటికి హేతువులై ప్రవర్తిల్లుతాయి. వాయువు నుండి "తేజస్సు" ఏర్పడుతుంది. రూపం, స్పర్శం, శబ్దం అనేవి దాని గుణాలు. తేజస్సు నుండి జలం ఏర్పడుతుంది. రసం, రూపం, స్పర్శం, శబ్దం అనేవి దీని గుణాలు. జాలం నుండి భూమ ఏర్పడుతుంది. గంధం, రసం, రూపం, స్పర్శం, శబ్దం అనే అయుదు దీని గుణాలు. వీటన్నిటికీ తామసాహంకారం మూలం. సాత్త్వికాహంకారం వికారానికి లోనైనప్పుడు "మనస్సు" పుట్టింది. దీని దైవం చంద్రుడు. అహం నుండే దిక్కులు, వాయువు, సూర్యుడు, వరుణుడు, అశ్వినీ దేవతలు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, మిత్రుడు, ప్రజాపతి అనే పదిమంది దేవతలు పుట్టారు'.

బ్రహ్మ ఇంకా కొనసాగించాడు. కొనసాగిస్తూ ఇలా అన్నాడు: 'రాజసాహంకారం తేజస్సుకు సంబంధించినది. దీన్నుండే పది ఇంద్రియాలు ఏర్పడ్డాయి. వీటికి మూలం పదిమంది సాత్త్వికాహంకార దేవతలు. త్వక్కుకు దిక్కు, నాలుకకు సూర్యుడు, ముక్కుకు అశ్వినీ దేవతలు, చేయికి అగ్ని, పాదానికి ఉపేంద్రుడు, గుదానికి మిత్రుడు, మర్మాంగానికి ప్రజాపతి దేవతలు. ప్రజ్ఞను పుట్టించే ఇంద్రియాలలో ఒకటి బుద్ధి. క్రియను పుట్టించే ఇంద్రియం ప్రాణం. ఇలాంటి పది జ్ఞానేంద్రియాలతో కూడిన పంచభూతాల, పంచేంద్రియాల, మనస్సుల గుణాలు అనే వస్తు సంచయం ఉన్న ఇవి విడి–విడిగా వేటికవే ఉండడం వల్ల బ్రహ్మాండపు శరీరాన్ని రూపొందించగల సామర్థ్యం లేకుండా పోయాయి. పంచభూతాల, పంచేంద్రియాల, మనస్సుల గుణాలతో, ప్రాకృతిక శక్తి ప్రేరేపణలతో, అన్నీ ఏకీకృతమైనాయి. ఇవి అన్నీ కలిసి చేతన–అచేతన రూప బ్రహ్మాండాన్ని సృజించేవి అయ్యాయి. అలా ఏర్పడ్డ బ్రహ్మాండం కోట్లాది సంవత్సరాలు నీళ్లలోనే ఉండిపోయింది. ఆ పరమాత్మ జీవం లేనిదాన్ని జీవవంతం చేశాడు. ఆ దివ్యాత్ముడు జీవరూపంలో చక్కగా చుట్టూ చుట్టుకుని ఉన్న నీళ్లలో పడివున్న బ్రహ్మాండంలో జొరబడి వాటిని బాగా విస్తరింప చేశాడు. ఆ తరువాత అందాన్ని బద్దలు చేసి బయటపడ్డాడు'.

నారదుడి ప్రశ్నకు జవాబు కొనసాగిస్తూ బ్రహ్మ ఇంకా ఇలా అన్నాడు. 'ఆ పరమేశ్వరుడు, ఈశుడు జగదాకారుడు. అనంతమైన బ్రహ్మాండాన్ని విపులమైన పద్నాలుగు లోకాలు (భువనాలు) గా చేశాడు. బహురూపాలు దాల్చిన ఆ పరమయోగి ఎన్నో పాదాలు, తొడలు, భుజాలు, ముఖాలు, నేత్రాలు, శిరస్సులు, నోసళ్ళు, చెవులతో కూడి ఉంటాడు. ఆయన సృష్టించిన భువనాలలో మీద ఉన్న ఏడు లోకాలు నడుము నుండి పైన ఉన్న శరీర భాగం. దిగువనుండి ఏడు భువనాలు విష్ణువుకు దిగువనున్న శరీర భాగం. ప్రపంచమే పరమాత్ముడి దేహం. ఆ పురుషుడి నోటి నుండి బ్రహ్మణకులం, చేతులనుండి క్షత్రియ కులం, తొడల నుండి వైశ్యకులం, పాదాల నుండి శూద్రకులం పుట్టాయని చెప్తుంటారు. ఆయన మొలచుట్టూ ప్రదేశం "భూలోకం". హృదయం "సువర్లోకం". ఎదురు రొమ్ము భాగం "మహర్లోకం". మెడ మూలం "జనలోకం", రెండు స్తనాలు "తపోలోకం", శిరోభాగం బ్రహ్మ నివసించే "సత్యలోకం", కటి భాగం "అతలం", తొడలు "విత లం", మోకాళ్లు "సుతలం", పిక్కలు "తలాతలం", చీల మండలం "మహాతలం", కాలి ముని వేళ్లు "రసాతలం", అరికాళ్లు "పాతాళం". ఈ విధంగా శ్రీ మహావిష్ణువు ఉర్ధ్వలోకాలలో వ్యాపించి ఉన్నాడు. అమరులు, అసురులు, మునులతో సహా నీళ్లలో, ఆకాశంలో, తిరిగే ప్రాణులు అంతా విష్ణుమయమే. బ్రహ్మాండం అంతా అతడి శరీరంలో 12 అంగుళాల ప్రమాణంలో పొందుపడి ఉంటుంది. అంతా ఆయనే'.

## శ్రీ మహాభాగవత కథ-21

బ్రహ్మ ఇంకా ఇలా చెప్పాడు: 'అచ్యుతుడు, బ్రహ్మాండం లోపల ఉంటూనే లోపలా, బయటా వెలుగులు నింపుతాడు. అలాంటి లోకాత్ముడి బొద్దు నుండి ఒక తామర పూవు పుట్టింది. దాని నుండి నేను (బ్రహ్మ) పుట్టాను. ఆ పరమాత్మ ఈ లోకాన్ని నిర్మించడం కొరకు ఒక మాయను సృష్టించాడు. ఆ మాయ వల్లే అతడు భగవంతుడయ్యాడు. ఆ విష్ణువు జగత్తే ఆత్మ కలవాడు. ప్రపంచానికి ఈశుడు. అతడు నియమించడాన్ని బట్టి నేను స్థావర జంగమాత్మకమైన ప్రాణులతో ఈ సృష్టి క్రమాన్ని విస్తరిస్తాను. విష్ణువు సుస్థితిని కలిగించి రక్షిస్తుంటాడు. శివుడు గిట్టింప చేస్తాడు. విష్ణువు సృష్టి, స్థితి, లయలనే మూడు శక్తులు కలిగి ఈ సమస్తానికీ తానె మూలభూతమై ఉన్నాడు. శ్రీమహావిష్ణువు అంతరంగాన్ని అనుసరించి ఈ ప్రపంచాన్ని, జీవులను సృష్టించడమే నా విధి. ఈ సమస్త ప్రపంచానికి ఆధారభూతమైనది కేవలం పరమమైన బ్రహ్మమే!'.

బ్రహ్మ ముగింపుగా మరికొన్ని విషయాలను చెప్పాడు నారదుడికి ఇలా: 'ఆదిపురుషుడి తొలి అవతారం నుండి కాలం, కర్మం, స్వభావం అనే మూడు శక్తులు పుట్టాయి. వీటిల్లో నుండి ప్రకృతి ఏర్పాటైంది. దాన్నుండి మహత్తు అనే తత్త్వం కలిగింది. దాన్నుండి పుట్టిన రాజసాహంకారం నుండి ఇంద్రియాలు, సాత్త్వికాహంకారం నుండి అధిష్టాన దేవతలు, తామసాహంకారం నుండి పంచభూతాలకు కారణమైన శబ్దం, స్పర్శం, రూపం, రసం, గంధం జనించాయి. వీటి నుండి ఆకాశం, గాలి, నిప్పు, నీరు, నేల అనే పంచభూతాలు ఉత్పన్నమయ్యాయి. వీటి నుండి జ్ఞానేంద్రియాలైన చర్మం, నేత్రం, చెవి, నాలుక, ముక్కుబీ కర్మేంద్రియాలైన మాట, చెయ్యి, కాలు, మలావయవం, మూత్రావయం, మనస్సు ఉదయించాయి. వీటన్నిటి నుండి ఆ విరాట్పురుషుడు జన్మించాడు తనకు తానే. అతడి నుండి ఈ లోకం పుట్టింది. దాంట్లో నుండి సత్త్వరజస్తమోగుణాత్మక రూపాలలో విష్ణువు, నేను, శివుడు పుట్టాం. అందులో నుండి సమస్త లోకం, అందులో జీవించే వారు పుట్టారు. ఇలాంటి విశ్వం మొదటి పుట్టుకను "మహత్తత్త్వ సృష్టి" అంటారు. రెండోది అండంతో కలిగిన సృష్టి. మూడోది సమస్త ప్రాణులకు చెందిన సృష్టి. అలా, ఆ పద్మాక్షుడి లీలావతారాలు అనంతం'.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## నాటి బాల్యపు గుర్తుల"గోళీలాట"




కథ చెప్పడం ఒక కళ. తను కథ చెప్పి, పిల్లల చేత కథాకథానంగా చెప్పించడం మరొక గొప్ప కళ .తను ఉపాధ్యాయుడుగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఒకవైపు పాఠాలు బోధిస్తూనే విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతకు పదును పెట్టి వారి చేత ఎన్నో రచనలను ఉపాధ్యాయులు చేస్తున్నారనేది నిస్సందేహం. అలాంటి కోవలోకి చెందిన బాల కథకులు బాల సాహిత్యానికి పెద్దన్న దిక్సూచి గరిపల్లి అశోక్ గారు. తను ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చెందిన కూడా, పిల్లలతో తన కున్న అనుబంధం, పిల్లలు చేసిన అల్లరి అనుభవ పాఠాలు , వారి ఆట పాటలు మదిలో భద్ర పరిచి పిల్లలతో తనకున్న అనుబంధాన్ని మరో సారి నెమరు వేసుకుంటూ, తరగతి గదిలో బడిలో జరిగిన సన్నివేశాలను చక్కటి కథల రూపంలో అందించడం ఆయనకు" కొట్టినపిండి". అశోక్ గారు రాసిన కథలన్నీ చదువుతుంటే ఆనాటి జ్ఞాపకాలు ఒకసారి మదిని ముసురుకుంటాయి అనడంలో సందేహం లేదు. ఒక్కసారిగా మనకు మనమే మన బాల్యంలోకి వెళ్ళిపోతాం. అలాంటి చక్కటి కథకులు అశోక్ గారు. వారి కలం నుండి జాలువారిన 11 కథల సంపుటి "గోళీలాట" "బఠాణీలు" కథలో ఒంటరిగా ఉన్నప్పుడు ఒకరే తినాలి. స్నేహితులతో ఉన్నప్పు డు, అందరితో కలిసి తినాలి అంటూ ఈ కథ లో ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకునే ధోరణి విద్యార్థుల్లో పెంపొందుతుందనే చక్కటి సందేశాన్ని గరిపల్లి అశోక్ చిత్రించడం చాలా బాగుంది . మరో కథ "పిప్పం మెంటు" . ఈ కథలో ఒకటే చాక్లెట్ ను ఇద్దరూ తీసుకోవాలని టీచర్ చెప్పినప్పుడు "కాకి ఎంగిలి" చేసి ఒకే చాక్లెట్ పంచుకోవడం విద్యార్థులకు పరస్పర సహకార భావం పెంపొందించేలా కథను చెప్పటం అభినందనీయం. పుస్తకాల్లో ఉన్నది మాత్రమే చదువు కాదని, అంతకు మించి బతుకు పాఠాలు మరెన్నో ఉంటాయని "ఎండ్రికాయలు బిచేప" కథలో తెలుసుకుంటాం. ఇది చక్కటి కథ. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య చక్కటి అనుబంధాన్ని తెలిపే మరో కథ "మక్క కంకులు".పిల్లలు ఆడే గోటీలతో లెక్కల మాస్టారు సురేష్ గణిత బోధన కు ఉపయోగించడం అతని సృజనాత్మకతకు నిదర్శనం. ఇలా ప్రతి చెప్పుకుంటు పోతే ప్రతి ఒక కథ ఆణిముత్యమే. అందుకే "గోళీలాట"కథల సంపుటి తప్పక చదవాల్సిందే. ఇందులో ఉన్న ప్రతి ఒక కథ మంచి సందేశాన్ని అందించింది. అంతే కాకుండా పెద్దలు పిల్లలూ చదవాల్సిన పుస్తకం. ఇలాంటి కథలు మరెన్నో అశోక్ సార్ కలం నుండి జాలువారాలని కోరుకుంటూ రచయిత గారికి అభినందనలు శుభాకాంక్షలు ."గోళీలాట" పుస్తకం ధర 80 రూపాయలు. ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా పిల్లల ఆట పాటలతో తీర్చి దిద్దారు.పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 52.

**పుస్తక ప్రతులకు: గరిపల్లి సరోజన, విఎల్ ఆర్ రెసిడెన్సీ, సిద్దిపేట**

**పుస్తక సమీక్షకులు: యాడవరం రేవంత్ గౌడ్ .
9441762105**

## పుస్తకాల తోటలో..26

**డా:అమ్మిన@77298 83223**

సహృదయ బాల సాహితీసేనాని, బాలసాహిత్యంలో కేంద్ర సాహిత్య పురస్కారం పొందిన వినమ్ర శీలి, డి .కె.చదువుల బాబు గారు నేటితరం బాలసాహితీ మూర్తుల్లో మేలి వరుసలో నిలుస్తారు, వీరు రాసిన పిల్లల కథా సంపుటి "పిల్లల స్వర్గం" లోని 26 కథలు నిత్యం మనం చూసే బాలల జీవితాలకు అద్దం పడతాయి. ఈ కథల్లోని సారం అటు పిల్లలే కాక, ఇటు తల్లిదండ్రులు జీర్ణం చేసుకోవాల్సిన అవసరం గురించి ఈ పుస్తకం గుర్తుచేస్తుంది.

నిత్యం పిల్లలతో మమేకమయ్యే చదువుల బాబు గారికి వారి మనస్తత్వం పూర్తిగా తెలుసు, అందుకే వారి మనసెరిగి వారికి అవసరమైన కథలను అందించారు ఆయన. ఈ కథల్లో చక్కని సందేశాలతో పాటు మంచి నీతి విలువైన యుక్తి మనం గమనించవచ్చు, కేవలం సాధారణ కథలేగాక గౌతమ బుద్ధుడు, రామకృష్ణ పరమహంస, వివేకానంద, వంటి మహనీయుల జీవితాల్లోని ఆదర్శనీయ సంఘటనలు చిన్న చిన్న కథలుగా ఇందులో పొందుపరిచారు, అలాగే కరోలిన్ హెర్షల్" వంటి సాధారణ వంటలక్క తనదైన ఆత్మవిశ్వాసంతో సాధన చేసి ప్రసిద్ధ మహిళా ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి, మూడు నక్షత్ర మండలాలు, 8 తోకచుక్కలు, కనుగొన్న స్ఫూర్తి కథ మనం ఇందులో చదవచ్చును.

ఇక కథల యొక్క గొప్పతనం వివరిస్తూ నేటి తరం పిల్లలకు వాటి అవసరం ఎంతవరకు ఉందో కళ్ళకు కట్టిన కథ "పిల్లల స్వర్గం", పిల్లలు అంటే కేవలం చదువులు మార్కులకు మాత్రమే పరిమితం అన్న ఆలోచన సరైంది కాదు అనే విషయాన్ని ఈ కథలో వాస్తవ చిత్రణ చేసారు రచయిత చదువుల బాబు.

మనిషి యొక్క లోపాలు అన్నిటికన్నా పెద్ద లోపం కోపం అనే విష యాన్ని చక్కని హాస్యం కలగలిపి అందించిన కథ శనగ బుడ్డోడు ఐక్యతలోని ఆనందాన్ని ఆవిష్కరిస్తూ... మనిషికి శత్రు శేషం పనికిరాదనే మంచి విషయాన్ని ఆసక్తికరంగా చెప్పిన కథ "అనుభవసారం" కనిపించని దేవుళ్ళ గురించి కన్నా..,.. కని పించే దైవాలైన తల్లిదండ్రులను గౌరవించి ఆదరించడం ప్రతి మనిషి కర్తవ్యం, అంటూ అందరి ప్రధాన పనిని గుర్తుచేసిన మంచి కథ "ప్రత్యక్ష దైవాలు", అందరూ ఒకసారి చదివి తీరాలి.





ఏ ఆవిష్కరణ అయినా దాని ఫలితాలు ప్రయోజనాలు అందరికీ అందిన నాడే దాని విలువ పెరుగుతుంది లక్ష్యం నెరవేరుతుంది అనే మంచి నీతిని పంచిన చక్కని కథ "అర్హత" అదేవిధంగా నిజం నిప్పులాంటిది అనే సత్యం చాటిన చక్కని కథ "నిజం" అక్క తమ్ముడు తాము చెప్పిన అబద్ధాన్ని వాళ్ళ హెడ్మాస్టర్ ఎలా కనిపెట్టారో తెలుసుకోవాలంటే ఈ కథ చదవాల్సిందే!!

పోటీలలో పాల్గొనే విద్యార్థుల్లో ఉండే సాధారణ బిడియం పోగొట్టడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామయ్య గారు చెప్పిన నోబెల్ బహుమతి నేపథ్య కథ విద్యార్థుల్లో ఎలా ప్రేరణ కలిగించిందో తెలియాలి అంటే "అవకాశం" కథ చదవాలి, కథల్లో ఎంతో ఆసక్తి చదివించే గుణం ఉన్నట్లే కథల పేర్లు కూడా అంతే ఆసక్తి దయకంగా ఉన్నాయి, "అభిరుచులు ఆలోచనలు" "గెలుపు ఓటమి" "ఆచారాలు ఆంతర్యాలు" మొదలైన కథలు ఈ వరుసలో ఉన్నాయి ఈ చక్కని కథల పుస్తకం ప్రతి ఒక్కరు తప్పక చదివి తీరాలి.

**పిల్లల స్వర్గం (కథా సంపుటి) రచన: డి . కె.చదువుల బాబు, పేజీలు: 80, వెల: 40/– రూ, ప్రతులకు: రచయిత సెల్: 94407 03716.**

## పక్షి రెక్కలు విరిచిందెవరు..!!



అడవిలో ఎర్రని గాయాలు
గుండె చుట్టూ విచ్చుకత్తులు
ఊపిరి పోకముందే
ఎన్ కౌంటర్ స్టేట్ మెంట్ ను
తయారు చేశారు!
పచ్చనాకు సాక్షిగా
సమాధానం చెప్పండి!?
పక్షి రెక్కలు విరిచిందెవరు
పచ్చని గోండు గుడిసెల్ని
కాల్చి బూడద చేస్తుందెవరు!?
జనంలోకి రమ్మని
దండకారణ్యం గంగులూరు
ములుగు అబూజ్ మడ్
గరియబందులో
రక్తపుటేరులూ పారిస్తున్నదెవరు..!?
ఎదీ.!? నా ఇష్టపూల సుగంధం!
నెత్తుటీ కమురు వాసన విస్తుంది
ఏది..!?
నా పెద్ద అడవి తేనెతుట్టీ
అయ్యో!
ఖాళీ తూటాల నెలవయ్యిందే!
బేతాళుడా..!
వాణ్ణి ప్రశ్నలడగకు
చెప్పలేని జవాబుకు
వాడి శిరస్సు
వేలసార్లు బద్దలవ్వాలి!
ఒదిగి ఒదిగి ఉందనే కదూ!
ఆకురాలు కాలాల్ని
ఆకురాయి పై పదును పెట్టి
ఇదిగో విరగగాసిందని
అడవినంతా అదిమి అదిమి
అడవినంతా గిదిమి గెదిమి
చిదిమి చిదిమి
చిందర వందర చేస్తున్నారు..!
మోదుగు పూలవనమిప్పుడు
ఎత్తి పట్టిన యుద్ధ కేతనం
నెత్తుటీ స్వాగతమిస్తుంది
ఆ వీరుల గుండెలిప్పుడు
రెపరెలాడే
అరుణ పతకాలవుతాయి
"కానీ అంతా" నిశ్శబ్దమే...!!

**శోభరమేష్ 8978656327**


## జాగ్రత్త నేస్తమా...!!



నచ్చిన ప్రతిదీ
నాకు కావాలని కలగనకు
ఎవరో ఇచ్చిన
దేనికొరకైనా ఆశపడకు
అత్యాశతో వ్యసనపడకు
దురాశతో దుఃఖపడకు
తృప్తిలేని జీవితాన్ని కోరుకోకు
అసంతృప్తిగా జీవించకు
స్వార్థంతో చిదిగిపోకు
అహంతో అలసిపోకు
అహంకారంతో కుసించిపోకు
అత్యభిమానంతో
అత్యుత్సాహం కురిపించకు
ఆత్మాభిమానం దెబ్బతినే
రోజాకటొస్తే అసలు సహించకు
భరించేకొద్దీ బట్టబయలు
చేస్తుందిలోకం జాగ్రత్త నేస్తమా...!!

**వాని జ్యోత్స్న
9866843005**

## సమాజాన్ని మేల్కొలిపే 'అలికిడి'




యువ కవి కార్తీక రాజు చేసిన 'అలికిడి' సరళమైన పదాల పొందిక. ఇందులోది వచ్చే తరానికి కూడా సులభంగా అర్థమయ్యే భాష. దీనిలోని 63 కవితల్లో తన జీవితం, తను బ్రతుకుతున్న సమాజం, ఆ సమాజంతో తన సంభాషణ స్పష్టంగా కనబడుతాయి. ఇందులో వచన కవిత ప్రక్రియ ద్వారా తనలోని ఉద్వేగాలన్నిటిని పంచుకున్నాడు. చాలా వరకు తను చెప్పాలనుకున్న ప్రతీ అంశాన్ని సూటిగా కథ చెప్పినట్టుగా చెప్పాడు.

కార్తీక రాజు ఎంచుకున్న అంశాలు కూడా ఏదో ఒక కోవకి చెందినట్టు కాకుండా ఉన్నా యి. అన్నిటినీ అంటే 2015 నుండి 2020 వరకు జరిగిన ఘటనలకు స్పందనలుగా రాసినవిబీ ఇంకా ఎప్పటికీ మాట్లాడుకునే అంశాలైన రైతులు, మహిళలు , పర్యావరణం, కుల పీడనల వంటి వాటి గురించి రాసినవిబీ దుర్మార్గాలకు కారణమైన ప్రభుత్వ తీరు పైన నిరసనగా రాసినవిబీ నిర్బంధానికి వ్యతిరేకంగా ఉద్యమక్షరాలను ఝులిపిస్తూ రాసినవి... ఇలా ఎన్నో ఇందులో పొందుపర్చాడు.

**"సాహిత్యం...ఉద్యమం.../ఈ రెండూ/ఎప్పుడో.. ఎప్పుడో... నా రక్తంలో పేరుకుపోయాయి / నా నరనరాన ఇంకుకుపోయాయి/ అవి నా నుండి దూరమయ్యాయంటే/ నేను వాటి నుండి దూరమయ్యానంటే / ఒక్కటే అర్థం... / నన్నీ భూతల్లి తన ఒడిలోకి తీసుకుని / తన కొంగు కింద దాచుకుని పాలిస్తోందని...**"'ఒక్కటే అర్థం' శీర్షికతో రాసిన పై చిన్న కవిత ఒక్కటి చాలు తను ఎంత కమిట్మెంట్ తో కవిత్వం రాస్తున్నాడో అర్థం కావడానికి.

**"స్వరపేటిక పగిలిపోయేంతగా పాడైనా / ఎదుట నిలుచొనున్న గుండెలను / ఎంతోకొంతైనా చలింపజేయాలన్న / అంతులేని ఆరాటమైతే ఉందీ గుండెకు!!"**ఈ తరానికి తను వినిపించాలనుకున్న ది ఏంటో, చేర్చాల్సింది చేర్చడానికి తన ప్రయత్నం ఎంతో 'అంతులేని ఆరాటం' పేరిట రాసిన కవితలోని పై పంక్తులు చదివితే చాలు తెలుస్తోంది. కార్తీక రాజుకు సాహిత్యం పట్ల కేవలం అభిరుచి మాత్రమే కాదు, సాహిత్యంతో సమాజాన్ని మేల్కొల్పాలన్న బలమైన తపన ఉంది.

**"పదునైన వాక్యాలతో నిండిన /నా డైరీలోని కాగితాలకు రెక్కలు తొడిగి పంపుతున్నాను / ఈ ప్రపంచం మీదికి../ ఎగురుతూ వస్తున్నాయి చూడండి.. పక్షుల్లా "** అంటున్న కార్తీక రాజు పక్షులుగా చేసి పంపిస్తున్న వాక్యాలను అక్కున చేర్చుకుందాం. వాటితో మనసు విప్పి కాసేపు మాట్లాడుదాం. తిరిగి మళ్ళీ మనమో వాక్యాన్ని పేర్చి, తన భావాలను బల పరుద్దాం. సమాజాన్ని రేపటి కన్నులతో కలగందాం.

**సమీక్షకులు :
అమృత రాజు , 9505094032**

# ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు




శుక్రవారం ముంబైలో జరిగిన సమావేశంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలలకు బ్యాంక్ ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.ఎన్ఐఎం వద్ద 3.93%, నికర ఎన్పిఏ 0.68%, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70%, క్యాపిటల్ అడిక్వసీ రేషియో 16.46% సిఏసిపి వద్ద 35% మరియు లిక్విడిటీ కవరేజీ నిష్పత్తి 118% వద్ద బ్యాంక్ పనితీరు మరియు తగినంత పనితీరును నొక్కి చెబుతున్నాయి. బ్యాంక్ మరియు ఇండస్‌ఇండ్ మార్కెటింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం చిన్న టిక్కెట్ రుణాలను రూపొందించడంలో పాల్గొన్న బ్యాంక్ యొక్క వ్యాపార కరస్పాండెంట్ పూర్తి యాజమా న్యంలోని అనుబంధ సంస్థ, భారత్ ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ లిమిటెడ్ క్క ఆర్థిక ఫలితాలు బ్యాంక్ ఆర్థిక ఫలితాలలో ఉన్నాయి.

## ఎన్ఎక్స్ ప్లోరర్ కార్నివాల్‌లో గ్రామీణ విద్యార్థుల శాస్త్రీయ నైపుణ్యం




ఖమ్మం : షెల్ ఇండియా మద్దతుతో మరియు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి స్మైల్ ఫౌండేషన్, ఖమ్మంలో ఎన్ఎక్స్ కార్నర్ కార్నివాల్ను నిర్వహించింది. గ్రామీణ పాఠశాలల విద్యార్థులు తమ శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాలనే లక్ష్యంతో ఈ కార్నివాల్ను రోజంతా నిర్వహించారు.క్టర్ పి. శ్రీజ, ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్ శర్మ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఆదర్శప్రాయమైన పనికి స్మైల్ ఫౌండేషన్ ను అభినందిస్తున్నాను. విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత, అంకితభావం మరియు అభిరుచి నిజంగా అత్యద్భుతంగా ఉన్నాయి. శాస్త్రీయ అన్వేషణ మరియు ఆవిష్కరణల ఆనందాన్ని వేడుక జరుపుకోవడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. అభివృద్ధి చేసిన నమూనాలు, ప్రదర్శనలు మరియు ప్రయోగాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ గొప్ప ప్రదర్శన చేయటంలో చేసిన గొప్ప ప్రయత్నాలు విద్యార్థుల ప్రదర్శనలలో స్పష్టంగా కనిపించాయి, వారు వాటిని ప్రదర్శించేటప్పుడు అపారమైన విశ్వాసం, ఆవిష్కరణ, జ్ఞానం మరియు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు అని అన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆర్థిక ఫలితాలు




గురుగ్రామ్ భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయినటువటువంటి ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్త న మూడో త్రైమాసికానికి ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికానికి ఆర్థిక ఫలితాలను వెల్లడిస్తున్నట్లు ప్రకటించింది - రెవెన్యూ: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛ 11,539 మిలియన్ల కన్సాలిటేడెట్ రెవెన్యూను సాధించింది. గతేడాది ఇదే సమయంలో ఛ 10,115 మిలియన్ల రెవెన్యూ సాధించింది. గతంలో పోలిస్తే... ఇప్పుడు ఇది 14.1% వృద్ధిని సూచిస్తుంది. వడ్డీ, పన్నులు, తరుగుదల మరియు రుణ విమోచనకు ముందు కంపెనీ ఆదాయాలు ఛ 1,478 మిలియన్లకు చేరుకున్నాయి. ఇది 2024 మూడో త్రైమాసికంలో 1,276 మిలియన్ల నుండి 15.8% పెరుగుదల సాధించింది. - ఇక పన్నుల తర్వాతి లాభాన్ని మనం ఒక్కసారి లెక్కచూస్తే... పన్నుల తర్వాతి లాభం 27.3% పెరిగి ఛ 1,021 మిలియన్లకు చేరుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఛ 802 మిలియన్లతో పోలిస్తే. కన్సాలిటేడ్ చేయబడింది.

## రా మ్యాంగో చిల్డ్రన్ ఆఫ్ ది నైట్ కలెక్షన్‌లో అనన్య పాండే



బాలీవుడ్ నటి అనన్య పాండే బ్రాండ్ యొక్క చిల్డ్రన్ ఆఫ్ ది నైట్ కలెక్షన్ నుండి రా మ్యాంగో జేన్ వారణాసి సిల్క్ బ్రోకేడ్ చీరలో స్టన్ చేసింది. సొగసైన భాగం చక్కటి హస్తకళ మరియు విలక్షణమైన రూపకల్పనకు బ్రాండ్ యొక్క అంకితభావాన్ని కలిగి ఉంటుంది.జేన్ వారణాసి సిల్క్ బ్రోకేడ్ చీర ఇ రా మ్యాంగోస్ హైదరాబాద్ స్టోర్లో అందుబాటులో ఉంది.

## తల్లిదండ్రులకు పన్ను ప్రయోజనాలు



పాత పన్ను విధానంలో 80 సిసిడి 1(బి) కింద అర్హత కలిగిన పెట్టుబడిగా ఎన్పిఎస్ వాత్సల్యను చేర్చడం సానుకూలం. ఎన్పిఎస్ వాత్సల్యకు సహకరించడం ద్వారా తల్లిదండ్రులు పొందే పన్ను ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇది ఎన్పిఎస్ వాత్సల్య స్వీకరణను వేగవంతం చేయాలి. పిల్లల కోసం దీర్ఘకాలిక కార్పస్ను నిర్మించే ప్రయాణాన్ని ప్రారంభించండన్నారు. హెచ్డిఎఫ్సి పెన్షన్ సిఈఓ శ్రీరామ్ అయ్యర్ కోట్.

## ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం



రూ. 250 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న ఎంటిటీల తప్పనిసరి ఆన్బోర్డింగ్తో నవంబర్ 2024తో పాటు సవరించిన ఎం ఎస్ఎంఈ ఎంఎస్ఎంఈ నిర్వచనం కలయిక ఎంఎస్ఎంఈ ల కోసం సమర్థవంతమైన నగదు ప్రవాహ నిర్వహణను అన్లాక్ చేస్తుంది, వాటిని కొత్త ఎత్తులకు చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ చర్య వారి నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రూ. 250 - 500 కోట్ల మధ్య టర్నోవర్ పరిధి కలిగిన 7000+ ఎంటిటీలున్నాయని ఇన్వాయిస్మార్ట్ ఎండి - సిఈఓ ప్రకాష్ శంకరన్ అన్నారు.

## అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్న కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ




హైదరాబాద్ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తన విజయవాడ మరియు హైదరాబాద్ క్యాంపస్లలో 202526 విద్యా సంవత్సరానికి అధికారికంగా అడ్మిషన్లను ప్రారంభించింది, ఇది అనేక రకాల అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్లను అందిస్తోంది. కాబోయే విద్యార్థులు యూనివర్సిటీ అధికారిక అడ్మిషన్ల పోర్టల్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.
రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా డిజిటల్, అతుకులు లేని అనుభవాన్ని అందిస్తుంది మరియు ఛ1,000 తిరిగి చెల్లించబడని దరఖాస్తు రుసుము అవసరం. కరస్పాండెన్స్ కోసం అభ్యర్థులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఇమెయిల్ ఐడిని అందించాలి మరియు దరఖాస్తుదారులు కూడా అర్హులు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారులు ప్రోగ్రామ్ ప్రాధాన్యతలను సూచించవచ్చు, తుది కేటాయింపు కౌన్సెలింగ్ సమయంలో చేయబడుతుంది. ప్రవేశ పరీక్ష తేదీలు, కౌన్సెలింగ్ షెడ్యూల్లు మరియు కోర్సు ప్రారంభ వివరాలు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తాయి.
బిటెక్ ప్రోగ్రామ్ల కోసం కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష బిటెక్ లాటరల్ ఎంట్రీ కోసం కెఎల్ ఈసెట్ మరియు మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ల కోసం తో సహా వివిధ ప్రోగ్రామ్లకు అడ్మిషన్లు ప్రవేశ పరీక్షల ద్వారా నిర్వహించబడతాయి. ఇతర విభాగాలకు, వ్యక్తిగత ఇంటర్వ్యూ తర్వాత మెరిట్ స్కోర్ల ఆధారంగా ప్రవేశం ఉంటుంది.

# కిస్నా డైమండ్ జ్యువెలరీ రక్తదాన శిబిరం




హైదరాబాద్ : ఆభరణాల పరిశ్రమలో విశ్వసనీయ సంస్థ, కిస్నా డైమండ్ జ్యువెలరీ, దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా శరత్ సిటీ మాల్లో తమ స్టోర్ 2వ వార్షికోత్సవాన్ని మరియు ఇనార్బిట్ మాల్లో 1వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది.
కిస్నా డైమండ్ జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మరియు కిస్నా డైమండ్ జ్యువెలరీ డైరెక్టర్ శ్రీ పరాగ్ షా దార్శనికతతో మార్గనిర్దేశం చేయబడిన ఈ కార్యక్రమం, సమాజానికి తిరిగి ఇవ్వడం మరియు నగరంలోని గొప్ప కారణాలకు మద్దతు ఇవ్వడం పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఏఓఎం సంతోష్ డెకోడా, ప్రియేష్ గమోత్, రెండు మాల్ మేనేజ్మెంట్ బృందాల ప్రతినిధులు మరియు రోటరీ చల్లా బ్లడ్ బ్యాంక్ బృందం సమక్షంలో రక్తదాన శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ప్రస్తుతం హైదరాబాద్లో నాలుగు దుకాణాలను నిర్వహిస్తున్న కిస్నా డైమండ్ జ్యువెలరీ, ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య సంరక్షణ ప్రయత్నాలకు తోడ్పడటం మరియు ప్రాణాలను కాపాడే విరాళాలలో పాల్గొనేలా ఎక్కువ మందిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ సందర్భంగా ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ, కిస్నాలో, మేము మా వ్యాపార మైలురాళ్లను జరుపుకోవడమే కాకుండా, మా విజయాన్ని సమాజంతో పంచుకోవడంను విశ్వసిస్తుంటాం . రక్తదాన శిబిరాలను నిర్వహించడం అనేది మార్పు తీసుకురావడానికి ఒక చిన్న, కానీ ముఖ్యమైన మార్గం. ఈ కార్యక్రమంకు మద్దతు ఇచ్చిన దాతలు మరియు మా భాగస్వాములందరికీ మేము కృతజ్ఞతలు తెలువుతున్నాము అని అన్నారు పరాగ్ షా మాట్లాడుతూ, కార్పొరేట్ బాధ్యత కిస్నా విలువలకు కేంద్రంగా ఉంది. సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని సృష్టించడమే మా లక్ష్యం, మరియు ఈ రక్తదాన కార్యక్రమం మా సమాజ శ్రేయస్సు పట్ల మా నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.

## మహిళల ఆరోగ్య అవగాహనలో క్రికెట్ ఐకాన్ ధోనీ-నమితా థాపర్



క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనీ మరియు ఎమ్క్యూర్ ఫార్మా యొక్క హోల్-టైమ్ డైరెక్టర్ నమితా థాపర్ మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అత్యవసర అవసరాన్ని హైలైట్ చేయడానికి శక్తివంతమైన సంభాషణలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యంపై నమిత తన పోడ్కాస్ట్లో భాగస్వామ్యం చేసిన వీడియో, అన్కండీషన్ యువర్సెల్ఫ్ విత్ నమిత, మహిళలు కుటుంబానికి ప్రధానమైనప్పటికీ, తరచుగా వారి ఆరోగ్యాన్ని ఎలా నిర్లక్ష్యం చేస్తారో మరియు అపహాస్యం చేస్తారో హైలైట్ చేస్తుంది. స్త్రీల ఆరోగ్యం గురించి విస్మరించాల్సిన మరియు బహిరంగ సంభాషణ చేయవలసిన అవసరాన్ని ఈ వీడియో నొక్కి చెబుతుంది, తిరస్కరణ వైఖరుల నుండి వైదొలగాలని వాదిస్తూ మరియు మహిళలు తమ ఆరోగ్య సమస్యల గురించి గళం విప్పేలా ప్రోత్సహిస్తుంది.
నిష్కపటమైన సంభాషణలో, నమిత తనకు మరియు సాక్షి (అతని భార్య) యొక్క హిమోగ్లోబిన్ స్థాయిలు మీకు తెలుసా అని అడుగుతూ ధోనిపై గూగ్లీ విసిరింది. ఈ విషయంపై దృష్టి సారించిన ధోనీ తనకు ఎలాంటి ఆలోచన లేదని అంగీకరించాడు. నమిత మరియు ధోనీ ఇద్దరూ కుటుంబానికి కేంద్రబిందువుగా ఉన్నప్పటికీ మరియు ప్రతి ఒక్కరినీ జాగ్రత్తగా చూసుకుంటున్నప్పటికీ, మహిళలు తరచుగా తమ స్వంత ఆరోగ్యాన్ని విస్మరిస్తారు.
మహిళలు తమ సొంత ఆరోగ్యం గురించి మాట్లాడినప్పుడు, కుటుంబ సభ్యులు తిరస్కరించవచ్చు. ధోనీ ఇలా పేర్కొన్నాడు, 'యే సాధారణ హై' వంటి వెక్కిరించే వ్యాఖ్యలను తాదాత్మ్యం మరియు చర్యతో భర్తీ చేయాలి. మహిళలు తప్పక వినాలి మరియు మద్దతు ఇవ్వాలి, తొలగించకూడదు. స్త్రీ సమస్యల పట్ల అవహేళన వ్యాఖ్యలు లేదా ఉదాసీన వైఖరి లేకుండా, సంస్కృతి కోసం వాదిస్తూ, ఈ మార్పును తీసుకురావడంలో పురుషులు మరియు మహిళలు సమాన పాత్ర పోషించాలని ఆయన నొక్కి చెప్పారు. మహిళలు తమ ఆరోగ్యం గురించి బహిరంగంగా మాట్లాడటమే కాకుండా, రెగ్యులర్ హెల్త్ చెకప్ మరియు సకాలంలో చికిత్సను ఎంచుకోవడం వంటి సకాలంలో చర్యలు తీసుకోవాలని కూడా మనం ప్రోత్సహించాలి. ధోని సరళమైన మరియు శక్తివంతమైన సందేశంతో వీడియోను సముచితంగా ముగించాడు: ఆరోగ్యమే సంపద. కొంత సౌకర్యాన్ని త్యాగం చేయండి, మీకు కొంత సమయం ఇవ్వండి మరియు మీ ఆరోగ్యం కోసం పెట్టుబడి పెట్టండి; ఇది మంచి డివిడెండ్లను చెల్లిస్తుంది.

## యమహా ఆర్3 ఎంటి-03 ధరల సవరణ



ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్, దాని కస్టమర్-కేంద్రీకృత విధానానికి అనుగుణంగా మరియు ప్రీమియం మోటార్సైకిళ్లకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి, దాని ఫ్లాగ్షిప్ మోడళ్లు -యమహాఆర్3 ఎంటి-03 లపై రూ 1.10 లక్షల వరకు తగ్గింపును ప్రకటించింది, ఇది ఫిబ్రవరి 1, 2025 నుండి అమలులోకి వస్తుంది. ఈ మోడల్లు, వాటి అత్యుత్తమ పనితీరు మరియు యమహా సిగ్నేచర్ రేసింగ్ డిఎన్ఏ , ఇప్పుడు సాటిలేని ధరలకు అందుబాటులో ఉన్నాయి. యమహా ప్రపంచవ్యాప్తంగా 3 వారసత్వం యొక్క దశాబ్దాన్ని జరుపుకుంటున్నందున, ఈ ధరల సవరణ దాని కస్టమర్లు మరియు ప్రీమియం మోటార్సైకిల్ విభాగం పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను బలపరుస్తుంది.
యమహా ఆర్ 3 ధర ఇప్పుడు రూ 3,59,900 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) వద్ద ఐకాన్ బ్లూ మరియు యమహా బ్లాక్ కలర్ ఎంపికల్లో అందుబాటులో ఉంది. అదే సమయంలో,ఎంటి -03, దాని బోల్డ్ డిజైన్ మరియు స్ట్రీట్ పర్ఫార్మెన్స్తో, రూ 3,49,900 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ధరతో మరియు మిడ్నైట్ సియాన్ మరియు మిడ్నైట్ బ్లాక్ కలర్ ఎంపికల్లో అందుబాటులో ఉంది.
యమహా ఎంటి-03, హైపర్-నేక్డ్ స్ట్రీట్ఫైటర్, దాని దూకుడు స్టైలింగ్ మరియు టార్క్-ఫోకస్డ్ పనితీరుతో ప్రత్యేకంగా నిలుస్తుంది. చురుకుదనం మరియు రోజువారీ వినియోగం కోసం రూపొందించబడింది, ఇది నిటారుగా ఉండే రైడింగ్ పొజిషన్, ట్విన్-ఐ ఎల్ఈడి హెడ్లైట్లు మరియు మాస్-ఫార్వర్డ్ బాడీవర్క్ దాని బోల్డ్ క్యారెక్టర్ను హైలైట్ చేస్తుంది. ఆర్3 మాదిరిగానే, ఎంటి -03 కూడా అదే 321 సిసిఇంజిన్తో ఆధారితమైనది, ఇది ఉత్తేజకరమైన యాక్సిలరేషన్ మరియు మృదువైన పనితీరును నిర్ధారిస్తుంది, అయితే దాని కాంపాక్ట్ డిజైన్ మరియు మోనో-క్రాస్ వెనుక సస్పెన్షన్ నగర ట్రాఫిక్లో సులభమైన నియంత్రణ మరియు అధిక స్థాయిలో అనుకూలతను అందిస్తుంది

## చేతులు కలిపిన రీ సస్టెయినబిలిటీ అండ్ రీసైక్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్తి సర్క్యులారిటీ లిమిటెడ్



ముంబై: రీ సస్టెయినబిలిటీ కంపెనీ లో భాగమైన రీ సస్టెయినబిలిటీ అండ్ రీసైక్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు స్పెషాలిటీ కెమికల్స్ విభాగంలో పేరొందిన ఆర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ పూర్తి అనుబంధ సంస్థ ఆర్తి సర్క్యులారిటీ లిమిటెడ్ కలిసి జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసేందుకు చేతులు కలిపాయి. ప్లాస్టిక్ వనరుల రికవరీ మరియు పర్యావరణహిత వనరుల నిర్వహణ విధానాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే దిశగా భారతదేశవ్యాప్తంగా ప్లాస్టిక్ మెటీరియల్స్ రీసైక్లింగ్ ఫెసిలిటీలను అభివృద్ధి చేసే క్రమంలో భారత్లో ఈ తరహాలో ఇదే తొలి జాయింట్ వెంచర్గా నిలవనుంది.
ప్రాథమికంగా రూ. 100 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్లో ఏర్పాటు చేసే తొలి కేంద్రంలో, ప్లాస్టిక్స్ సహా వివిధ వ్యర్థాల నుంచి వనరులను వెలికి తీసి, రీసైక్లింగ్ చేయడంపై పీఎంఆర్ఎఫ్లు ప్రధానంగా దృష్టి పెడతాయి. అంతిమంగా ముడి సరుకుగా, ఇంధనాలుగా లేదా రీసైకిల్డ్ పాలిమర్ ఫీడ్స్టాక్గా ఉపయోగపడే అడ్వాన్స్డ్ సర్క్యులర్ మెటీరియల్స్ (ఏసీఎం) ఉత్పత్తి చేయడమనేది ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. 2030 నాటికి రోజుకు కనీసం సుమారు 500 టన్నుల వనరుల రికవరీ సామర్థ్యాన్ని సాధించాలని భాగస్వామ్యం నిర్దేశించుకుంది. అలాగే మెటీరియల్ మరియు శక్తి సర్క్యులారిటీని గరిష్ట స్థాయిలో మెరుగుపర్చే దిశగా, నిర్దేశించుకుంది.
పర్యావరణహితంగా వనరులను నిర్వహించే దిశగా సాగుతున్న మా ప్రస్థానంలో ఈ భాగస్వామ్యం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. వ్యర్థాల నిర్వహణ మరియు వనరుల రికవరీకి సంబంధించి మాకున్న అపార అనుభవం మరియు ఆర్తి ఇండస్ట్రీస్ యొక్క సుసంపన్నమైన వారసత్వం అలాగే స్పెషాలిటీ కెమికల్స్ తయారీలో ఆ సంస్థకున్న 40 ఏళ్ల అనుభవం ఈ భాగస్వామ్య ఒప్పందానికి దన్నుగా నిలవనున్నాయి. క్రిటికల్ వ్యర్థాల సవాళ్లను పరిష్కరించే అధునాతన మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మాకు తోడ్పడనున్నాయి. అత్యాధునిక టెక్నాలజీలు మరియు పర్యావరణహిత విధానాలను ఉపయోగించడం ద్వారా వనరులను సమర్థంగా నిర్వహించుకోవడం మరియు సర్క్యులారిటీ తోడ్పాటుతో పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలను తగ్గించి, ఆర్థిక వృద్ధిని పెంపొందించే పటిష్టమైన వ్యవస్థను సృష్టించాలనేది మా లక్ష్యం. భారత్లోను, ఇతర ప్రాంతాల్లోనూ సుస్థిర అభివృద్ధికి సంబంధించి మేము సమష్టిగా కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాం అని రీ సస్టెయినబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో మసూద్ మాలిక్ తెలిపారు.

## జనవరి 2025లో టివిఎస్ విక్రయాలు 17% వృద్ధి




బెంగళూరు : టివిఎస్ మోటార్ కంపెనీ 2024 జనవరి నెలలో 339,513 యూనిట్ల నుండి 17% వృద్ధితో 2025 జనవరిలో 397,623 యూనిట్ల నెలవారీ విక్రయాలను నమోదు చేసింది. మొత్తం ద్విచక్ర వాహనాలు 18% వృద్ధిని నమోదు చేశాయి, జనవరి 2024లో అమ్మకాలు 329,937 యూనిట్ల నుండి 2025 జనవరిలో 387,671 యూనిట్లకు పెరిగాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాలు 10% వృద్ధిని నమోదు చేశాయి, జనవరి 2024లో 268,233 యూనిట్ల నుండి జనవరి 29324లో 820 యూనిట్లకు పెరిగాయి. జనవరి 2024లో అమ్మకాలు 155,611 యూనిట్ల నుండి జనవరి 2025లో 174,388 యూనిట్లకు పెరగడంతో మోటార్సైకిల్ 12% వృద్ధిని నమోదు చేసింది. జనవరి 2024లో 132,290
జనవరి 2025లో ఎన్ ఎం డిసి అత్యుత్తమ ఉత్పత్తి నమోదు
ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్ ఎం డిసి జనవరి 2025లో 5.10 మిలియన్ టన్నుల ఉత్పత్తి మరియు 4.48 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజాన్ని విక్రయించింది.
ఈ బలమైన పనితీరు రాబోయే సంవత్సరానికి సానుకూల దృక్పథాన్ని నిర్దేశిస్తుంది. ఎన్ ఎం డిసి రాబోయే ఆర్థిక సంవత్సరంలో రికార్డ్ వాల్యూమ్లను సాధించడంపై దృష్టి సారించినందున, జనవరి 2025 వరకు సంచిత ఉత్పత్తి మరియు అమ్మకాలు వరుసగా 35.87 ఎంఎన్టి మరియు 36.22 ఎంఎన్టి వద్ద ఉన్నాయి.
జనవరి 2025లో ఉత్పత్తి పనితీరు గత సంవత్సరం తో పోలిస్తే 12.33% పెరిగింది, ఇది 5.10 ఎన్ఎంటి కి చేరుకుంది, ఇది ప్రారంభం నుండి జనవరి నెలలో అత్యుత్తమ ఉత్పత్తి. ఈ సంవత్సరం యొక్క గొప్ప ప్రారంభం, పెరుగుతున్న ఖనిజ డిమాండ్ను తీర్చడానికి, దేశం యొక్క పారిశ్రామిక ఆకాంక్షలను మరింతగా పెంచడానికి మరియు భారతదేశం యొక్క స్వావలంబన దిశగా ప్రయాణానికి దోహదం చేయడానికి ఎన్ఎండిసి నిబద్ధతను నొక్కి చెబుతుంది.
సిఎండి అదనపు ఛార్జ్ అమితవ ముఖర్జీ మాట్లాడుతూ, ఎన్ఎండిసి ఉత్పత్తి మరియు డిస్పాచ్ పనితీరు ప్రారంభమైనప్పటి నుండి జనవరి నెలలో అత్యధికంగా ఉంది, ఇది ఆర్థిక ఏడాది లక్ష్యాలను చేరుకోవడంలో సరైన వేగాన్ని ప్రతిబింబిస్తుంది. శనివారం ఉదయం ప్రకటించిన బడ్జెట్పై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలపై దృష్టి సారించిన వృద్ధి ఆధారిత బడ్జెట్ 2025-26, కంపెనీ విజన్ 2030 కింద 100 ఎన్ఎంటి ఉత్పత్తి సామర్థ్యంతో ఎన్ఎండిసి వక్రరేఖను అధిగమించడానికి వేదికను ఏర్పాటు చేసింది. దేశీయ మార్కెట్లో ఆరవ వంతు వాటాతో భారతదేశపు అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారుగా, సహకారం మరియు సంస్కరణ చర్యలపై దృష్టి సారిస్తుంది. దేశీయ వృద్ధిని పెంచడంలో సహాయపడతాయి మరియు ఆత్మనిర్భర్ భారత్కు సకాలంలో ఉత్ప్రేరకంగా పనిచేస్తాయన్నారు.
యూనిట్ల నుండి జనవరి 171,1120 యూనిట్లకు పెరిగిన అమ్మకాలతో స్కూటర్ 29% వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ వాహనం అమ్మకాలు 55% వృద్ధిని నమోదు చేశాయి, జనవరి 2024లో అమ్మకాలు 16,276 యూనిట్ల నుండి జనవరి 2025 నాటికి 25,195 యూనిట్లకు పెరిగాయి.

## ఆర్థిక వివేకం సమతుల్యం



కేంద్ర బడ్జెట్పై కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఉపాస్నా భరద్వాజ్ మాట్లాడుతూ, ప్రైవేట్ డిమాండ్ మందగమనానికి మద్దతు ఇవ్వడంతో ఆర్థిక వివేకాన్ని సమతుల్యం చేయడానికి యూనియన్ బడ్జెట్ సరైన తీగను తాకింది. రాబోయే కొద్ది సంవత్సరాల్లో ఆర్థిక ఏకీకరణ రోడ్మ్యాప్పై మళ్లీ దృష్టి పెట్టడం కూడా మార్కెట్లకు ఓదార్పునిస్తుంది. కేంద్ర బడ్జెట్ ఆర్థిక వివేకం మరియు వృద్ధి మధ్య సమతుల్యతను చూపుతుంది, ప్రత్యక్ష పన్ను చర్యల ద్వారా మధ్యతరగతి వినియోగం, పొదుపులు మరియు పెట్టుబడులను పెంచడంపై దృష్టి పెడుతుంది. 11 లక్షల కోట్ల రూపాయలకు అధిక మూలధన వ్యయానికి కట్టుబడి ఉండటంతోపాటు ద్రవ్య లోటును 4.4%కి తగ్గించడం స్వాగతించదగిన చర్య. అదనంగా, ప్రైవేట్ రంగ పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఎంఎస్ఎంఈ లు, వ్యవసాయం, పెట్టుబడులు, ఎగుమతులు మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడం వంటి 'పెరుగుదల ఇంజన్లు'పై బడ్జెట్ యొక్క ప్రాధాన్యత మరియు చర్యలు చాలా కీలకం. 'వేగవంతమైన వృద్ధి' అనేది కీలకమైన అంశంగా ఉన్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణ మరియు వృద్ధి చర్యల మధ్య సమతుల్యత భారతదేశ ఆర్థిక వేగాన్ని నిలబెట్టడానికి కీలకం. అని అన్నారు.

## వృద్ధి, పెట్టుబడి పన్ను తగ్గింపులు




బలమైన అభివృద్ధి చర్యలు, నిరంతర ఆర్థిక వివేకం, పెరిగిన క్యాపెక్స్ మరియు తగ్గిన పన్ను భారంతో భారతదేశ వృద్ధి ఊపందుకుంటున్నది బడ్జెట్. పునర్వినియోగపరచలేని ఆదాయంలో పెరుగుదల వినియోగ వృద్ధిని పెంచుతుంది మరియు మార్కెట్ల ద్వారా భారతీయ కుటుంబాలకు మరింత సంపద సృష్టి అవకాశాలను అందిస్తుంది. ప్రస్తుత 11 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారుల పూల్లో ఎక్కువ మంది వ్యక్తులు చేరతారు మరియు భారతదేశ వృద్ధి ప్రయాణంలో వాటాదారులు మరియు లబ్ధిదారులు అవుతారు, తద్వారా ఆర్థిక వృద్ధి, మూలధన నిర్మాణం మరియు ఉద్యోగ కల్పన యొక్క సద్గుణ చక్రానికి మద్దతు ఇస్తారు. ఉపాధి, విద్య, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారతపై సామాజిక సంక్షేమ చర్యల ద్వారా మరియు యువత, రైతులు, ఎంఎస్ఎంఈ లు మరియు స్టార్టప్లకు ప్రత్యేక మద్దతుతో - బడ్జెట్ భారతదేశం యొక్క అత్యంత ముఖ్యమైన వనరు - దాని ప్రజలపై దృష్టి పెడుతుందని కేంద్ర బడ్జెట్ 2025పై ఎన్ఎస్ఈ ఎండి సిఈఓ ఆశిష్కుమార్ చౌహాన్ అన్నారు.

## మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్‌కు ప్రతిబింబం




పన్ను నిర్మాణంలో మార్పుల ద్వారా 2025 యూనియన్ బడ్జెట్ దాని నిరంతర మద్దతు కోసం మేము అభినందిస్తున్నామన్నారు మహీంద్రా గ్రూప్ గ్రూప్ సిఈఓ ఎండి డాక్టర్ అనీష్ షా కోట్ అన్నారు.
, తద్వారా భారతీయ వినియోగదారుల చేతిలో మరింత పునర్వినియోగపరచదగిన ఆదాయాన్ని ప్రభావవంతంగా ఉంచడం. ఇది ప్రైవేట్ సెక్టార్ క్యాపెక్స్ సానుకూల దిశలో పయనించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్ అనే అంశం ఈ బడ్జెట్లో కీలకంగా ఉంది, భారతదేశం యొక్క తయారీ ఖర్చులను తగ్గించే ప్రయత్నాలు దేశం యొక్క ప్రపంచ పోటీతత్వాన్ని గణనీయంగా పెంచడానికి సిద్ధంగా ఉన్నాయి. డిమాండ్ మరియు వృద్ధికి తక్షణ ఉద్దీపన అందించడంతో పాటు, బడ్జెట్ గణనీయమైన మౌలిక సదుపాయాల పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని మరియు ఆవిష్కరణపై బలమైన దృష్టిని నొక్కి చెబుతుంది.

## చక్రీయ వృద్ధి ఆందోళనలను సరిదిద్దే ప్రయత్నం



యూనియన్ బడ్జెట్ వృద్ధి ఆధారితంగానే ఉంది చక్రీయ వృద్ధి ఆందోళనలను సరిదిద్దడానికి ప్రయత్నించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు నిరంతర దీర్ఘకాలిక ప్రయాణానికి వేదికను ఏర్పాటు చేయడం, విక్షిత్ భారత్ లక్ష్యాలపై దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ పాదరక్షలు మరియు తోలు, బొమ్మలు, ఆహార ప్రాసెసింగ్ వంటి సాపేక్షంగా ఎక్కువ శ్రమతో కూడిన రంగాలు బడ్జెట్లో ప్రోత్సాహాన్ని పొందాయన్నారు యస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ ప్రశాంత్ కుమార్ అన్నారు.. వివిధ రంగాలలో ఉత్పాదకతను మెరుగుపరిచే మార్గాలపై బడ్జెట్ దృష్టి కేంద్రీకరించబడింది మరియు ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని మెరుగుపరచడం ద్వారా విస్తరించేందుకు తగిన అవకాశాలను అందించడం. ముఖ్యంగా, ఎంఎస్ఎంఈల వర్గీకరణ ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపరచబడ్డాయి. మరింత స్థిరమైన పన్నుల విధానాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వ్యాపార నిర్వహణను సులభతరం చేసే సవాలును స్వీకరించినందుకు బడ్జెట్ను ప్రశంసించవచ్చు, ఇది వ్యాపార నిర్ణయాలను మెరుగుపరచడానికి, ప్రైవేట్ రంగ పెట్టుబడులను పెంచడానికి మరియు తద్వారా దీర్ఘకాలిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. మరోవైపు, పన్ను చెల్లించే జనాభా అంతటా ఆదాయపు పన్ను తగ్గింపు మధ్యతరగతి వినియోగ శక్తిని పెంపొందిస్తుంది మరియు బ్యాంకింగ్ రంగంలో డిపాజిట్ సమీకరణను పెంచుతుంది. ఈ అన్ని సానుకూల సంస్కరణల ఊపు మధ్య, ఎఫ్ఎం మూలధన వ్యయాల పెరుగుదలను ఇంకా ఆర్థిక ఏకీకరణతో కొనసాగించిందని వివరించారాయన

## సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో స్మార్ట్ టీవీలు




గురుగ్రామ్ : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన అభ్యాస ఫలితాల వేదిక అయిన ఎంబైబ్ తో భాగస్వామ్యం కుదుర్చు కుంది, దీనిని టీవీ కోసం రూపొందించిన విద్యా యాప్ అయిన సామ్సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్లో అనుసంధానించింది. ఈ భాగస్వామ్యం టీవీలు విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభ వాలను అందించే ప్రభావవంతమైన విద్యా సాధనాలుగా మారడానికి సహాయపడుతుంది.
ఈ భాగస్వామ్యం ద్వారా సామ్సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్లో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేంబ్రిడ్జ్, అన్ని రాష్ట్ర బోర్డులు, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రధాన ప్రవేశ పరీక్షలతో సహా అన్ని ప్రధాన పాఠ్యాంశాలకు మద్దతు ఇస్తూ విస్తృతమైన విద్యా కవరేజీని ఎంబైబ్ అందిస్తుంది. అత్యంత సంక్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరింత ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించబడిన ప్రసిద్ధ లీనమయ్యే త్రీడీ వివరణాత్మక వీడియోల భారీ కలెక్షన్ నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. సామ్సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్ ఇళ్లలో టీవీల పాత్రను విస్తరిస్తుంది. వాటిని కేవలం వినోద కేంద్రాల నుండి ఆన్లైన్ అభ్యాసానికి సజావుగా ఉండే వేదికగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వినూత్నమైన 'టీవీ కోసం రూపొందించిన' విద్యా యాప్ ఆన్లైన్ అభ్యాస అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. ఇది అందరికీ ఆకర్షణీయంగా, అందుబాటులో ఉంటుంది. విద్యకు సరిహద్దులు లేని మరియు ఒక బటన్ క్లిక్తో జ్ఞానం సులభంగా చేరుకోగల భవిష్యత్తును సృష్టించడమే మా ఆశయం అని సామ్సంగ్ ఇండియా విజువల్ డిస్ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవేష్ డాంగ్ అన్నారు.

# కుంభమేళాకు 20 రోజుల్లోనే 33కోట్ల మంది భక్తులు



ప్రయాగ: మహాకుంభమేళా నేపథ్యంలో వసంత పంచమి నాడు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. మౌని అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాటతో అప్రమత్తమైన యూపీ సర్కార్.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఎటువంటి తప్పిదం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి ప్రభుత్వం.. సీనియర్ ఐఏఎస్లను రంగంలోకి దింపింది.
జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రయాగ్రాజ్లో సుమారు 33కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. శనివారం 2.15కోట్ల మంది రాగా.. ఆదివారం మధ్యాహ్నం 12గంటల వరకే 90లక్షల మంది భక్తులు స్నానాలు ఆచరించినట్లు తెలిపింది. వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం 4 నుంచి 6కోట్ల మంది రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు ప్రముఖుల తాకిడి కూడా పెరుగుతోంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఇప్పటికే ప్రయాగ్రాజ్కు వచ్చివెళ్లగా.. ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ రాక కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.
మౌని అమావాస్య రోజున కోట్లాది మంది ప్రయాగ్రాజ్ రావడం, సెక్టార్ 2లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది చనిపోయిన నేపథ్యంలో క్రౌడ్ మేనేజిమెంట్పై అధికారులు మరింత దృష్టి సారించారు. 2019లో అర్ధ కుంభమేళా సమయంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు అశీష్ గోయల్, భానుచంద్ర గోస్వామిలను రంగంలోకి దించారు. వీరిద్దరు మేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్తో కలిసి పని చేయనున్నారు.అదనపు డీజీపీ భాను భాస్కర్ కూడా రద్దీ నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం ఘాట్లను పరిశీలించిన ఆయన.. స్నానాల తర్వాత ఘాట్ల వద్ద కాలక్షేపం చేయవద్దని సూచించారు. ఇతరుల కోసం ఆ ప్రదేశాన్ని ఖాళీ చేయాలని, ఘాట్ల వద్ద భోజనాలు చేయవద్దని చెబుతున్నారు. విశ్రాంతి కోసం భక్తులు నిర్దేశించిన ప్రాంతాలకు వెళ్లాలని మైక్లలో ప్రకటనలు చేశారు.

# మోస్ట్ ఫ్రెండ్లీ బడ్జెట్ ఇది




● ఆప్పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు ● దేశ రాజధానిలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు షురూ ● నేడు ఇందిరమ్మ పాలన ఉంటే జీతంలో సగం పన్నులకే నని ప్రధాని విమర్శలు ● కేజ్రీవాల్ ది అంతా తప్పుడు ప్రచారం ● మురికివాడలను కూల్చేయబోం, పథకాలను నిలిపివేయబోమని హామీ ● ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధీమా

న్యూఢిల్లీ : దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదేనని మధ్యతరగతి ప్రజలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ( తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి.. రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం ఎప్పుడూ లభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ) నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ప్రచార సభలో తాజా బడ్జెట్ను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఈమేరకు ప్రసంగించారు. ఆప్ను దిల్లీకి ఆపదగా పేర్కొంటూ.. ఆప్-ద ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని విమర్శించారు. నెహ్రూ కాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంటే.. అందులో పావువంతు పన్నుకే వెళ్లేది. ఒకవేళ నేడు ఇందిరా గాంధీ పాలన ఉంటే.. అదే జీతానికి రూ.10 లక్షలు పన్ను చెల్లించాల్సి వచ్చేది.
12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో కూడా ఆ మొత్తానికి రూ.2.60 లక్షలు ట్యాక్సు పోయేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. పేదలు, రైతులు, యువత, మహిళల సాధికారతకు మోదీ ఇచ్చిన గ్యారంటీలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందన్నారు.
ఆప్ నేతలు పార్టీని వీడుతున్నారని, ప్రజల్లో పార్టీపై ఎంత ఆగ్రహం ఉందో వారు గ్రహించారని పేర్కొన్నారు. ఈసారి దేశ రాజధానిలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. భాజపాపై కేజ్రీవాల్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తాము మురికివాడలను కూల్చేయబోమని, పథకాలను నిలిపివేయబోమని తెలిపారు. ఈనెల 8న కాషాయ పార్టీ విజయం సాధిస్తుందని, వచ్చే నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలకు రూ.2500 పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.

## కెనడా, మెక్సికో ప్రతీకార చర్యలు

● సుంకాలపై ట్రంప్ నిర్ణయంపై ఇరుదేశాలు ఆగ్రహం
● ఇప్పటికే 25 శాతం సుంకం విధించే ఆర్డర్లపై ట్రంప్ సంతకం





వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకం విధించే ఆర్డర్లపై సంతకం చేసిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ప్రతీకార చర్యలు తీసుకునేందుకు కెనడా , మెక్సికో దేశాలు సిద్ధమయ్యాయి. అందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో సైతం ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది.
155 బిలియన్ కెనడియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై 25 శాతం టారిఫ్లు విధిస్తున్నాం. వాషింగ్టన్ చర్యలకు ఇది కెనడా ప్రతిస్పందన. ఇందులో 30 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై విధించే సుంకం మంగళవారం నుంచి అమల్లోకి వస్తుంది. మిగిలినవి 21 రోజుల తర్వాత అమలవుతాయి. అమెరికాను స్వర్ణయుగంలా మార్చాలని అధ్యక్షుడు ట్రంప్ అనుకుంటే.. మాతో భాగస్వామ్యాన్ని కోరుకోవాలి. అదే వారికి మంచిది అని ట్రూడో పేర్కొన్నారు.

**కెనడా బాటలోనే మెక్సికో..**

మరోవైపు.. మెక్సికో సైతం కెనడా బాటలోనే నడిచింది. తాము కూడా అమెరికా దిగుమతులపై టారిఫ్లు విధిస్తామని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షేన్బామ్ పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా గ్రూపులతో తమ ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయంటూ అమెరికా చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం. మా ప్రభుత్వం నాలుగు నెలల్లో 20 మిలియన్ డోస్ ఫెంటనిల్ సహా 40 టన్నులకు పైగా డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నాం. పదివేల మందిని అరెస్టు చేశాం. మెక్సికో పొరుగు దేశాలతో సహకారం కోరుకుంటుంది తప్ప.. ఘర్షణ కాదు. మాదకద్రవ్యాలను అరికట్టాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకుంటే.. అందుకు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. టారిఫ్లు విధిస్తే సమస్యలు పరిష్కారం కావు. మెక్సికన్ల ప్రయోజనాలకు అనుగుణంగా మేము చర్యలు తీసుకుంటాం. ప్లాన్ బీని అమలు చేయాలని ఆర్థిక కార్యదర్శిని ఆదేశిస్తున్నా అని షేన్బామ్ ఎక్స్లో రాసుకొచ్చారు.

# ప్రపంచ మహిళా విజేత మనమే

● అండర్-19 ఉమెన్స్ వరల్డ్ కప్ విజేత భారత్ ● వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన భారత్ ● 9 వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత జట్టు ● 11.2 ఓవర్లలోనే 83 పరుగుల టార్గెట్ రీచ్ అయిన బ్యాటర్లు ● బ్యాటింగ్, బౌలింగ్లో దుమ్మురేపిన భారత జట్టు ● సౌతాఫ్రికాను 82 పరుగులకే ఆలౌట్ చేసిన బౌలర్లు ● తెలుగమ్మాయి ఆల్రౌండ్ షో






అండర్-19 ఉమెన్స్ వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలిచింది. వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్ కప్ గెలిచింది భారత్. కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో భారత జట్టు విజయం సాధించింది. 11.2 ఓవర్లలోనే 83 పరుగుల టార్గెట్ను భారత్ బ్యాటర్లు రీచ్ అయ్యారు. బ్యాటింగ్, బౌలింగ్లోనూ భారత జట్టు దుమ్మురేపింది. అండర్ 19 టీ20 ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా.. 82 పరుగులకే కుప్పకూలింది. అండర్-19 ప్రపంచకప్ ఛాంపియన్ కావాలన్న దక్షిణాఫ్రికా కలను భారత్ 9 వికెట్ల తేడాతో చిత్తు చేసింది.
సౌతాఫ్రికా బ్యాటింగ్లో వాన్ వూరస్ట్ (23) అత్యధిక పరుగులు చేసింది. జెమా బోథా(16), ఫే కోవిలింగ్(15) పరుగులతో పర్వాలేదన్పించారు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. మరోవైపు.. బ్యాటింగ్, బౌలింగ్లో తెలుగమ్మాయి గొంగడి త్రిష అదరగొట్టింది. 32 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్గా నిలిచింది త్రిష. బౌలింగ్లోనూ మూడు వికెట్లతో రాణించింది త్రిష. భారత్ బౌలర్లలో వైష్ణవి శర్మ, అయూష్ శుక్లా, పరునికా సిసోడియా తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం.. 83 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 11.2 ఓవర్లలో సునాయసంగా ఛేధించింది. త్రిషతో పాటు సానికా చాల్కే(26★) కూడా రాణించింది. ఈ మొత్తం టోర్నీలో టీమిండియా అజేయంగా నిలిచింది. ఫైనల్తో సహా ఏడు జట్లపై వరుసగా విజయం సాధించింది.

**త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ**

తెలంగాణ ప్లేయర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రతిభ ( 3/15, 33 బంతుల్లో44 నాటౌట్ , 8 ఫోర్లు) కనబర్చడంతో ఐసీసీ అండర్-19 మహిళా ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలిచింది. వరుసగా రెండోసారి ఈ టోర్నిని భారత్ కైవసం చేసుకోవడం విశేషం. 2023లో సౌతాఫ్రికా వేదికగా జరిగిన టోర్నీలో గెలిచి, ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ గా తన టైటిల్ ను నిలబెట్టుకుంది. ఆదివారం మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరిగిన ఫైనల్లో సౌతాఫ్రికాపై 9 వికెట్లతో విజయం సాధించింది.

కుప్పకూల్చిన బౌలర్లు..

టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేయాలనే సౌతాఫ్రికా నిర్ణయం బెడిసి కొట్టింది. ఆరంభంలోనే ఓపెనర్ సిమోన్ లౌరెన్స్ (0), దియార రాంలఖన్ (3), కెప్టెన్ కేలా రేనేక (7) వికెట్లు కోల్పోవడంతో ఆరంభంలోనే 20/3తో నిలిచింది. ఈ దశలో ఓపెనర్ జెమ్మా బోథా (16), వికెట్ కీపర్ బ్యాటర్ కరాబో మెసో (10) వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. చాలా నెమ్మదిగా ఆడిన జంట.. బౌలర్లను బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నప్పటికీ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోయారు. నాలుగో వికెట్ కు 45 బంతుల్లో 20 పరుగులు మాత్రమే జత చేశారు. తర్వాత వరుస ఓవర్లలో వీరిద్దరిని భారత బౌలర్లు పెవిలియన్ కు పంపడంతో 44 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వూస్ట్, షే కౌలింగ్ (15) ఇన్నింగ్స్ ను ఆదుకునే ప్రయత్నం చేశారు. ఒక్కో పరుగు జత చేస్తూ ఆరో వికెట్ కు 30 పరుగులు జత చేశారు. సౌతాఫ్రికా ఇన్నింగ్స్ లో ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఇక వూస్ట్ ను ఔట్ చేసిన బౌలర్లు, టెయిలెండర్లను కూడా చకచకా పెవిలియన్ కు పంపడంతో సౌతాఫ్రికా కోలుకోలేక పోయింది. అది సాధారణమైన స్కోరుకే పరిమితమైంది. భారత బౌలర్లు రెగ్యులర్ ఇంట ర్వెల్స్ లో వికెట్లు తీసి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. ముఖ్యంగా ఇప్పటివరకు బ్యాట్ తో సత్తా చాటిన త్రిష.. తన లెగ్ బ్రేక్ బౌలింగ్తో సత్తా చాటి మూడు కీలక వికెట్లు తీసింది.

**సౌత్ ఆఫ్రికా క్రికెట్ జట్టును దరిద్రం**

సౌత్ ఆఫ్రికా క్రికెట్ జట్టును దరిద్రం వెంటాడుతోంది. 2023 నుండి ఇప్పటివరకు అటు పురుషుల జట్టు, ఇటు మహిళల జట్టు ఏకంగా నాలుగుసార్లు ఫైనల్ కి అర్హత సాధించి.. నాలుగు సార్లు ఫైనల్ పోరులో ఓడిపోవడమే ఇందుకు కారణం. ఐసీసీ టోర్నీలో ఆరంభ దశలో రాణించడం, ఫైనల్ మ్యాచ్ కి వచ్చేసరికి బోర్లా పడడం సౌత్ ఆఫ్రికా పురుషుల, మహిళల క్రికెట్ జట్లకు అలవాటైపోయింది. పురుషుల జట్టులో ఇది చాలా సార్లు కనిపించినప్పటికీ.. మహిళల జట్టు కూడా ఫైనల్ మ్యాచ్ లో ఓడిపోవడం ఇది మూడవసారి.

పురుషుల, మహిళల జట్లు ఐసీసీ టోర్నీల్లో ఫైనల్ లో ఓడిపోయిన వివరాలను చూస్తే.. 2023 ఐసిసి ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్ లో రెండవ సెమీస్ లో దక్షిణాఫ్రికా.. ఇంగ్లాండ్ ని ఆరు పరుగుల తేడాతో ఓడించి ఫైనల్ లో అడుగు పెట్టింది. ఫైనల్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 156 పరుగులకు ఆరు వికెట్లను కోల్పోయింది. అనంతరం బరిలోకి దిగిన సౌత్ ఆఫ్రికా 137 పరుగులకే 20 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి.. 19 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది.
ఇక 2024లో సౌత్ ఆఫ్రికా పురుషుల జట్టు తొలిసారి ఫైనల్ కీ చేరింది. సెమీ ఫైనల్ లో ఆఫ్ఘనిస్తాన్ పై ఘన విజయం సాధించి ఫైనల్ కీ చేరిన సౌత్ ఆఫ్రికా.. ఫైనల్ మ్యాచ్ లో భారత్ పై 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐసీసీ టి-20 ప్రపంచ కప్ ఫైనల్ లో మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 176 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన సౌత్ ఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేసి.. 7 పరుగుల తేడాతో ఓడిపోయింది.ఇక 2024 ఐసీసీ ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా పై న్యూజిలాండ్ 32 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. ఇక లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 126 పరుగులకు 9 వికెట్లు కోల్పోయి.. 32 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది.
ఇక 2025 ఫిబ్రవరి 2 వ తేదీన మలేషియా రాజధాని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఫైనల్ లో సౌత్ ఆఫ్రికాపై.. భారత జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ ఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 82 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. అనంతరం లక్ష్య చేదనలో భారత్ 11.2 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టానికి 84 పరుగులు చేసి టార్గెట్ ని పూర్తి చేసింది. ఇలా నాలుగు సార్లు ఫైనల్ లో ఓడిపోయిన సౌత్ ఆఫ్రికా జట్టుని దరిద్రం వెంటాడుతుందంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారు నెటిజెన్లు.

**తన అవార్డులను తండ్రికి అంకితమిచ్చిన త్రిష..**

భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. అండర్-19 మహిళల క్రికెట్ జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించి టీ20 ప్రపంచకప్ టైటిల్ను వరుసగా రెండోసారి గెలుచుకుంది.
ఇంతకుముందు, ఈ టోర్నమెంట్ మొదటి ఎడిషన్ 2023 లో జరిగింది. షెఫాలీ వర్మ కెప్టెన్సీలో భారత జట్టు ఛాంపియన్గా నిలిచింది. ఇప్పుడు వరుసగా రెండోసారి భారత్ ఈ ట్రోఫీని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. భారత జట్టు సాధించిన ఈ రెండు అద్భుత విజయాల్లోనూ తెలంగాణలోని భద్రాచలం కు చెందిన గొంగడి త్రిష కీలక పాత్ర పోషించింది. 2023 ప్రపంచకప్ టోర్నీలో ఏడు మ్యాచ్లు ఆడిన త్రిష 23.20 సగటుతో 116 పరుగులు సాధించింది. ఫైనల్లోనూ 24 పరుగులు చేసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇక ఈ టోర్నీలోనూ ఆమె టాప్ స్కోరర్ గా నిలిచింది. ఏడు మ్యాచుల్లో 77 సగటుతో మొత్తం 309 పరుగులు సాధించింది. అంతేకాదు తన స్పిన్ బౌలింగ్ తో ఏడు వికెట్లు పడగొట్టింది. ఇక ఫైనల్ మ్యాచ్ లోనూ మూడు వికెట్ల పడగొట్టింది. బ్యాటింగ్ లోనూ రాణించి 44 పరుగులతో నాటౌట్ గా నిలిచింది. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు ఈ తెలంగాణ అమ్మాయికే వచ్చాయి. కాగా మ్యాచ్ తర్వాత త్రిష మాట్లాడుతూ.. మిథాలి రాజ్ తనకు రోల్ మోడల్ అని పేర్కొన్నారు. తనకు సహకరించిన టీమ్ సభ్యులందరికీ ధన్యవాదాలని త్రిష పేర్కొంది. తన తండ్రికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్ అవార్డును అంకితం చేస్తున్నానంది త్రిష.

**కూతురు కల కోసం ఉద్యోగం, సొంతూరును వదిలి..**

కాగా భారత జట్టు విజయంతో త్రిష ఫ్యామిలీ సంబరాలు చేసుకుంటోంది. తమ బిడ్డ రాణించడమే కాకుండా భారత జట్టుకు విజయాన్ని అందించిందని ఆనందం వ్యకం చేస్తోంది. కాగా తన కుమార్తెను ఏదో ఒక స్పోర్ట్లో రాణించేలా ప్రోత్సహించాలని భావించిన రామిరెడ్డి తొలుత టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి ఆటలు ఆడేలా త్రిషను ప్రోత్సాహించారు. కానీ, కూతురు సత్తా, ఉత్సాహం చూసి.. తను క్రికెట్కు బాగా సరిపోతుందని గుర్తించారు. త్రిషకు రెండున్నరేళ్ల వయసులో ప్లాస్టిక్ బాల్, బ్యాట్తో ఆయనే శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు. ఐదేళ్ల వయసొచ్చాక తనతోపాటు గ్రౌండ్కు తీసుకెళ్లి.. రోజుకు మూడొందల బంతులను త్రిషకు వేసేవారు. ఆ తర్వాత సిమెంట్ పిచ్ను ఏర్పాటు చేసి త్రిషతో ప్రాక్టీస్ చేయించేవారు. భద్రాచలం నుంచి హైదరాబాద్కి షిఫ్ట్ అయిన రెండేళ్ల లోపే త్రిష హైదరాబాద్ అండర్-16 జట్టుకు ఆడింది. ఆ తర్వాతి ఏడాదే అండర్-19, అండర్-23లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అటుపై అండర్-19 ఛాలెంజర్ ట్రోఫీలో ఆడే అవకాశం త్రిషకు లభించింది.

# భారత్ భారీ విజయం

● కుప్పకూలిన ఇంగ్లండ్.. 97 పరుగులకే ఆలౌట్
● టి20 ఫైనల్ 150 పరుగులతో కైవసం





ఐదో టీ20లో భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ కుప్పకూలింది. 10.3 ఓవర్లలో 97 పరుగుల వద్ద ఆలౌటయ్యింది. దీంతో భారత్ 150 పరుగులతో భారీ విజయం సాధించింది. భారీ లక్ష్యఛేదనతో బ్యాటింగ్కు దిగిన ఇంగ్లండ్ టీమ్ భారత బౌలర్ల ధాటికి కుదేలవుతోంది. వరుస ఓవర్లలో వికెట్లు కోల్పోయింది. ఇప్పటివరకు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. దూకుడుగా ఆడిన ఫిల్ సాల్ట్ 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శివమ్దుబే 7.1 ఓవర్లో సబ్స్టిట్యూట్గా వచ్చిన ధ్రువ్ జురెల్కు క్యాచ్ ఇచ్చి 55(23) వద్ద ఔటయ్యాడు. హ్యారీ బ్రూక్ 2(4), లివింగ్స్టన్ 9(5), జాకబ్ బెతల్ 10(7), బ్రైడన్ కార్స్ 3(4), ఓవర్టన్ 1(3) పరుగుల వద్ద ఔటయ్యారు.
భారత్తో జరుగుతున్న ఐదో టీ20 ( )లో 248 పరుగుల భారీ లక్ష్యంతో ఇంగ్లండ్ బ్యాటింగ్కు దిగింది. తొలి ఐదు ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 59 పరుగులు సాధించింది. ఫిల్ సాల్ట్ 48(20), హ్యారీ బ్రూక్ 2(2)లు క్రీజ్లో ఉన్నారు. షమీ వేసిన తొలి ఓవర్లోనే ఒక సిక్స్, రెండు ఫోర్లు బాది 17 పరుగులతో ఫిల్ సాల్ట్ మంచి ఆరంభాన్నిచ్చాడు. మూడో ఓవర్లో షమీ బౌలింగ్లో అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చిన బెన్ డకెట్ తొలి బంతికే డకౌటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ జోస్ బట్లర్ (7).. వరుణ్ చక్రవర్తి వేసిన ఐదో ఓవర్లో క్యాచ్ ఔటయ్యాడు.
అంతకుముందు భారత ఓపెనర్ అభిషేక్ శర్మ (135) సెంచరీతో కదం తొక్కాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమ్ ఇండియా 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లండ్కు 248 పరుగుల లక్ష్యాన్ని విధించింది. ఓ దశలో 280+ పరుగులు ఈజీగా వస్తాయనుకున్నా.. అభిషేక్కి తిలక్ (24), దూబె (30) మినహా ఇతర బ్యాటర్ల నుంచి సరైన మద్దతు లేకపోవడంతో 235కి సరిపెట్టుకోవాల్సి వచ్చింది. శాంసన్ (16), సూర్య (2), పాండ్య (9), రింకు (9) నిరాశపరిచారు. అక్షర్ (15) ఆఖరులో వేగంగా ఆడలేకపోయాడు. ఇంగ్లిష్ బౌలర్లలో కార్స్ 3, వుడ్ 2, ఆర్చర్, రషీద్, ఒవర్టన్ తలో వికెట్ తీశారు. ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టీ20ల్లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ (135) సెంచరీ కొట్టాడు. ఈ ఇన్నింగ్స్లో మొత్తంగా అభిషేక్ 13 సిక్స్లు బాదాడు. భారత టీ20 చరిత్రలో ఒక ఇన్నింగ్స్లో అత్యధిక సిక్స్లు బాదిన రికార్డు అభిషేక్దే. ఇప్పటివరకు 10 సిక్స్లతో రోహిత్ తొలి స్థానంలో ఉండేవాడు. అలాగే ఒక మ్యాచులో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు. 18 ఓవర్లకు భారత స్కోరు 237/7.
ఇంగ్లండ్తో జరుగుతున్న ఆఖరి టీ20ల్లో భారత బ్యాటర్లు రావడం రావడం భారీ షాట్లు బాదేస్తున్నారు. దీంతో టీమ్ ఇండియా స్కోరు 200 పరుగులు దాటి చేసింది. క్రీజులో అభిషేక్ (108★) ఉన్నాడు. అయితే మరోవైపు వరుసగా వికెట్లు పడుతూ ఉన్నాయి. టీమ్ ఇండియా స్కోరు 15.5 ఓవర్లకు 202/6.
ఇంగ్లండ్ బౌలర్ల అభిషేక్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఐదో టీ20ల్లో ప్రతి ఇంగ్లిష్ బౌలర్ను ఓ ఆటాడుకుంటున్నాడీ భారత్ ఓపెనర్. ఈ క్రమంలో 37 బంతుల్లోనే సెంచరీ బాదాడు. దీంతో భారత్ తరఫున టీ20ల్లో వేగంగా సెంచరీ చేసిన రెండో ప్లేయర్గా నిలిచాడు. రోహిత్ శర్మ (35 బంతుల్లో) తొలి స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం భారత స్కోరు 10.1 ఓవర్లకు 145/2.
ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టీ20లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ రికార్డు సాధించాడు. 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది వేగవంతమైన ఫిఫ్టీల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. అభిషేక్ (53★) దూకుడుకి ఐదు ఓవర్లలో భారత్ వికెట్ నష్టానికి 80 పరుగులు చేసింది.
ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టీ20లో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. తొలి ఓవర్లో ఆర్చర్కు రెండు సిక్స్లు, ఒక బౌండరీతో చుక్కలు చూపించిన శాంసన్ (16) రెండో ఓవర్లో తన బలహీనతను మరోసారి చాటుకున్నాడు. వుడ్ బౌలింగ్ షార్ట్ బంతికి బ్యాక్వర్డ్ స్క్వేర్ లెగ్ దగ్గరున్న ఆర్చర్కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రెండు ఓవర్లకు భారత్ 21/1గా ఉంది.
ఇంటర్నెట్ డెస్క్: నామమాత్రమైన ఐదో టీ20 మ్యాచ్కు సర్వం సిద్ధమైంది. వాంఖడే వేదికగా జరగనున్న ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ కెప్టెన్ జాస్ బట్లర్ టాస్ గెలిచి టీమ్ ఇండియాను బ్యాటింగ్కి ఆహ్వానించాడు. ఇప్పటికే సిరీస్ను భారత్ 3-1తో గెలిచిన విషయం తెలిసిందే. అయితే ఆఖరి మ్యాచులో గెలిచి విజయంతో వన్డే సిరీస్లోకి అడుగుపెట్టాలని ఇంగ్లండ్ చూస్తుండగా.. విజయంతో సిరీస్ ముగించాలని భారత జట్టు భావిస్తోంది. భారత జట్టులోకి అర్ష్దీప్ సింగ్ స్థానంలో మహ్మద్ షమీ వచ్చాడు.
జోస్ బట్లర్ ఇంపాక్ట్ మాట
పుణెలో జరిగిన నాలుగో టీ20లో హర్షిత్ రాణాను కంకషన్ సబ్స్టిట్యూట్గా భారత జట్టులోకి తీసుకోవడం వెనుక అసంతృప్తి వ్యక్తం చేసి ఇంగ్లండ్ కెప్టెన్.. ఐదో టీ20 ముందు ఆసక్తికర వ్యాఖ్య చేశాడు. టాస్ సమయంలో జట్టు గురించి చెబుతూ మా నలుగురు ఇంపాక్ట్ సబ్స్ వీరు అని అన్నాడు. మామూలుగా అయితే సబ్స్టిట్యూట్లు వీరే అని చెబుతారు. ఇక్కడ హర్షిత్ రాణా వివాదాన్ని టచ్ చేస్తూ బట్లర్ అలా వ్యాఖ్యానించాడు అని అర్థమవుతోంది.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ప్రాచీన దేవాలయాలు ఉన్నాయి. సమస్తలోకాలకు వెలుగును ప్రసాదించే సూర్యభగవానుడి అరుదైన ఆలయం కూడా ఒకటి ఇక్కడ ఉంది. ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏకైక ప్రాచీన సూర్యభగవానుడి ఆలయంగా, దేశంలోని అరుదైన సూర్యభగవానుడి ఆలయాల్లో ప్రముఖమైనదిగా ప్రసిద్ధి చెందింది. శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం పట్టణానికి 2.5 కిలోమీటర్ల దూరంలో అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం ఉంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆరాధ్య దైవంగా ఇక్కడి సూర్య భగవానున్ని పూజిస్తారు. ఈ ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు మరిన్ని వివరాలలోకి వెళితే...

### ఆరోగ్యాన్నిచ్చే

# రథసప్తమి

## సర్వరోగ నివారణలకు కారకుడు సూర్య భగవానుడు

## అన్ని హంగులతో సిద్ధమైన అరసవెల్లి క్షేత్రం


ప్రభాకర నమోస్తుతే!" అంటూ నమస్కరిస్తే చాలు, పరవశుడైపోతాడు ప్రత్యక్షదైవం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదిస్తాడు శ్రీ సూర్యనారాయ-ణస్వామి. హిందూ పురాణాల్లో బ్రహ్మదేవుడికి, భానుడికి ఆలయాలు తక్కువే కాని మన దేశంలో ముఖ్యమైన సూర్య దేవాలయాలు పేర్కొన్నప్పుడు ఒరిస్సాలోని 'కోణార్క్' సూర్యదేవాలయం అతి పెద్ద ప్రసిద్ధ దేవాలయం. 24 చక్రాలతో రథాకృతిలో నిర్మించబడి, సప్తాశ్వాలు లాగుతున్నట్టుగా దర్శనమిస్తుంది. అందులోని శిల్పకళాకృతులు కనుల పండుగ చేస్తాయి. అయితే కాల క్రమంలో అనేక కారణాల వల్ల పూజలందుకొని, పర్యాటక కేంద్రంగా నిలిచిపోయింది. తర్వాత హిమాలయాల నేపథ్యంలో కాశ్మీరులోని 'మార్తాండ మందిరం' చెప్పబడుతుంది. ఆ తర్వాత గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాదుకు నూరు కి.మీ.దూరంలో ఉన్న 'మెథౌరా'లో ఉన్న సూర్యాలయం 900 సంవత్స రాలకు పూర్వం నిర్మించబడి శిథిలావస్థలో ఉంది. ఇక తర్వాతది నిత్యపూజలం దుకున్న పరమ పవిత్ర క్షేత్రంగా అలరారుతున్నది ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని 'అరసవిల్లి' శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రం. ఒరిస్సాలోని పూరీకి సమిపంలో కోణార్క్‌లో సుర్యదేవాలయం వుంది. తెలుగునాట శ్రీకాకుళం జిల్లాలోని అరసవిల్లిలో శ్రీ సుర్యనారాయణ దేవాలయం వుంది ఇది గొప్ప సుర్యక్షేత్రం. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం పట్టణానికి రెండు కిలోమిటర్ల దూరంలో అం ఓసవిల్లిలో శ్రీ సుర్యనారాయణ స్వామి సుర్యక్షేత్రం వుంది. ఇది పురాణ ప్రసిద్దమైంది.ఇది హర్షవల్లి అయితే కాలక్రమేణా అరసవల్లిగా రూపాంతరం చెందిదని అంటారు.

**ఇంద్రుడు ప్రతిష్ఠించిన విగ్రహం :** శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని ఇంద్రుడు ప్రతిష్ఠించినట్లు స్కాంద పురాణంలో చెప్పబడింది. శ్రీ మహావిష్ణావు అవతారమైన బలరాముడు ద్వాపరయుగంలో జీవుల నుద్ధరించేందుకు కురు క్షేత్ర సమయంలో తూర్పుయాత్రలకు బయలుదేరి,తన నాగేటి చాలుతో నాగావళి నదిని ఆవిర్భవింపజేసి ఆ తీరాన ఒడ్డున పంచ శివక్షేత్రాలు ప్రతిష్ఠించాడు. అందులో భాగంగా శ్రీకాకుళం ప్రాంతంలో శ్రీ ఉమారుద్ర కోటీశ్వర స్వామిని ప్రతిష్ఠించేందుకు ఇంద్రాది దేవతలను ఆహ్వానించారని, వీటిని తిలకించడా నికి దేవతలు స్వర్గం నుంచి వచ్చి స్వామి వారినిదర్శించుకున్నారు. ఇంద్రుడు ఒక్కడూ వేళకు రాలేకపోయాడు. రాత్రి సమయాన చేరుకొని కోటీశ్వర దర్శనార్ధం రాగా నందీశ్వరుడు అటకాయించాడు. ఇంద్రుడు కోపావేశంతో వజ్రాయుధం ఎత్తగా, నందీశ్వరుడు తన కోమ్ములతో దానిని విసిరిపారవేశాడు. ఆ దేబ్బకు అరసవిల్లి సమీపంలో స్పృహ తప్పి పడిన ఇంద్రునికి కలలో సూర్యుడు ప్రత్యక్షమవటం, బాధలు నివారణకు శ్రీ సూర్యదేవుని ఆలయం కట్టమని చెప్పటం, ఇంద్రుడు తన వజ్రాయుధంతో తవ్వగా అక్కడ పుష్కరణిగా మారటం, అందులో సాల గ్రామ శిలగా, సుందరాకారంతో శ్రీ సూర్యనారాయణుని మూల విరాట్ బయటపడటం, అరసవిల్లిలో శ్రీ సుర్యనారాయణ స్వామి ప్రతిష్టించి, ఆరాధించి ,ఇంద్రుడు ఆరోగ్యవంతుడై తిరిగి తన లొకానికి చేరుకున్నాడని ప్రతీతి. ఆలయ నిర్మాణం జరిగిన గ్రామం హర్షవల్లి కాల క్రమంలో అరసవెల్లిగా మారిందని చెప్పబడుతుంది.

**ఆలయ చరిత్ర:** అరసవెల్లి దేవాలయం చారిత్రక కథనం చూస్తే.. క్రీస్తుశకం 7వ శతాబ్దంలో ఈ ఆలయం కట్టినట్లు చెపుతారు. గంగ వంశానికి చెందిన గుణార్ణవుని కుమారుడు 'దేవేంద్రవర్మ క్రీ.శ. 672-702 కాలంలో నిర్మించారట. 11వ శతాబ్దంలో అనంత దేవవర్మ ఈ దేవాలయంలో వేద పాఠశాల చలివేంద్రాలు, భక్తులకు ఉచిత భోజన సదుపాయాలకు భూములు ఇచ్చినట్లు శాసనాల వెల్లడి. 16వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి నిజాం నవాబు, సుబేదార్గా వచ్చిన షేర్ మహ్మదాన్ హిందూ దేవాలయాలు ధ్వంసంలో భాగంగా అరసవిల్లి జత కలిసింది. ఈ ప్రాంతం 17 వ శతాబ్దంలో నిజాము నవాబు పాలన క్రిందికి వచ్చింది. ఈ ప్రాంతానికి సుబేదారుగా నియమించబడ్డ షేర్ మహమ్మద్ ఖాన్ పరిపాలనా కాలంలో ఈ ప్రాంతంలోని దేవాలయాలను అనేకం ధ్వంసం చేశాడు. ఆ విషయాన్ని అతనే పర్షియన్ లిపిలో ఒక శిలాశాసనం ద్వారా ప్రకటించుకున్నాడు. అలా నాశనం చేయబడిన అనేక దేవాలయాలలో అరసవిల్లి కూడా వుంది. సుబేదారుకు హిందువుల న్యాయశాస్త్రం గురుంచి, మనుస్మృతి గురించి చెప్పడానికి నియమించబడిన పండితుడు సీతారామ శాస్త్రి అరసవిల్లి దేవాలయంపై జరగనున్న దాడిని గురించి ముందుగా తెలుసుకొని ఎలాగో స్వామి మూలవిరాట్టును పెకలించి ఒక బావిలో పడవేయించాడట. 150 సంవత్సరాల క్రితం ఎలమంచి పుల్లజీ పంతులు అనే ఆయన బావిలోనుంచి ఆ విగ్రహాన్ని తీయించాడట. దేవాలయాన్ని ఇప్పుడున్న రీతిలో నిర్మించి , అందులో బావిలో లభించిన విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. అప్పటి నుంచి ఈ దేవాలయం క్రమక్రమముగా అభివృద్ధి చెందుతూ, అశేషంగా భక్తులనెందరినో ఆకర్షిస్తూ ప్రముఖ పుణ్యక్షేత్రముగా వెలుగొందుతూ వుంది. 1999 సంవత్సరంలో 'అలుదు' గ్రామానికి చెందిన వరుదు బాబ్జీ ఓఢ్ర శైలిలో ఆలయాన్ని పునరుద్ధరించి అందంగా మార్చారు.

**స్వామివారి విగ్రహం:** అరుణశిలతో అలరారే ఏకశిలపై శ్రీ సూర్య దేవుని విగ్రహం మలిచారు. అనూరుడు సారథ్యంలో సప్తాశ్వాల రథం, వానిపై ఉష, పద్మిని రూపాలు. పాదాలవద్ద ఛాయాదేవి రూపం రెండు హస్తాలతో కూడిన స్వామివారి విగ్రహంపైన వింజామరలు వీస్తున్నట్టు, ఛత్రం పడుతున్నట్టు, సనకుడు, సనందుడు వంటి మునుల ఆకృతులు, ద్వారపాలకులుగా, మాతరుడు, పింగళుడి రూపాలు దర్శనమిస్తాయి. సూర్యభగవాని నడుమవద్ద 'సూర్యకఠారి' అనే చురకత్తి అలంకారికంగా వుంది. ఏటా ఉత్తరాయణ, దక్షిణాయన సమయాలలో అంటే మార్చి 8, 9, 10, 11 తేదీల్లోను, అక్టోబరు 1, 2, 3, 4 తేదీల్లోను తొలి సూర్యోదయ కిరణాలు స్వామివారి పాదాలపై పడి కొంత సమయం ఉండటం, అద్భుత ఘట్టంగా భావించబడి, ఆ సమయాలలో భక్తులు పోటెత్తుతారు.

లిమయూర కవి సూర్య ఆరాధన చేసి, కుష్ఠువ్యాధి నుండి విముక్తి పొందినట్లు చరిత్ర కథనం. ఈ క్షేత్రాన్ని దర్శించి మండలం రోజులు సూర్య నమస్కారాలు చేసినట్లయితే, తెల్లమచ్చలు, నేత్ర రోగాలు, చర్మవ్యాధులనుండి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ క్షేత్రానికి మాఘ, వైశాఖ, కార్తీక మాసాల్లో భక్తులు విశేషంగా వస్తారు.చైత్రశుద్ధ ఏకాదశినాడు శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణోత్సవం జరుగుతుంది. కార్తీక శుద్ధ ఏకాదశినాడు క్షీరాబ్ధి, ద్వాదశి, తెప్పతిరునాళ్ళు జరుగుతాయి. ఇంద్ర పుష్కరిణిలో ఉత్సవ విగ్రహాలతో ఈ ఉత్సవం కన్నుల





పండుగగా నిర్వహిస్తారు. ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, పౌర్ణమినాడు కామదహనోత్సవం, డోలోత్సవం ఘనంగా జరుపుతారు. వీటన్నిటిలో పెద్ద పండుగ ఏమంటే మాఘశుద్ధ సప్తమి నాడు జరిగే 'రథసప్తమి' దీనినే సూర్య జయంతి అంటారు. ఆ రోజున విశేషంగా సూర్యదేవుని దర్శనాలు, పూజలు, వ్రతాలు ఆచరిస్తారు. దేశంలో సూర్య ఆలయాలలో శ్రీ అరసవిల్లి క్షేత్రం ప్రసిద్ధి చెందింది కాబట్టే అన్ని వర్గాల ప్రజలు ఈ దేవుణ్ణి దర్శించుకుంటారు. ఈ ప్రాంతాలకు వచ్చిన ప్రముఖులు తప్పక దర్శించుకుని తరిస్తారు.

## స్వామిని తాకే సూర్య కిరణాలు

ఈ దేవాలయంలోని ఒక మహత్తరమైన విషయం, సంవత్సరానికి రెండు పర్యాయాలు సూర్య కిరణాలు ఉదయసంధ్యలో మూలవిరాట్టు పాదాలకు సోకేలా ఈ దేవాలయం నిర్మించబడటం. దేవాలయ వాస్తులో యిదో ప్రత్యేకత. కంచి లోని కామేశ్వరాలయంలో కూడా యిలాంటి ఏర్పాటు వుంది. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం సమీపంలో గల అరసవిల్లి పుణ్యక్షేత్రం లో ప్రతి ఏటా రెండు సార్లు ఒక అద్భుతమైన సంఘటన జరుగుతుంది. అదేమిటంటే, సంవత్సరంలో మాత్రం ప్రభాత భాస్కరుని కిరణాలు నేరుగా ఆలయం ముఖ ద్వారం నుండి ప్రవేశించి స్వామి వారైన ఉషా, చాయా, పద్మినీ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారి పాదాలను తాకుతాయి. ఈ ఘట్టం ఉదయం 6.00 నుండి 6.15 మధ్య కేవలం ఒక అయిదు నిముషాలు మాత్రమె వుంటుంది. తదుపరి సూర్య కిరణాలు గర్భ గుడి నుండి నిష్క్రమిస్తాయి. ఈ అద్భుతాన్ని చూడడానికి ఎందఱో స్థానిక భక్తులు, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఆలయానికి వేకువనే వచ్చి ఈ వింత చూడటానికి ఎదురు చూస్తారు.

**అంత సులభం కాదు :** ఇది ప్రతీ ఆరునెలలకి ఒకసారి జరిగేదే అయినా చూడటం అంత సులభం కాదు ఉదయాన్నే ఆవరించి ఉండే మేఘాలు. చాలా సార్లు సూర్య కిరణాలని అడ్డుకుంటాయి. మేఘాలు తొలగి పోయే సమయానికి స్వామివారిమీద పడే సూర్య కిరణాలు తమ కోణాన్ని మార్చుకుంటాయి. భారతదేశం లో ఉన్న కొద్ది సూర్యదేవాలయాలలో ఇది ఒకటి. ఒరిస్సాలో సుప్రసిద్ధమైన కోణార్క్ సూర్యదేవాలయంలో సైతం ఇక్కడి మాదిరిగా ఇప్పుడు నిత్యపూజలు జరగడంలేదు.

**సూర్యగమనాన్ని అనుసరించి :** సుమారు ఏడవ శతాబ్దంలో ఈ కోవెలను సూర్యుని గమనాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్మించడం జరిగింది. ముఖ్యమ్కెన విషయం ఏమిటంటే, మార్చిలో, అక్టోబరు లో వచ్చే ఈ శుభ దినాలు ఉత్తరాయనాన్ని, దక్షిణాయనాన్ని సూచిస్తాయి. ఈ దినం ప్రసరించే సూర్య కిరణాలలో శరీర ఆరోగ్యాన్ని మెరుగు పరచే మహిమ వుందని అందరి భక్తుల నమ్మకం. ఆ విధంగా ప్రత్యక్ష దైవమైన సూర్యుడు తన కిరణాలతో అద్భుతాలు చేస్తూ ప్రాణికోటి కంతటికీ జీవనాధారమౌతున్నాడు.

**" సప్తాశ్వ రథమారూఢమ్ ప్రచండమ్ కశ్యపాత్మజమ్**
**శ్వేత పద్మధరమ్ దేవమ్ తమ్ సూర్యమ్ ప్రణమామ్యహమ్ "**


ఈ క్షేత్ర స్వామి గ్రహాధిపతి కావడం వల్ల దర్శన మాత్రముననే సర్వగ్రహారిష్ట శాంతి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు సూర్యభగవానుని శరణుజొచ్చి, పూజలు, అభిషేకాలు సూర్య నమస్కారాలు జరిపి తమ కోర్కెలు ఫలించడంతో హర్షభరితులై తమ ఇండ్లకు వెళతారు అందుకే ఈ క్షేత్రానికి హర్షవల్లి అనే పేరు వచ్చిందని అదే వాడుకలో అరసవిల్లి అయిందని అంటారు సంవత్సరానికి రెండు పర్యాయాలు సూర్యకిరణాలు ఉదయసంధ్యలో మూలవిరాట్టు పాదాలకు సోకేలా ఈ దేవాలయ వాస్తులో యిదో ప్రత్యేకత. కంచిలో ని ఏకామేశ్వరాలయంలో కూడా యిలాంటి ఏర్పాటు వుంది ఈ ఆలయాన్ని ఏడవ శాతాబ్దంలో కళింగరాజు దేవేంద్రవర్మ నిర్మించినట్లు కొందరు పురావస్తు శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

**- విద్య వెంకట్**
**9391618181**



## వైభవంగా రథసప్తమి వేడుకలు

అరసవిల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి రథసప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఈ రోజు కోసం భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. వేద పండితులు స్వామి వారికి వేద మంత్రోచ్చారణల నడుమ మంగళధ్వనులతో మహాక్షీరాభిషేక సేవను నిర్వహిస్తారు. అరసవల్లి సూర్యభగవానుడికి విశేషమైన పర్వదినం ఇది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు, ఆదిత్యుని దర్శనం చేసుకునేందుకు లక్షలాది సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తండోప తండాలుగా తరలివస్తారు.



# అభిషేక్ శర్మ ఊచకోత..

## టీ20ల్లో రెండో ఫాస్టెస్ట్ సెంచరీ

భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ లో నేడు ఆఖరి మ్యాచ్ జరుగుతోంది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదకగా ఇరు జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో భాగంగా టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా ఇంగ్లీష్ జట్టుకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ఈ మ్యాచ్ లో యంగ్ ప్లేయర్ అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. తన మెరుపు బ్యాటింగ్ తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. టీ20ల్లో కొత్త చరిత్ర క్రియేట్ చేశాడు.ఇంగ్లాండ్ బౌలర్లను చిత్తు చేస్తూ కేవలం 37 బంతుల్లోనే అద్భుతమైన సెంచరీని సాధించాడు. అభిషేక్ 5 ఫోర్లు, 10 సిక్సర్లు బాది ఈ సెంచరీ పూర్తి చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున అత్యంత వేగంగా సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా అభిషేక్ నిలిచాడు. టీమిండియా తరుపున రోహిత్ శర్మ 35 బంతుల్లో సెంచరీ సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అభిషేక్‌కి ఇది రెండో సెంచరీ. అభిషేక్ శర్మ ఊచకోతకు భారత స్కోర్ బోర్డు పరుగులు పెడుతోంది.

# రాజకీయాల్లోకి ధోని..



అంతర్జాతీయ క్రికెట్ కి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత చాలామంది క్రికెటర్లు రాజకీయాలలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇలా క్రికెట్ నుండి రాజకీయాలలోకి అడుగుపెట్టిన వారిలో మనోజ్ ప్రభాకర్, కీర్తి ఆజాద్, శ్రీశాంత్, అజారుద్దీన్, గౌతమ్ గంభీర్ ఉన్నారు. అయితే ఈ కోవలోకి జార ండ్ డైనమేట్ మహేంద్రసింగ్ ధోని కూడా చేరబోతున్నాడు అంటూ చాలా కాలంగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే.

ధోని అంతర్జాతీయ క్రికెట్ కి రిటైర్మెంట్ ప్రకటించక ముందే మాజీ కేంద్రమంత్రి, బిజెపి సీనియర్ నేత సంజయ్ పాశ్వాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధోని ఎప్పుడు రిటైర్మెంట్ తీసుకుంటాడో తెలియదు కానీ.. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత మాత్రం రాజకీయాలలోకి ప్రవేశిస్తాడని అన్నారు. అంతేకాదు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరేందుకు ధోని సిద్ధంగా ఉన్నాడని , పార్టీలో చేరే అంశంపై చాలా కాలంగా బిజెపి అధినాయకత్వం %-% ధోని మధ్య చర్చలు జరుగుతున్నాయని సంచలనం వ్యాఖ్యలు చేశాడు.

ఈ వ్యాఖ్యలు అప్పట్లో రాజకీయ, క్రీడా వర్గాల్లో సంచలనంగా మారాయి. కానీ ధోని మాత్రం ఇప్పటివరకు రాజకీయాల వైపు చూపు కూడా తిప్పలేదు. అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన ధోని ప్రస్తుతం ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. అయితే ధోని రాజకీయ రంగ ప్రవేశం గురించి ఇప్పుడు మరోసారి చర్చ మొదలైంది. ఈ ఐపీఎల్ 2025 సీజన్ ధోనికి చివరి సీజన్ అని, ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత ధోని రాజకీయాలలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు అంటూ కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది.

ధోని భారత దేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన క్రికెటర్. క్రికెట్ ప్రపంచంలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, స్టివ్ స్మిత్, ఏబీ డివిలియర్స్, జో రూట్, కేన్ విలియ-ంమ్ సన్ వంటి ప్లేయర్లకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ లో ధోని ఏమాత్రం తక్కువ కాదు. 2007 టి-20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ ధోని సారథ్యంలో భారత జట్టు గెలుపొందింది.

ఇదిలా ఉంటే.. ధోని ఇప్పటివరకు రాజకీయాలలోకి రాకపోవడానికి కారణం అతడు వ్యక్తిగత మొబైల్ ని వాడడం లేదని.. అతడిని సంప్రదించాలంటే ముందుగా అతని ఏజెంట్ కి ఫోన్ చేయాలని ధోని సహచరులు బహిరంగంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్ల ఇటీవల ధోనీకి మంచి రాజకీయ నాయకుడు కాగల సామర్థ్యం ఉందని ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.


ధోని రాజకీయాలలోకి వస్తాడని తాను భావిస్తున్నానని అన్నాడు రాజీవ్ శుక్ల. కానీ రాజకీయాల్లోకి వస్తాడా..? లేదా..? అన్నది అతని ఇష్టం అన్నాడు. ధోని కి ఉన్న ప్రజాధారణ కారణంగా అతడు సునాయాసంగా గెలుపొందని చెప్పుకొచ్చాడు. అయితే గత లోక్సభ ఎన్నికలలో ధోని పోటీ చేయబోతున్నాడని కొన్ని వార్తలు విన్న రాజీవ్ శుక్ల వెంటనే ధోనీని కలిసి రాజకీయాలలోకి రాబోతున్నారా..? అని ప్రశ్నించారట. కానీ నేను దానికి ఆసక్తిగా లేనని ధోని సమాధానం చెప్పినట్లు తెలిపారు రాజీవ్ శుక్ల.

# అంతర్జాతీయ వేదికలపై తెలుగోళ్ల వీరవిహారం

## మొన్న నితీష్.. నిన్న తిలక్.. నేడు త్రిష..







మన దేశంలో క్రికెట్ అనేది ఒక మతంగా ఉంటుంది. ఈ మాట అనడానికి ఏమాత్రం సందేహించాల్సిన అవసరం లేదు. ఇక భారత క్రికెట్ జట్టులో అవకాశం లభించాలంటే అది అంత సులువైన మార్గం కాదు. ఒక్క అవకాశం కోసం లక్షల మంది నుంచి పోటీ ఎదుర్కోవాలి. అత్యుత్తమంగా రాణించాలి. అప్పుడే వారికి జాతీయ జట్టులో అవకాశం లభిస్తుంది.. ఒకవేళ అవకాశం లభించినా.. దానికి తగ్గట్టుగా ప్రతిభను నిరూపించుకుంటూనే స్థానం సుస్థిరంగా ఉంటుంది. లేకుంటే అదే చివరి అవకాశం అవుతుంది.. ఇక మన భారత క్రికెట్లో ప్రస్తుత కాలంలో నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ పురుషుల జట్టులో విశేషంగా రాణిస్తున్నారు. ఇప్పుడు మహిళల జట్టులో గొంగడి త్రిష కీలక ప్లేయర్గా మారారు.. వీరంతా కూడా ఎంతో కష్టపడ్డారు. క్రికెట్లో నైపుణ్యాన్ని సాధించారు. జట్టులో అనేక అష్ట కష్టాలు పడి స్థానాన్ని దక్కించుకున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. కీలకమైన సమయంలో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.. భవిష్యత్తు ఆశా కిరణాలుగా రూపాంతరం చెందారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చి.. క్రికెట్ లో నైపుణ్యం సంపాదించి.. యావత్ భారత క్రికెట్ ప్రేమికుల మన్ననలు పొందారు.

గొంగడి త్రిష కుటుంబం అతి సామాన్యమైనది. త్రిషను ఆమె తండ్రి రామిరెడ్డి విశేషంగా ప్రోత్సహించారు.. ఆయన ప్రోత్సాహంతోనే క్రికెట్లో త్రిష ట్రైనింగ్ తీసుకుంది. అంతర్జాతీయ క్రికెట్లో అద్భుతంగా రాణిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం ప్రాంతానికి చెందిన త్రిష కొంతకాలంగా అంతర్జాతీయ క్రికెట్లు స్థిరంగా రాణిస్తోంది.. ప్రపంచ కప్ కంటే ముందు ఆసియా కప్ జరిగింది. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్లలో త్రిష ఆడింది. 53 సగటు ద్వారా 159 రన్స్ చేసింది. హైయెస్ట్ స్కోరర్ గా నిలిచింది. ఇక ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 టోర్నీలో త్రిష వేరే విహారం చేసింది. ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికా పై మూడు వికెట్లు తీయడంతో పాటు 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. అందువల్లే ఆమె అండర్ 19 టోర్నీలో ఉమెన్ ఆఫ్ ది మ్యాచ్, ఉమెన్ ఆఫ్ ది సిరిస్ పురస్కారాలు దక్కించుకుంది.. ఒకప్పుడు అజహారుద్దీన్, ఆ తర్వాత వీవీఎస్ లక్ష్మణ్, మహిళల విభాగంలో మిథాలి రాజ్ సత్తా చాటారు.. తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింపజేశారు. ఇప్పుడు నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, గొంగడి త్రిష తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. క్రికెట్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నారు. అంతేకాదు భారత జట్టు విజయాలలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

# ‘చెప్పలేం.. అలా కూడా జరగొచ్చు!’ - కోహ్లీ, రోహిత్, బుమ్రాపై దాదా

గత కొంత కాలంగా పరుగులు చేయలేక ఇబ్బంది పడుతోన్న స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫామ్ పై మాట్లాడాడు టీమిండియా మాజీ క్రికెటర్ గంగూలీ. త్వరలోనే జరగబోయే ఇంగ్లాండ్ వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ ఇద్దరు స్టార్స్ స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తారని ఆశించాడు.“వైట్ బాల్ క్రికెట్ లో కోహ్లీ, రోహిత్ పెద్ద క్రికెటర్లు. టెస్ట్ క్రికెట్ తో పోలిస్తే ఈ ఫార్మాట్ లో వాళ్లకు మంచి రికార్డు ఉంది. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో వాళ్లు బాగా రాణిస్తారని ఆశిద్దాం. ముఖ్యంగా దుబాయ్ లో బాగా ఆడతారని భావిస్తున్నాను. గత వన్డే వరల్డ్ కప్ లో వీరిద్దరు బాగా రాణించారు.” అని అన్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా పేరు ప్రకటించినప్పటికీ.. ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీ నాటికి బుమ్రా ఫిట్ నెస్ సాధించకపోతే పక్కన పెట్టేస్తామని బీసీసీఐ పేర్కొంది. దీంతో అతడు ఆడటం అనుమానంగా మారింది. దీనిపై దాదా మాట్లాడుతూ.. “బుమ్రా లాంటి ప్లేయర్ ఆడకపోవడం అనేది కాస్త ఆందోళన పెట్టే విషయమే. త్వరలోనే అతడు ఫిట్ నెస్ సాధించి టోర్నీ బరిలో దిగుతాడని ఆశిద్దాం.” అని పేర్కొన్నాడు.



**అలా జరగాలని ఆశిద్దాం :** సర్జరీతో చాలా కాలం పాటు ఆటకు దూరమైన షమీ.. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ లోకి అడుగుపెట్టిన అదిరే ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అనంతరం రీసెంట్ గా జాతీయ జట్టులోనూ చోటు సంపాదించుకున్నాడు. కానీ ఒక్క మ్యాచ్ ఆడి.. అంతగా ఆకట్టుకోలేదు. దీనిపై గంభీర్ మాట్లాడుతూ.. “ఇప్పుడు అతడు ఫస్ట్ క్లాస్ క్రికెట్, డొమాస్టిక్ క్రికెట్ ఆడాడు. ఫిట్ నెస్ సాధించాడు. మంచి ప్రదర్శనతో ఇప్పటికే తానేంటో నిరూపించాడు. అతడికి రాబోయే సిరీస్ ల్లో అవకాశం దక్కాలని ఆశిద్దాం. అవకాశం వస్తే అతడు బాగా ఆడతాడని అనుకుంటున్నాను.” అని వెల్లడించాడు. గత కొద్ది కాలంగా కోహ్లీ, రోహిత్ మాత్రమే కాదు టీమిండియా టెస్ట్ క్రికెట్ టీమ్ సరైన ప్రదర్శన చేయట్లేదు. రీసెంట్ గా జరిగిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియాపై ఓటమి చెందింది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ క్రికెట్ ఆడనుంది. దీనిపై గంగూలీ మాట్లాడుతూ.. “ఈ సిరీస్ లో జట్టులో ఎవరుంటే బాగుంటుందో అని తన అభిప్రాయాన్ని చెప్పాడు దాదా. బ్యాటింగ్ బాగా ఆడి స్కోర్ చేయాలి.యంగ్ స్టర్స్ జైశ్వాల్ ఆస్ట్రేలియాపై బానే ఆడాడు. నితీశ్ కూడా ఒకటి రెండు మ్యాచులు బాగానే ప్రదర్శన చేశాడు. వాళ్లుంటే బానే ఉంటుంది. అన్నింటికీ కన్నా ముందు బుమ్రా ఫిట్ నెస్ సాధించాలని ఆశిద్దాం.” అని చెప్పుకొచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ కు చేరే జట్లపై అంచనా వేస్తూ.. “భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా బలంగా ఉన్నాయి. వెస్టిండీస్ కూడా ఛాంపియన్ టీమ్. పైగా పాకిస్థాన్ హోం గ్రౌండ్ లో ఆడుతోంది. చెప్పలేం ఏ టీమ్ అయినా వెళ్లొచ్చు.” అని దాదా అన్నాడు.

# సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణా..

## నిబంధనలకు విరుద్ధమా?



: ఇండియా-ఇంగ్లండ్ నాలుగో టీ20 మ్యాచ్‌లో హర్షిత్ రాణా అరంగేట్రం అద్భుతంగా సాగింది. మూడు కీలక వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించడంతో అతడి ఆటతీరు ప్రత్యేకంగా నిలిచింది. అయితే, గాయపడిన శివమ్ దూబే స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగడంపై ఇంగ్లండ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కంకషన్ రూల్స్ ప్రకారం, గాయపడిన ఆటగాడి స్థానంలో అతనితో సమానమైన రోల్‌లో ఉండే ఆటగాడినే తీసుకోవాలి. కానీ, శివమ్ దూబే ఆల్‌రౌండర్ కాగా, అతడి స్థానంలో స్పెషలిస్ట్ పేసర్ అయిన హర్షిత్ రాణాను తీసుకోవడంపై ఇంగ్లండ్ నిష్పక్షపాతంగా లేదని భావిస్తోంది. ఈ అంశంపై ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ, “నిబంధనలకు విరుద్ధంగా ఒక బౌలర్‌ను తీసుకున్నారు. నేను ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు హర్షిత్ ఎందుకు ఉన్నాడని అంపైర్లను ప్రశ్నించాను. కానీ, మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ దీనిని ఆమోదించారు. ఇది సముచిత నిర్ణయమా? అనేది స్పష్టత అవసరమైన అంశం” అంటూ వ్యాఖ్యానించాడు. ఇంగ్లండ్ మాజీలు కూడా దీనిపై అసహనం వ్యక్తం చేశారు.

ఐసీసీ నిబంధనల ప్రకారం, బ్యాటర్ స్థానంలో బ్యాటర్, బౌలర్ స్థానంలో బౌలర్ మాత్రమే మార్పు అనుమతించబడుతుంది. అయితే, మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రత్యర్థి జట్టు దానిపై అధికారికంగా అప్పీల్ చేయలేని పరిస్థితి ఉంది. అయినప్పటికీ, ఇంగ్లండ్ ఈ అంశాన్ని తిరిగి పరిశీలించాలని ఐసీసీని కోరుతోంది. ఈ వివాదంతో సిరీస్ మరింత ఆసక్తికరంగా మారింది. హర్షిత్ రాణా అద్భుత ప్రదర్శనతో భారత్‌కు విజయాన్ని అందించినప్పటికీ, ఈ మార్పు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఐసీసీ దీనిపై స్పష్టత ఇస్తుందా? లేక ఇది కేవలం ఇంగ్లండ్ అసంతృప్తిగానే మిగిలిపోతుందా? అనేది వేచిచూడాల్సిన విషయం.

# సంజుకు అవకాశాలు ఇస్తూనే ఉండాల్సింది



ఇంగ్లండ్‌తో జరుగుతోన్న టీ20 సిరీస్‌లో భారత క్రికెటర్ సంజు శాంసన్ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఆరంభంలో దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించి ప్రత్యర్థి బౌలర్లకు వికెట్‌ను ఇచ్చేస్తున్నాడు. మరీ ముఖ్యంగా ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ సంధించే షార్ట్ పిచ్ బంతులకు బౌండరీ లైన్ వద్ద దొరికిపోయాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌తో ఇవాళ ఐదో టీ20 మ్యాచ్‌ను టీమ్ఇండియా ఆడనుంది. ఇప్పటికే 3-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో సంజును పక్కన పెడతారనే వాదనా వినిపిస్తోంది. దీనిపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ స్పందించాడు. సంజుకు అవకాశాలు ఇస్తూనే ఉండాలని సూచించాడు.

“సంజు మంచి ఫామ్‌లో ఉంటే అతడిని ఆపడం ఎవరి తరమూకాదు. బ్యాటింగ్‌తో జట్టును విజయపథంలో నడిపిస్తాడు. అలాంటి క్రికెటర్ విఫలమైనప్పుడు మద్దతుగా ఉండాలి. అవకాశాలు ఇస్తూనే వెళ్లాలి. టీ20 క్రికెట్‌లో జట్టు కోసం రిస్క్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ అతడు దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఒక్క మంచి ఇన్నింగ్స్‌తో మళ్లీ ఫామ్ అందుకొంటాడు. మరొక ప్లేయర్ అయితే ఫామ్ కోల్పోయినా వారికి ఛాన్స్‌లు ఇస్తుంటారు. ఏదొక మ్యాచ్‌లో 40 లేదా 50 కొడితే చాలు అనుకొంటారు. కానీ, సంజు విషయంలో మాత్రం కాస్త ఓర్పు ప్రదర్శించలేరు” అని సంజయ్ వెల్లడించాడు. శివమ్ దూబె - హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదంపై మరోసారి ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ స్పందించాడు. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ పొరపాటును అంగీకరించాలని సూచించాడు. “కంకషన్ సబ్ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. చాలా మంది అభిప్రాయం.. నా లెక్క ప్రకారం కూడానూ ఇది సరైన రిప్లేస్‌మెంట్ కాదు. అందుకే, మ్యాచ్ రిఫరీ శ్రీనాథ్ పొరపాటును అంగీకరించాలి. సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు వెళ్లిపోదాం” అని పోస్టు చేశాడు.

# ‘మళ్లీ ఏడవడం మొదలుపెట్టాడురా స్వామి’

## జోస్ బట్లర్ ను ఏకిపారేస్తోన్న ఫ్యాన్స్!!



ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో కంకషన్ సబ్‌స్టిట్యూట్ గా హర్షిత్ రాణా ఎంట్రీ ఇవ్వడం వివాః)దస్పదమైన సంగతి తెలిసిందే. దీనిపై మ్యాచ్ జరిగిన రోజే ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా ఐదో మ్యాచ్ లోనూ ఇదే విషయాన్ని టాస్ సమయంలో పరోక్షంగా లేవనెత్తి సెటైరికల్ కామెంట్స్ చేశాడు జోస్ బట్లర్. ప్రస్తుతం ఆ కామెంట్స్ వైరల్ గా మారాయి. టాస్ సమయంలో జట్టు కూర్పు గురించి మాట్లాడిన జోస్ బట్లర్ ఈ సెటైరికల్ కామెంట్స్ చేశాడు. సాధారణంగా సబ్‌స్టిట్యూట్‌లను తీసుకున్నప్పుడు సబ్‌స్టిట్యూట్‌ల వీరే అని చెబుతుంటారు. కానీ జోస్ బట్లర్ మాత్రం.. సకీబ్ మహమూద్ ప్లేస్ లో మార్క్ వుడ్‌ను తీసుకున్నట్లు చెబుతూనే.. ‘ఇంపాక్ట్ సబ్స్’ వీరేనంటూ మిగతా నలుగురి పేర్లను నొక్కి చెప్పాడు. దీంతో అతడు హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదాన్ని మరోసారి లేవనెత్తేందుకు ప్రయత్నించినట్లు అర్థమవుతోందని క్రికెట్ ప్రియులు కామెంట్లు చేస్తున్నారు. ‘నలుగురు కాదు 15 మంది వెంట తెచ్చుకున్నా నువ్వు చేసేదేమి లేదు’, ‘మళ్లీ ఏడవడం మొదలు పెట్టారురా’ అని విమర్శిస్తున్నారు. “


**అసలేం జరిగిందంటే? :** పుణె వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ లో శివమ్ దూబె కంకషన్ కు గురయ్యాడు. దీంతో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా హర్షిత్ రాణా తీసుకున్నారు. ఈ మ్యాచ్ తోనే అతడు అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. వచ్చీ రాగానే అతడు చెలరేగి.. ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. తద్వారా టీమిండియా విజయంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ క్రమంలోనే హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం చెలరేగింది. పలువురు మాజీ క్రికెటర్లు కూడా స్పందించేలా తీవ్ర చర్చకు కూడా దారితీసింది.

# దిల్‌రాజు ప్రశాంత్‌నీల్ కాంబో



కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. ప్రభాస్ తో సలార్ 1 చేసిన ప్రశాంత్ నీల్ పార్ట్ 2 ని నెక్ట్స్ చేయనున్నాడు. ఎన్ టీ ఆర్ తో చేస్తున్న సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందని టాక్. ఐతే తారక్ సినిమా మొదటి పార్ట్ రిలీజ్ అయ్యాక సలార్ 2వ భాగం చేసే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. ఇక ప్రశాంత్ నీల్ సలార్ 2, ఎన్టీఆర్ సినిమా పూర్తి చేశాక స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజుతో ఒక సినిమా చేస్తాడని తెలుస్తుంది. దిల్ రాజు ఈమధ్యనే గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు తీశాడు. అందులో ఒకటి సూపర్ హిట్ కాగా మరొకటి బోల్తా కొట్టింది. ఐతే సంక్రాంతికి వస్తున్నాం సినిమా రిజల్ట్ తో తమకు ఒక పాఠం బోధ పడిందని రీసెంట్ గా దిల్ రాజు అన్నారు. ప్రశాంత్ నీల్ తో దిల్ రాజు సినిమా ఉంటుందని లేటెస్ట్ టాక్. ఐతే ఈ కాంబో సినిమాలో హీరో ఎవరన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ ప్రశ్నగా మారింది. ఆల్రెడీ ఎన్ టీ ఆర్ తో చేస్తునాడు ప్రశాంత్ నీల్ నెక్ట్స్ సినిమా ప్రభాస్ తో ఉంది. అది సలార్ 2. ఐతే దిల్ రాజు ప్రభాస్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేయాలని అనుకున్నాడని ఆమధ్య వార్తలు వచ్చాయి. ఒకవేళ ప్రశాంత్ నీల్, ప్రభాస్ మళ్లీ కలిసి చేసే ఛాన్స్ ఉండొచ్చు. ప్రభాస్ కాకుంటే రాం చరణ్ ఆ ఛాన్స్ తీసుకుంటాడని తెలుస్తుంది. గేమ్ ఛేంజర్ విషయంలో భారీ నష్టాలు ఎదుర్కొన్న దిల్ రాజుకి అండగా ఉంటానని ఆల్రెడీ రాం చరణ్ చెప్పాడని టాక్. సో ప్రశాంత్ నీల్ డైరెక్టర్ అయితే రాం చరణ్ సినిమా ఓకే చేసే ఛాన్స్ ఉంటుంది. దిల్ రాజు, ప్రశాంత్ నీల్ కాంబోలో హీరోగా ప్రభాస్, చరణ్ ఇద్దరిలో ఒకరయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది. ఈ ఇద్దరు కాకపోతే మాత్రం మరో స్టార్ ని చూసుకుంటారు.

# పూజా కార్యక్రమాలతో ఆకాశంలో ఒక తార



గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో దుల్కర్ సల్మాన్ హీరోగా లైట్బాక్స్ మీడియా పాన్ ఇండియా చిత్రం ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం మల్టీటాలెంటెడ్, దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతోన్నారు. దుల్కర్కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది.

వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్ను మెప్పిస్తున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాదినేనితో సినిమా చేస్తున్నారు. లైట్ బాక్స్ మీడియా బ్యానర్పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆకాశంలో ఒక తార అనే టైటిల్ను పెట్టారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి ముందుకు వచ్చారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర నిర్మాణంలో భాగమయ్యాయి.

# పూజాకి కోపమొచ్చిందా..?



ముంబై బ్యూటీ పూజాహెగ్డే బాలీవుడ్ మీడియాపై సీరియస్ అయిందా? పాత్రికేయుల తీరుతో తీవ్ర అసహనానికి గురైందా? ఇరువురి మధ్య నువ్వెంతంటే నువ్వెంతనే వరకూ సీన్ దారి తీసిందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. షాహిద్ కపూర్, పూజాహెగ్డే జంటగా నటించిన 'దేవా' చిత్రం రిలీజ్ లో భాగంగా ఇద్దరు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే ఓ ఇంటర్వ్యూలో పాల్గోంది. ఇంటర్వ్యూ అంతా సజావు గా సాగుతుంది. వాతావరణమంతా కూల్ గా ఉంది. సరిగ్గా ఇదే సమయంలో బాలీవుడ్ స్టార్ హీరోలతో నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నారా? ఆ చిత్రాలకు మీరు అర్హులే అనుకుంటున్నారా? అని ఒకరు అడిగారు. దానికి పూజా ఇలా బధులిచ్చింది.' అందుకు అర్హురాలినే. దర్శక, నిర్మాతలు నన్ను ఎంచుకోవడానికి కొన్ని కారణాలుంటాయి. ఏ పాత్రలో అవకాశం వచ్చినా దానికి పూర్తిగా న్యాయం చేయాలి. అలా చేస్తే అదృష్టం వరించినట్లే భావిస్తా. ఇప్పటి వరకూ నా జీవితంలో అదే జరిగింది. ఒకవేళ అదృష్టం వల్లే అవకాశాలు వచ్చాయి అనుకుంటే? అందుకు నేను బాధప డను. అలాగే అనుకోండని బధులిచ్చింది. ఆ వెంటనే మరొకరు స్టార్ హీరోలైతే తేనే సినిమాలు చేస్తారా? అని అడిగారు. దీంతో పూజాహెగ్డేకి ఎక్కడ లేని కోపం చిర్రెత్తుకొచ్చింది. 'అసలు మీ సమస్య ఏంటని ఒక్కసారిగా అడిగిన వాళ్లపై సీరియస్ అయింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా హీటె క్కింది. మాట మాట పెరిగేలా కనిపించింది. దీంతో పక్కనే ఉన్న షాహిద్ కపూర్ లైన్ లోకి వచ్చి సరదాగా అక్కడ సన్నివేశాన్ని మార్చాడు. 'నువ్వు నటించిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అను కుంటా. అతడు కూడా వాళ్ల తో నటించా లనుకుంటున్నాడు. అందుకే నిన్ను అడిగి నీ సలహాలు తీసుకుం టున్నారుని సముదాయించాడు. దీంతో అక్కడ వాతావరణం కూల్ అయింది.

# కాప్ స్టోరీలతో కాకపుట్టిస్తున్నారు




వెండి తెరపై కాకీ కథల పవరేంటో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలు కాప్ స్టోరీల్లో నటిస్తున్నారంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. అయితే ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఆ తరహా సినిమాలు కాస్త తగ్గాయి. డిఫరెంట్ జానర్లవైపు చూడటంతో కాకీ పవర్ తగ్గింది. అప్పుడప్పుడు కొన్ని సినిమాలు రిలీజ్ అయినా పోలీస్ పాత్ర అలా వచ్చి ఇలా వెళ్లిపోతుంది. నిఖార్సైన కాకీ కథలకు గ్యాప్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో వేసవి కానుకగా కొన్ని కాప్ స్టోరీలు ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. మాస్ రాజా రవితేజ కథానాయకుడిగా భాను భోగవరవు దర్శకత్వంలో 'మాస్ జాతర' తెరకెక్కుతోంది. ఇందులో రాజా




పోలీస్ పాత్ర పోషిస్తున్నాడు. విక్రమ మార్కుడు, పవర్, క్రాక్, వాల్తేరు వీరయ్య పోలీస్ తర్వాత మాస్ రాజా మళ్లీ పోలీస్ యూనిఫాంలో కనిపించలేదు. మళ్లీ 'మాస్ జాతర' కోసం యూనిఫాం వేసాడు. అయితే ఈసారి యూనిఫాం వేసింది రైల్వే ప్రొటక్షన్ కోసం. లక్ష్మణ్ భేరి అనే రైల్వే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. అలాగే నేచురల్ స్టార్ నాని సీరియస్ పోలీస్ గా ఇంతవరకూ కనిపించలేదు. తొలిసారి 'హిట్ ది థర్డ్ కేస్' కోసం క్రైమ్ ఆఫీసర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇది చాలా సీరియస్ అండ్ పవర్ ఫుల్ రోల్. ఇంటెన్స్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ లోనటించడం ఇదే తొలిసారి.




దీంతో నాని అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో పవర్ ఫుల్ గా కనిపించ నున్నాడు. మే1న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఇక విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి ఓ స్పై థ్రిల్లర్ ని రూపొందిస్తున్నాడు. ఇందులో విజయ్ 'పోకిరి'లో మహేష్ రేంజ్ అండర్ కవర్ కాప్ గా కనిపించనున్నాడు. విజయ్ ఎంతో ఇష్టపడి చేస్తోన్న చిత్రమిది. మహేష్ రేంజ్ లో ఎలివేషన్లు ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న చిత్రం మేలో మొదటి భాగం రిలీజ్ అవుతుంది. అలాగే యువ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో 'టైసన్ నాయుడు'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో బెల్లంకొండ తొలిసారి పోలీస్ గెటప్ లో కనిపించనున్నాడు. ఈపోలీస్ కాస్త డిఫరెంట్ గానూ మెప్పించనున్నాడు. అన్ని పనులు పూర్తి చేసుకుని ఏప్రిల్ లో రిలీజ్ కానుంది. ఇలా ఈ సమ్మర్ వరుస పోలీసు స్టోరీలతో మరింత హీటెక్కనుంది.



## ది ప్యారడైజ్‌కు రాక్‌స్టార్

# అనిరుధ్ రవిచందర్

నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ( సినిమాస్) నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసరా' బ్లాక్ బస్టర్ విజయం తర్వాత 'ది ప్యారడైజ్' కోసం కొలాబరేట్ అయ్యారు. ఈ కొత్త చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. నాని కూడా తన పాత్ర కోసం సిద్ధం కావడానికి ఇంటెన్స్‌గా జిమ్ చేస్తున్నారు. రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించడం ఖాయమైయింది. జెర్సీ, గ్యాంగ్లీడర్ హిట్స్ తర్వాత నాని, అనిరుధ్ కలిసి పనిచేస్తున్న మూడవ చిత్రం ఇది. గత రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్ గా నిలిచాయి, అప్ కమింగ్ ప్రాజెక్ట్ కోసం అంచ నాలు భారీగా వున్నాయి. శ్రీకాంత్ ఓదెలా పవర్ ఫుల్ లార్జర్ దెన్ లైఫ్ కథను ఇంటెన్స్ స్క్రీన్ప్లేతో రూపొందించారు, ఇది నానిని పూర్తిగా కొత్త, మాస్-డ్రైవ్ అవతార్లో ప్రజెంట్ చేయనుంది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని గ్రాండ్ గా స్కేల్ లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటివరకు నాని యొక్క మోస్ట్ హై బడ్జెట్ వెంచర్.



## అందరినీ ఎంటర్ టైన్ చేయాలనే పాషన్‌తో వస్తున్నాం



సిసిఎల్ 11వ సీజన్ తెలుగు వారియర్స్ థ్రిల్లింగ్ గేమ్ షెడ్యూల్ను ప్రకటించింది. సెలబ్రీటీ క్రికెట్ లీగ్ ఫిబ్రవరి 8న బెంగళూరులో 11వ సీజన్ను ప్రారంభం కానుంది, ఇది మైదానంలో మరవురాని క్షణాలను అందిస్తోంది. ఈ సీజన్లో నాలుగుసార్లు ఛాంపియన్లుగా తమ లెగసీ కంటిన్యూ ని చేయడానికి వారి ప్రతిష్టాత్మకమైన 5వ టైటిల్ గెలువు కోసం సిద్ధమవుతున్న బలమైన జట్టు తెలుగు వారియర్స్ పై అందరి దృష్టి ఉంది. ఈ సందర్భంగా తెలుగు వారియర్స్ జెర్సీ లాంచ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ అక్కినేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సిసిఎల్ 14 ఏళ్ల జర్నీ. గ్లింప్స్ లో చూస్తే ఓ చోట మరీ చిన్నపిల్లాడిలా కనిపించాను. సిసిఎల్ ఆడుతూ పెరిగాను. విష్ణు, సచిన్ పాషన్ తో ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. మేము నాలుగు సార్లు టైటిల్ గెలిచాం. ఈసారి కూడా టైటిల్ కొట్టి ఐదు సార్లు ఛాంపియన్ గా నిలుస్తామనే నమ్మకం వుంది. అన్నిటికంటే అందరినీ ఎంటర్ టైన్ చేయాలనే పాషన్ తో వస్తున్నాం. 14, 15 ఉప్పల్ స్టేడియంలో ఆడుతున్నాం. అందరూ వచ్చి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాము' అన్నారు. ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ.. క్రికెట్ అనేది నా చైల్డ్ వుడ్ డ్రీం. సిసిఎల్ ఫార్మెట్ నా డ్రీం ని తీర్చింది. దేశంలోని ప్రముఖ మైదానాల్లో క్రికెట్ ఆడటం ఓ అదృష్టం. అఖిల్ అగ్రెసివ్ కెప్టెన్. తన ఎత్తుగడలు అద్భుతంగా వుంటాయి. తనలో చాలా ఫైర్ వుంది. క్రికెట్ మాకు చాలా ఎనర్జీ ఇస్తోంది. మాది చాలా క్రేజీ టీం. సచిన్ టీంకి ఓనర్ తో పాటు ఆటగాడిగా బిగ్గెస్ట్ స్ట్రెంత్. మూడు నెలలుగా చాలా ప్రాక్టీస్ చేశాం.

# బ్రహ్మా ఆనందం నుంచి మాస్ డ్యాన్స్ నంబర్ విడుదల

మళ్ళి రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హిట్ చిత్రాలతో స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ ప్రేక్షకుల్లో మంచి మార్కులు సంపాదించుకుంది. హ్యాట్రిక్ హిట్ల తరువాత ప్రస్తుతం ఓ సున్నితమైన అంశంతో బ్రహ్మా ఆనందం అనే చిత్రంతో అందరినీ ఎంటర్టైన్ చేసేందుకు వస్తోంది. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్కి ఇది నాలుగో ప్రాజెక్ట్. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న గ్రాండ్గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బ్రహ్మ ఆనందం నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మాస్ నంబర్ను రిలీజ్ చేశారు. గ్రామాల్లో జాతర అంటే ఎలా ఉంటుందో.. ఆ సందడి ఎలా ఉంటుందో ఈ రెచ్చిపోవాలే పాటలో చూపించబోతోన్నారు. శాండిల్య పిసాపాటి బాణీ, శ్రీ సాయి కిరణ్ సాహిత్యం, సింగర్ సాకేత్-శాండిల్య గాత్రం ఈ పాటకు అదనపు ఆకర్షణ. ఇక ఈ పాటలో రాజా గౌతమ్ ఎనర్జిటిక్ స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి.



# ప్రేమిస్తావాకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది

ఆకాష్ మురళి, అదితి శంకర్(స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా పంజాఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ప్రేమిస్తావా. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో నేసిప్పాయా పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ప్రేమిస్తావా అనే టైటిల్ తో జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ఈ సినిమా అందరినీ అలరించి సూపర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. హీరో ఆకాష్ మురళి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ముందుగా ఆడియన్స్ సపోర్ట్ కి థాంక్. నన్ను తెలుగు ఇండస్ట్రీలోకి ఎంతో ప్రేమతో వెల్ కమ్ చేయడం ఆనందంగా వుంది. చాలా మంది ఆడియన్స్ ఇది నా డెబ్యు సినిమాలా అనిపించడం లేదని చెప్పడం గొప్ప కాంప్లిమెంట్ గా భావిస్తున్నాను. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందంగా వుంది. తెలుగులో సినిమాలు చేయాలని వుంది. ఇంత ప్రేమని అందించిన ఆడియన్స్ కి థాంక్



యూ సో మచ్. ఇందులో లవ్ స్టోరీ అందరూ రిలేట్ చేసుకునేలా వుందనే కాంప్లిమెంట్స్ రావడం ఆనందంగా వుంది. చేజ్ సీన్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా మీ అందరికీ నచ్చడం చాలా సంతోషాన్ని ఇచ్చింది' అన్నారు.

డైరెక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. తెలుగు లో సినిమా చాలా అద్భుతంగా రీచ్ అయ్యింది. స్క్రీన్స్ పెరుగుతున్నాయని మైత్రీ వారు చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది. మాకు సపోర్ట్ చేసిన మీడియాకు, ఆడియన్స్ కు థాంక్ యూ సో మచ్. మీ సపోర్ట్ ఎప్పుడూ ఇలానే వుండాలని కోరుకుంటున్నాను. రిలేషన్షిప్ నేపథ్యంలో జరిగే రొమాంటిక్ డ్రామా ఇది. పోర్చుగల్ లొకేషన్ తీసిన సీన్స్ చాలా భారీ ఖర్చుతో తీయడం జరిగింది. జైలు సెటప్ కూడా అద్భుతంగా వుంది. యాక్షన్ సీన్స్ చేయడం చాలా డిఫికల్ట్. ఇందులో వుండే క్రైమ్ ఎలిమెంట్ అందరినీ సర్ప్రైజ్ చేస్తోంది. ఆకాష్ చాలా ట్యాలెంటెడ్. చాలా చక్కగా నటించాడు. తనే రియల్ గా స్టంట్స్ చేశాడు. అదితి శంకర్ అద్భుతంగా నటించింది.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044